# పెదవాగు ప్రాజెక్ట్..
# తెగిపోతున్నది



ఆనకట్ట ఉత్తర భాగంలో మొదలైన భారీ కోత

లెఫ్ట్ కెనాల్ వద్ద కూడా ప్రమాదం

అశ్వారావుపేట చరిత్రలో పెనువిపత్తు

సురక్షిత ప్రాంతాలకు పరుగులెత్తిన గుమ్మడవల్లి

ఆంధ్రా గ్రామాలన్నీ ఖాళీ

డ్యాం సామర్థ్యానికి మించి ఇన్‌ఫ్లో

25వేల క్యూసెక్కుల అదనపు వరద

ఆందోళనలో ఇరిగేషన్ విభాగం

ఇంజనీర్లంతా అనకట్టవద్దే

అప్రమత్తమైన తెలుగురాష్ట్రాలు

అశ్వారావుపేట-ప్రభాతవార్త

అత్యంత ప్రతిష్ఠాత్మక పెదవాగు ప్రాజెక్ట్‌ని ఉప్పెన చుట్టుముట్టింది. గురువారం మధ్యాహ్నం

2లో..

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శుక్రవారం 19, జులై 2024 16 పేజీలు

# ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల ఘాతుకం

ఐఈడీ పేల్చిన మావోయిస్టులు

ఇద్దరు జవాన్‌లు మృతి

మరో నలుగురికి గాయాలు

బీజాపూర్ జిల్లా తెర్రం పోలీసు స్టేషన్ పరిధిలో ఘటన

గాయపడిన జవాన్లు హుటాహుటిన హాస్పిటల్‌కు తరలింపు

చర్ల, ప్రభాతవార్త : ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో మావోయిస్టులు ఘాతుకానికి పాల్పడ్డారు. భద్రతా బలగాలనే లక్ష్యంగా చేసుకుని మావోయిస్టులు అమర్చిన ఐఈడీ బాంబు పేలి ఇద్దరు జవాన్లు మృతిచెందగా .. మరో నలుగురు జవాన్లు గాయపడ్డారు.



మృతిచెందిన జవాన్‌లు(ఫైల్)

16లో...

# బంజరలో విషాదం

పిడుగుపాటుకు అన్నదమ్ములు మృతి

మృత్యువులోనూ వీడని సోదరభావం

అపస్మారక స్థితిలో మరో ఇద్దరు

కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి తరలింపు

ఎంఎల్‌ఏ జారె పరామర్శ



2లో...



8లో...

## జిల్లా వ్యాప్తంగా రుణమాఫీపై
# రైతుల సంబరాలు












# పెదవాగు ప్రాజెక్ట్ తెగిపోతున్నది

**(మొదటి పేజీ తరువాయి..)**

నుంచీ రిజర్వాయర్‌ని అతలాకుతలం చేసిన భారీ వరద చివరికి రాత్రి 10 గంటల సమయంలో.,అందరికీ అన్నంపెట్టే డ్యాంని పొట్టనపెట్టుకోవడం మొదలెట్టింది. మీడియం ఇరిగేషన్ విభాగంలో జలగం వెంగళరావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దీని నిర్మాణం మొదలు  కాగా 1981 నాటికి పూర్తిస్థాయిలో సాగునీరు పారించింది. గోదావరి బేసిన్‌లో 40500 క్యూసెక్కుల కనిష్ఠ డిస్చార్జ్ కెపాసిటీతో, 3.97స్క్వేర్ కిలోమీటర్ల సబ్‌మెర్జెన్స్ ఏరియాతో ప్రాజెక్ట్ నిర్మాణం రూపుదిద్దుకున్నది. కాగా గురువారం ఉదయం 8గంటల నుంచీ వర్షం ప్రారంభం కాగా సాయంత్రం 5గంటల కల్లా అది తీవ్ర వరదై రిజర్వాయర్‌ని ముంచెత్తింది. ప్రమాదాన్ని ముందుగానే పసికట్టిన ఇఇ సురేష్‌కుమార్ తన యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు.  డిఈఈ కృష్ణ, ఎఈ కృష్ణలు 9గంటల సమయంలో మూడు గేట్లనూ ఎత్తివేసి వరదని బయటకు పంపే ప్రయత్నం చేశారు.  కావడిగుండ్ల, గుబ్బలమంగమ్మ పరిసర అటవీ ప్రాంతాలు దాని చుట్టుపక్కల కొండలే  క్యాచ్‌మెంట్ ఏరియా కావడం అక్కడ అతిభారీ వర్షాలు కుమ్మరించేయడంతో ఈ పరిస్థితి ఎదురైంది. దీంతో రిజర్వాయర్ కెపాసిటీ 0.5టిఎంసి ఉండగా, అనూహ్యంగా ఇన్‌ఫ్లో చేరింది. మూడు గేట్ల నుంచి డిస్చార్జ్ సామర్థ్యం 39వేల క్యూసెక్కులైతే, ప్రాజెక్ట్‌లోకి ఇన్‌ఫ్లో 65వేలకు పైగా చేరడం ప్రారంభమైంది. అంటే అదనంగా 25వేలు కావడంతో పరిస్థితి ప్రమాదకరంగా మారింది. ఇరిగేషన్ ఉన్నతాధికారులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. చూస్తుండగానే అకస్మాత్తుగా వచ్చి మీదపడినట్లయిందంటూ ఇంజనీర్లు వ్యాఖ్యానించారు. ఇలాంటి సందర్భాలు తమ సర్వీస్‌లో ఎప్పుడూ చూడలేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఆనకట్ట ఈ చివరి నుంచీ ఆ చివరిదాకా ఓవర్‌ఫ్లో క్షణక్షణానికీ రెట్టింపైపోవడంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలంతా హడలిపోయారు. ఏక్షణంలో ఏం జరుగుతుందో అర్థంకాక ఇంజనీర్లందరూ అక్కడే మకాంవేసి పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. నిజానికి క్రస్ట్ గేట్లు ఎత్తితేనే నీరంతా ఆంధ్రప్రదేశ్ మీదనే విరుచుకు పడుతుంది. అలా ంటిది ఇప్పుడు ప్రాజెక్ట్ తెగిపోవడం మొదలైంది కనుక తక్షణం వసంతవాడ, అర్వపల్లి, గుండుగూడెం, లచ్చిగూడెం, కొత్తగుండుగూడెం తదితర మరికొన్ని గ్రామాలు జలవిలయంలో చిక్కుకుంటాయి. ఇవన్నీ 2014 కి ముందు ఖమ్మం జిల్లాలోనివి. విభజన తరువాత ప్రస్తుతం ఏలూరు జిల్లాకు వెళ్ళాయి. ఈ నేపథ్యంలో ఎపి సర్కార్ రక్షణ చర్యలు చేపట్టింది. తెలంగాణా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు కూడా పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఆంధ్రా ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపారు. ఇరు రాష్ట్రాల ఐఎఎస్ ఐపిఎస్ అధికారులు సంఘటనా స్థలంవద్దనే ఉండి సమీక్షిస్తున్నారు. ఇలాంటిదేదో తప్పదని ముందుగానే గ్రహించిన ఆంధ్రప్రదేశం తమ భూభాగంలోని పైన చెప్పిన గ్రామాలను సాయంత్రం 3గంటల నుంచే సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు చేసుకున్నారు. రాత్రి 10 గంటలకు కట్ట తెగడం మొదలుకాగానే ప్రాజెక్ట్‌కి ఆనుకుని ఉన్న గుమ్మడవల్లి ప్రజలంతా జెట్టివారిగూడెం, బచ్చువారిగూడెం, ప్రాజెక్ట్ క్వార్టర్లు, కొత్తూరు, మేడిపల్లి గ్రామాలకు తరలిపోయి తలదాచుకున్నారు. ఇళ్ళు వాకిళ్లు వదిలేసి కట్టుబట్టలతో పారిపోయారనే చెప్పాలి. క్యాచ్‌మెంట్ ఏరియాలో ఈ రాత్రికి కాస్త ఉధృతి తగ్గితే ఏమో గానీ, లేకపోతే పరిస్థితి ఇలానే ఉంటే మాత్రం పెదవాగు రిజర్వాయర్ పూర్తిగా వరదల్లో కొట్టుకుపోవడం ఖాయం. గతంలో చూకూరి.కాశయ్య ఖమ్మం జిల్లా పరిషత్ ఛైర్మెన్‌గా ఉన్న కాలంలో ఒకసారి ఇలానే గండి పడింది. ఐతే ఒక్కచోట మాత్రమే ఇలా జరిగింది. కానీ ఇప్పుడలా కాదు. మొత్తం ఆనకట్టే గంగపాలైపోతుందా అనేంతగా పరిస్థితి భయంకరంగా మారింది. ఇంతటి జల ప్రళయాన్ని మునుపెన్నడూ చూడలేదని వయసులో పెద్దలంతా వాపోతున్నారు. ఇక్కడ కాస్త అదృష్టం ఏమంటే ఈ ప్రళయం ఉదయం 8గంటల నుంచీ మొదలయింది. అందువల్ల పగటిపూటే ఉప్పెన చుట్టుముట్టడం, విషయం చాలా ముందుగానే అందరూ పసిగట్టడం, ఆమేరకు రెండు తెలుగురాష్ట్రాలూ ఈకల్లోలానికి గురయ్యే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఆ యంత్రాంగానికి కావల్సినంత సమయం దొరకడం తో ప్రాణ నష్టం మాత్రం తప్పిందని చెప్పవచ్చు. ఐతే కట్ట తెగిపోవడం ప్రారంభమైనట్లు పరిసర గ్రామాల ప్రజలు ప్రభాతవార్తకు సమాచారం అందించారు. ఐతే ఎక్కడ తెగిందో ఎన్నిచోట్ల తెగిందో మాత్రం చీకట్లో కనిపించడం లేదని, ఈ నీటి హోరు వింటుంటే భయంకరంగా ఉన్నదని వారు వివరించారు. తెల్లారితేగానీ ఈ విలయం అసలు స్వరూపం బయట పడుతుందన్నారు. ఐతే పూర్తివివరాలను తెలుసుకునేందుకు సంబంధిత ఇరిగేషన్ ఇంజనీర్లకు ఫోన్ చేయగా వారెవరూ స్పందించలేదు.

# బంజరలో విషాదం

**(మొదటి పేజీ తరువాయి..)**

**దమ్మపేట రూరల్ ,జూలై 18 ప్రభాతవార్త :**

మండలంలో గురువారం ఒక్కరోజు విస్తారంగా కురిసిన భారీ వర్షాలకు ఒకే కుటుంభానికి చెందిన ఇద్దరు సోదరులు మృత్యువాత పడ్డారు. మెరుపులు,  ఉరుములతో కూడిన వర్షానికి పిడుగుపాటు కు బొర్రా చందు (13), బొర్రా సిద్దు (15) అనే ఇద్దరు అక్కడికక్కడే తమ తల్లిదండ్రుల ఎదుట తుదిశ్వాస విడిచారు. ఏమి జరిగిందో అని తెలుసుకునే లోగానే ఆ కుటుంబంలో చీకటి చాయలు అలుముకున్నాయి. అప్పటి వరకూ తల్లిదండ్రులతో వ్యవసాయ పనులు చేసుకుంటూ కుటుంబానికి బాసటగా ఉన్న ఆ ఇద్దరూ ఆ కుటుంబంలో ఇక లేరనే వార్తను తల్లిదండ్రులు జీర్ణించుకోలేక పోతున్నారు. దీంతో  ఆదివాసీ గిరిజన గ్రామం ఒక్కసారిగా శోకసంద్రంలో మునిగిపోయింది.వీరితో పాటుగా ప్రక్కనే ఉన్నసున్నం తిరుపతిరావు, గడ్డం దుర్గమ్మ అను మరో ఇద్దరు పిడుగు షాక్ తో అపస్మారక స్థితిలోకి వెళ్ళారు. గ్రామస్థులు వెంటనే కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి వారిని తరలించారు. గ్రామస్థులు ,బంధువులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని జమేదారు బంజర గ్రామానికి చెందిన బొర్రా మల్లేశు, నాగమణి దంపతులకు చందు,సిద్దు అను ఇద్దరు కుమారులున్నారు. కాగా పెద్దకుమారుడు కుటుంబానికి ఆసరాగా ఉండటంకోసం తన చదువును పూర్తిగా మానివేసి తల్లిదండ్రులకు చేయూతగా ఉంటున్నాడు. తన సోదరుడు స్థానికంగా ఉన్న పాఠశాలలో 5వ తరగతి చదువుచున్నాడు. వర్షాల కారణంగా పాఠశాలకు వెళ్ళకుండా తల్లిదండ్రులకు బాసటగా ఉండాలని ఇంటివద్దనే ఉన్నారు. స్థానికంగా ఉన్న పుల్లయ్య చెరువు సమీపంలో వ్యవసాయ పనుల నిమిత్తం తల్లిదండ్రులు వెళ్ళగా వారితో పాటుగా ఆ ఇద్దరూ కూడా వెళ్ళారు. ఒక్కసారిగా వచ్చిన భారీ మెరుపులు, ఉరుములకు తల్లిదండ్రుల కళ్ళు చీకట్లు కమ్ముకున్నాయి. అమ్మా అంటూ పెద్దశబ్దం రావడంతో కళ్ళు తెరిచి చూసే సరికి తన ఇద్దరు కుమారులు ఒక్క సారిగా విఘత జీవులుగా పడిఉన్నారు. అమ్మా అని కేకలు వినిపించాయంటూ రోధిస్తున్న తీరు పలువురిని కంటతడిపెట్టించింది.అప్పటికే ప్రక్కన ఉన్న తిరుపతిరావు, గడ్డం దుర్గమ్మలకు కాళ్ళు చేతులు పనిచేయకుండా షాక్ తో పడిఉన్నారు. తమ కళ్ళముందే ఇద్దరు సోదరులు మృత్యుఒడిలోకి చేరుకోవడాన్ని జీర్ణించుకోలేని తల్లిదండ్రులు గ్రామస్థుల సహకారంతో బంజరలోని నివాసానికి తీసుకువచ్చారు. ఈ వార్త గ్రామంలో దావానంలో వ్యాపించడంతో  ఆగ్రామం మొత్తం శోక సంద్రంలో మునిగి పోయింది.అప్పటి వరకూ తమ కళ్ళముందు ఆడుకుంటూ వ్యవసాయ పనులలో తోడుగా ఉండే కుమారులు లేక పోవడాన్ని చూసి పలువురు గ్రామస్థులు రోధిస్తున్నారు. కలిసి మెలిసి ఉండే అన్నదమ్ములు చివరకు మృత్యువులోనూ కలిసే కడతేరారంటూ రోధిస్తున్న తీరు పలువురిని కంటతడిపెట్టించింది.

**ఎంఎల్ఏ జారె ఆదినారాయణ పరామర్శ :**

రైతు రుణమాఫీ సంబరాలతో బిజీగా ఉన్న అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణకు తన మండలంలో జరిగిన విషాద ఘటన వార్త తెలుసుకొని హుటా హుటిన సంఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. కుటంబ సభ్యులను పరామర్శించారు. చిన్న వయస్సులో ఇంతటి దుర్ఘటన జరగడం దురదృష్టకరమని, ప్రభుత్వం దృష్టికి ఈ విషయాన్ని తప్పనిసరిగ్గా తీసుకువెళ్ళి కుటుంబానికి ఆర్ధిక భరోసా కల్పిస్తామని హామీ ఇస్తూ, మల్లేశు కుటుంబానికి ప్రగాఢసానుభూతి వ్యక్తం చేశారు.

ఘటనలో తీవ్రంగా గాయపడిన వారికి ఏరియా ఆసుపత్రి నిర్వాహకులతో మాట్లాడి అత్యవసరమైన ,మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.

**కుటుంబానికి 10లక్షల ఆర్థికసహాయంతో ఆదుకోవాలి :**

ఆదివాసీ కుటుంభ సభ్యులు పిడుగుపాటుకు గురై అకాల మృతి చెందడం పట్ల అశ్వారావుపేట మాజీ శాసనసభ్యులు, బిఆర్ఎస్ నాయకులు మెచ్చా నాగేశ్వరరావు స్పందించారు. విషయం తెలియగానే సంఘటనా ప్రాంతానికి వచ్చి తన నివాళులర్పించారు. బాదిత కుటుంబానికి తీవ్ర సానుభూతి వ్యక్త పరిచారు.

ప్రస్తుత దహన ఖర్చుల నిమిత్తం కొంత మొత్తాన్ని ఆర్థికంగా అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించాలన్నారు. ఆదివాసీ కుటుంబానికి చెందిన ఇద్దరు చిన్నారులు అకాల వర్షానికి మృత్యువాత పడటంతో ఆ కుటుంభం దిక్కులేని స్తితిలో ఉందన్నారు. ఒక్కొక్కరికి 5 లక్షల చొప్పున ఇద్దరికి 10 లక్షల రూపాయలను ప్రభుత్వం తక్షణ సహాయం క్రింద అందించాలని డిమాండ్ చేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**దమ్మపేట-అశ్వారావుపేట మండలాలు అల్లకల్లోలం**

**ఏజన్సీ రహదారులన్నీ నాశనం**

**వాగులో కొట్టుకుపోయిన కుటుంబం సురక్షితం**

**పెదవాగు క్యాచ్‌మెంట్ వరదలో చిక్కుకున్న రైతులు**

**రక్షించమంటూ ఆర్తనాదాలు**

**ఎంఎల్ఎ జారె ప్రయత్నంతో రంగంలోకి రక్షణ సిబ్బంది**

**హెలికాప్టర్ సాయంతో ఎన్‌డిఆర్ఎఫ్ రెస్క్యూఆపరేషన్**

**స్వయంగా పర్యవేక్షించిన ఎస్‌పి రోహిత్‌రాజ్**

**పెదవాగు ప్రాజెక్ట్ ఆనకట్టపై నుంచి ప్రవహిస్తున్న వరదనీరు**

**తెగిపోయే ప్రమాదముందని లోతట్టు గ్రామాల ఆందోళన**

# జల ప్రళయం

**దమ్మపేట/అశ్వారావుపేట రూరల్-ప్రభాతవార్త**

అశ్వారావుపేట-దమ్మపేట మండలాల పరిధిలో గురువారం ఉదయం నుంచి మొదలైన అతి భారీ వర్షం బీభత్సాన్ని సృష్టించింది. ఈచుట్టుపక్కల సాయంత్రం 4గంటల కల్లా నమోదైన వర్షపాతం 109.3 మిల్లీ మీటర్లు. భద్రాద్రి జిల్లా వ్యాప్తంగానే ఇదిక్కడ అత్యధికం. ఆ తరువాతి స్థానంలో దమ్మపేట మండలం అంకంపాలెం లో 86.8 గా రికార్డవ్వగా, ఈ మండల వ్యాప్తంగా కూడా కుంభవృష్టి సాధారణ జనజీవనాన్ని అతలాకుతలం చేసింది. ఉదయం 8గంటల సమయంలో మొదలైన వర్షం మధ్యాహ్నం 12 గంటల సమయానికే ఏజన్సీ గ్రామాల దారులన్నీ మింగేసింది. ఈరెండు పట్టణాలూ చిగురుటాకుల్లా వణికిపోయాయి. ప్రధాన చెరువుల మార్గాలన్నీ క్రమేపీ జనం ఆక్రమించి మూసేసిన ఫలితంగా ఈరోజు ఆ దుష్ప్రభావం అనుభవించాల్సిన పరిస్థితి ఎదురైంది. వీధులన్నీ చెరువుల్లా తయారయ్యాయి. అశ్వారావుపేట-ఖమ్మం, అశ్వారావుపేట-భద్రాచలం ప్రధాన రహదారి మీద వరద ఉధృతి భయాన్ని కల్గించింది. జమ్మిగూడెం, వాగొడ్డుగూడెం,నల్లబాడు,జగన్నాధపురం,పెంచికలపాడు , మద్దికొండ, గాండ్లగూడెం, అనంతారం, గుమ్మడవల్లి, ప్రాంతాలకు నాగరిక సమాజంతో సంబంధాలు తెగిపోయాయి. అనేక చోట్ల వరి నారు తుడిచి పెట్టుకుపోయింది. ఈరెండు పట్టణాల్లోని అన్నివీధులూ నీటమునిగాయి. అశ్వారావుపేట భారత్‌గ్యాస్ రోడ్‌లో సిమెంట్ గోదాములోకి నీరు ప్రవేశించి తీవ్ర నష్టం చేసింది. విద్యుత్ అంతరాయంతో పాటు జనరేటర్లు మొరాయించడంతో బ్యాంకు సేవలు నిలిచిపోయాయి.

**వాగులో కొట్టుకుపోయిన కుటుంబం సురక్షితం**

కొత్తూరు-వేలేరుపాడు మధ్యలో ఒక వాగులో మధ్యాహ్నం 2గంటలప్పుడు ఒక కారు



కొట్టుకుపోయింది. రాజమండ్రికి చెందిన డ్రైవర్ రామ రావు, లింగవరపు జ్యోతి.,అలానే రుద్రంకోట వాసులు గడ్డం.సాయికుమారి, గడ్డం.కుందన్‌కుమార్ (11సం వత్సరాలు), గడ్డం. జగదీష్‌కుమార్ (8సంవత్స రాలు) ఉండగా, కిలోమీటర్ దూరం కొట్టుకుపోయిన వీరిని స్థానిక గిరిజనులు కాపాడటం నిజంగా వారిది పునర్జన్మే. ప్రాణాలకు తెగించి సాహసం చేసి వాగు ఉధృతికి ఎదురు నిలిచిన వారందరూ అభినందనీయులే.

**పెదవాగు ఫీడర్‌ఛానల్లో చిక్కుకున్న రైతులు**

ఊహించని రీతిలో వరద చుట్టుముట్టడంతో పెదవాగు ప్రాజెక్ట్ ఫీడర్ ఛానల్లో నారాయణపురం రైతులు చిక్కుకుపోయి ప్రాణాలు రక్షించుకునేందుకు చెట్లెక్కి గంటలతరబడి సాయం కోసం ఎదురు చూశారు. సహకార సంఘ అధ్యక్షులు నిర్మల.పుల్లారావు కూడా ఇందులో ఉన్నారు. తహశీల్దార్ వనం కృష్ణప్రసాద్‌కి ఆయన వరదలోనుంచే మొబైల్‌ద్వారా సమాచారం అందించిన క్రమంలో ఎంఎల్ఎ జారె.ఆదినారాయణ అప్రమత్తమయ్యారు. జిల్లా కలెక్టర్-ఎస్‌పిల దృష్టికి తీసుకువెళ్ళారు. దీంతో యంత్రాంగం రక్షణ చర్యలకు పూనుకున్నది. యుద్ధప్రాతిపదికన ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలను, హెలికాప్టర్‌ని సాయంత్రం 5గంటల కల్లా సంఘటనా స్థలానికి రప్పించారు. ఎస్‌పి రోహిత్‌రాజ్, ఎంఎల్ఎ ఇద్దరూ అక్కడే ఉండి రక్షణ చర్యలు సమీక్షించారు.

**రాత్రి 7 గంటల సమయంలో పరిస్థితి**

ఎన్‌డిఆర్ఎఫ్ హెలికాప్టర్ చేపట్టిన రక్షణ చర్యలకు సంబంధించిన వివరాలు 7 గంటల 6 నిముషాలకు ఈవిధంగా ఉన్నాయి. కట్టమైసమ్మ గుడికి పడమర భాగంలోని పొలాల్లో (పెదవాగు ప్రాజెక్ట్ బ్యాక్‌వాటర్) చిక్కుపోయిన వారిలో తొలి రౌండ్‌లో 15మందిని మలి ట్రిప్‌లో మరో ఏడుగుర్ని సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. ఛాపర్ వెళ్ళడానికి అవకాశం లేకుండా ఇంకా లోపల తోటల్లో ఉన్న మరో ఐదుగురిని తెచ్చేందుకు ఎన్‌డిఆర్ఎఫ్ బోట్లు ఇదే సమయంలో లోపలికి వెళ్లాయి. సురక్షితంగా బయటపడ్డ కొయిదా ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఫార్మసిస్ట్‌ఆఫీసర్ అనూష మాట్లాడుతూ.,గురువారం మధ్యాహ్నం ఒంటిగంటకు అనూహ్యంగా వరద వచ్చి పడిందని, తమతోపాటు ఆటోలో ప్రయాణిస్తున్న మిగిలిన వారు కూడా ఇందులో చిక్కుకున్నామన్నారు. తనపైని అధికారులకు విషయాన్ని తెలియజేయడంతో యుద్ధప్రాతిపదికన స్పందించి తమను కాపాడారని ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఒపక్క చీకటిపడిపోతున్నా రక్షణ సహాయక చర్యలు చేపట్టిన ఇరు రాష్ట్రాల కలెక్టర్లు, ఎస్‌పిలు ఇతర ముఖ్య ప్రజాప్రతినిధులకు బాధితులంతా ధన్యవాదాలర్పించారు.

# మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**పినపాక, జులై 18, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర రైతుల సంక్షేమం కోసం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులకు రెండు లక్షల రూపాయల పంట రుణా మాఫీని ప్రకటించి ఇచ్చిన మాట నిలబెట్టుకుందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ మండల కేంద్రంలో గల రైతు వేదికలో రైతుల సమక్షంలో రైతులకు ఇచ్చిన ఎన్నికల హామీలో భాగంగా రుణమాఫీని ప్రకటించి రైతు సంక్షేమ ప్రభుత్వాన్ని చాటి చెప్పిందన్నారు. రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల కార్మిక రైతులతో పాటు అన్నివర్గాల ప్రజల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం ఏర్పడిందన్నారు. ఎన్నికలకు ముందు



ఇచ్చిన హామీలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పేదలకు ఉచిత వైద్యం, ఉచితంగా 200 యూనిట్లు వరకు విద్యుత్ సదుపాయం, రూ.500లకే గ్యాస్, రైతులకు రుణమాఫీ తదితర సంక్షేమ కార్యక్రమాలు పారదర్శకంగా అమలు చేయడం జరుగుతుందన్నారు. త్వరలోనే పేదలకు ఉచితంగా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పెద్దఎత్తున సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనాయకులు రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖాధికారులు తాతారావు, మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వరులు, తహసీల్దార్ సూర్య నారాయణ, ఎంపిడిఓ రాఘవరావు రామకృష్ణ, విద్యుత్ శాఖ ఏఈ కావ్య, పార్టీ మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం, యువజన కాంగ్రెస్ నాయకులు కొరసా ఆనంద్, పార్టీ సీనియర్ నాయకులు వైస్ ఎంపిపి కంది సుబ్బారెడ్డి, గంగిరెడ్డి వెంకట రెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఉడుముల లక్ష్మి రెడ్డి, రవీందర్ రెడ్డి, కస్తూరి లింగయ్య, వరిమి వెంకటేశ్వరరావు, పేరం వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు మండల అధికారులు పాల్గొన్నారు.

# మణుగూరులో భారీ వర్షం

### అరంతర్గత రోడ్డుపై ప్రవహిస్తున్న వర్షపు నీరు
### మండలంలో పొంగిన వాగులు, వంకలు
### మణుగూరు ఏరియాలో 476 ఎంఎం వర్షపాతం నమోదు

**మణుగూరు, ప్రభాతవార్త, జులై 18 :**

మణుగూరు మండలంలో మూడు రోజులుగా వర్షం కురుస్తుంది. మండలంలో గురువారం భారీ వర్షం పడింది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. మండలంలోని పలు ప్రాంతాల్లో రోడ్లపై నీరు ప్రవహించడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. మండలంతోపాటు మున్సి పాలిటీలోని పలు



గ్రామాల్లో వర్షపు నీరు ఇండ్లలోకి రావడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. మణుగూరు, భద్రాచలం, మణుగూరు ఏటూరునాగారం ప్రధాన రహదారిపై భారీగా వరద నీరు చేరడంతో ప్రజలు వాహనదారులు తీవ్ర అవస్థలు పడ్డారు. వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాగులు, వంకలు పొంగి పొర్లే అవకాశం ఉందని వాటిని దాటే ప్రయత్నం చేయవద్దని ప్రభుత్వ అధికారులు సూచించారు.

మణుగూరు ఏరియాలో...:సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో భారీ వర్షాలు కురుస్తుండటంతో అంతర్గత రోడ్లు బురదమయమయ్యాయి. భారీగా ఓసీ క్వారీలోకి వర్షపు నీరు చేరడంతో బొగ్గు ఉత్పత్తితోపాటు, ఓబీ వెలికితీతకు అంతరాయం ఏర్పడింది. అంతర్గత రోడ్లన్ని బరదమయం కావడంతో యంత్రాలన్ని ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. దీంతో ఏరియా అధికారులు ఓసీ క్వారీలోకి చేరిన నీటిని మోటార్ల ద్వారా ఎప్పటికప్పుడు బయటకు పంపుతున్నారు. కొంత ఓబీ వెలికితీతకు ఆటకం కలిగినప్పటికీ బొగ్గు ఉత్పత్తి వస్తుందని, నిల్వ ఉన్న బొగ్గును సరఫరా చేస్తున్నట్లు ఏరియా అధికారులు తెలిపారు. ఇప్పటి వరకు మణుగూరు ఏరియాలో 476 ఎంఎం వర్షపాతం నమోదైంది. ఈ నెల 1 నుండి ఇప్పటి వరకు ఓబీ వెలికితీత 78 శాతం, ప్రైవేటు ఆఫ్ లోడింగ్ కంపెనీలు 60 శాతం నమోదైనట్లు బొగ్గు ఉత్పత్తి 126 శాతం, కోల్ ట్రాన్స్‌పోర్టు 122 శాతం నమోదైనట్లు ఏరియా అధికారులు తెలిపారు.

## ఎక్కడి సమస్యలు అక్కడే

### పల్లె యాత్రలో కర్నే రవి

**మణుగూరు, ప్రభాతవార్త, జులై 18 :**

మండలంలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మణుగూరుకు చెందిన సామాజిక కార్యకర్త కర్నే రవి అన్నారు. ఆయన గురువారం మండలంలోని లంకమల్లారం, ముత్యాలమ్మనగర్, కట్టు మల్లారం తదితర ప్రాంతాల్లో పల్లె యాత్రలో భాగంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజా పాలన కాదు, సమస్యల పాలన నడుస్తుందన్నారు. అంతర్గత రోడ్లు గ్రామాల్లో సరిగా లేవని, వీధి లైట్లు వెలగడం లేదని, మురికి కాలువలు కంపు కొడుతున్నాయని అన్నారు. ప్రజలు అనేక సమస్యలతో తల్లడిల్లుతున్నారన్నారు. పల్లె యాత్రకు పెద్ద ఎత్తున మద్దతు లభిస్తుందని గ్రామాల ప్రజలతోపాటు పలు ప్రజా సంఘాలు, పార్టీల నాయకులు మద్దతు తెలుపుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.



## మల్లెలమడుగులో రైతు రుణమాఫీ సంబురాలు

**అశ్వాపురం,జులై18,ప్రభాతవార్త.**



మండలపరిధిలోని మల్లెలమడుగు రైతువేదిక వద్ద గురువారం రైతుల సంబురాలు అంబరాన్నంటాయి. మధ్యాహ్నం 3.00గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిచే రైతుల రుణమాఫీ లాంఛనంగా ప్రారంభిస్తూ లబ్దిదారులతో ముఖాముఖి మాట్లాడే కార్యక్రమం మల్లెలమడుగు రైతువేదికలో దృశ్య శ్రవణ మాధ్యమం ద్వారా ఏర్పాటుచేసినందున రైతులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతువేదిక వద్ద రైతులు బాణాసంచా కాల్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఉమ్మడి ఖమ్మం డిసిసిబి డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య ఎంపీపీ ముత్తినేని సుజాత హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ఏకకాలంలో రైతుల రెండులక్షల రూపాయల రుణమాఫీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీలు బేతం రామకృష్ణ కమటం నరేష్ మల్లెలమడుగు మొండికుంట రామచంద్రాపురం నెల్లిపాకబంజర రైతులు మండల వ్యవసాయాధికారి సాయిశంతన్‌కుమార్ పాల్గొన్నారు.

## ఆంగ్లమాధ్యమం 9వ తరగతి దినోత్సవం

**అశ్వాపురం,జులై18,ప్రభాతవార్త.**



మల్లెలమడుగు జిల్లా పరిషత్ పాఠశాలలో బయాలజీ మాష్టారు వీరభద్రం ఆధ్వర్యంలో గురువారం ఆంగ్లమాధ్యమం 9వ తరగతి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మాష్టారు తన స్వంతఖర్చులతో తరగతిగదికి రంగులు వేయించి తరగతి గదిని విద్యార్థులకు ఇష్టమైన రీతిలో తీర్చిదిద్ది బయాలజీలోని పలు పాఠ్యాంశాలకు సంబంధించిన చార్ట్‌లను గోడలకు అతికించి తరగతి విద్యార్థులచే బోధనలు చేయించారు. ఫ్లోర్‌పై విద్యార్థినిలు రంగవల్లులతో అలంకరించారు. ఈ సందర్భంగా ఎస్ఎంసి కో ఆప్షన్‌సభ్యులు కమటం వెంకన్న ప్రధానోపాధ్యాయుడు కొండవీటి గోపీ వరప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు తొమ్మిదవ తరగతిలో మంచి పునాది వేసుకొని పదవతరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది శ్రీనివాసరెడ్డి కృష్ణమూర్తి మంజుల ఉషశ్రీ చిట్టిబాబు 9వ తరగతి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాల విద్యార్థులకు డ్రగ్స్ సైబర్ నేరాలపై అవగాహన

**అశ్వాపురం,జులై18,ప్రభాతవార్త.**



ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు గురువారం డ్రగ్స్ సైబర్ నేరాలపై సీఐ జి అశోక్‌రెడ్డి అవగాహన కల్పించారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని, సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా వుండాలని రకరకాల వెబ్ సైట్ల ద్వారా అపరిచిత వ్యక్తులు మీకు లోను మంజూరయిందని లాటరీ వచ్చిందని వ్యక్తిగత సమాచారాన్ని ఆధార్ నెంబర్లను బ్యాంకు ఖాతానెంబర్లను తెలుసుకునేందుకు ప్రయత్నిస్తారని అలాంటి ఫేక్ కాల్స్‌కు స్పందించవద్దని తెలిపారు. గంజాయి మద్యం మత్తుపదార్థాలకు దూరంగా వుండాలని సూచించారు. ఎస్సై సురేష్ కళాశాల ప్రిన్స్‌పాల్ ఎన్ సత్యప్రకాష్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## 108వాహనంలో మహిళ ప్రసవం

**అశ్వాపురం,జులై18,ప్రభాతవార్త.**

అత్యవసర సర్వీసు 108లో మహిళ శిశువుకు జన్మనిచ్చిన ఘటన గురువారం మండలపరిధిలోని బట్టీలగుంపులో చోటు చేసుకుంది. బట్టీలగుంపు పంచాయతీలోని రాంనగర్‌కు చెందిన కౌసల్య పురిటినొప్పులతో బాధపడుతుండగా బంధువులు 108కి కాల్ చేశారు. 108వాహనం గర్భిణీ స్త్రీ ఇంటికి చేరుకున్నాక ఆమెకు పురిటినొప్పులు అధికం కావడంతో 108సిబ్బంది ఇఎంటి సుజాత ఆశా కార్యకర్త శోభారాణి సహాయంతో సాధారణ ప్రసవం చేశారు. తల్లీ బిడ్డ క్షేమంగా వుండటంతో గ్రామస్తులు 108సిబ్బందిని అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.






# రసాబసా నడుమ గ్రామసభ వాయిదా

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : భద్రాచలం పట్టణంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం నూతన కరకట్ట నిర్మాణానికి భూ సేకరణ, ఇసుక ర్యాంపు, తదితర అభివృద్ధి ప్రతిపాదనల కొరకు నిర్వహించిన గ్రామసభ వాయిదా పడింది.





ముందుగా డివిజనల్ పంచాయతీ అధికారి సుధీర్ అధ్యక్షతన జరిగిన ఈ గ్రామసభలో డివిజనల్ రెవెన్యూ అధికారి కే.దామోదర్‌రావు, పంచాయతీ కార్యనిర్వహణ అధికారి చెరుకుమల్లి శ్రీనివాసరావు, పట్టణ ఎస్సై విజయలక్ష్మి, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ బిక్కులాల్‌లు హాజరయ్యారు. ముందుగా సభను ఉద్దేశించి అధికారులు ప్రజల అభిప్రాయం అడగగా .. ఆదివాసీ సంఘాల నాయకులు, పలు పార్టీల నాయకులు మాట్లాడుతూ .. పట్టణంలో అనేక సమావేశ మందిరాలు, ఫంక్షన్‌హాల్‌లు ఉండగా ఇరుకుగా గ్రామపంచాయతీలో గ్రామసభ పెట్టారని, దీంతో పాల్గొనేందుకు వచ్చిన ప్రజలకు కుర్చీలు లేక బయట నానా అవస్థలు పడుతున్నారని అసహనం వ్యక్తం చేశారు. అదేవిధంగా గ్రామసభ నిర్వహణపై పంచాయతీ అధికారులు ముందస్తుగా పూర్తి స్థాయిలో ప్రచారం చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామసభ ఆమోదానికి ప్రజలు 400ల మంది హాజరు కావాల్సి ఉందని, కానీ అంతమంది జనం రాలేదని తెలియజేశారు. వచ్చిన వారిలో ఆంధ్రలో కలిసిన రాజుపేట కాలనీ వాసులను కావాలనే కొందరు తీసుకుని వచ్చారని ఆరోపించారు. దీంతో అధికారులు సిబ్బందిని ఆధార్‌కార్డులను పరిశీలించమని ఆదేశించారు. అధికారులు స్పందన ఇస్తూ వచ్చిన ప్రజల నుంచి సంతకాల సేకరణ చేయగా సుమారు 260 మంది ప్రజలు మాత్రమే హాజరుకావడంతో గ్రామసభను వాయిదా వేశారు. తదుపరి గ్రామసభ నిర్వహణ సమయాన్ని విస్తృతంగా ప్రచారం చేస్తామని ప్రజలకు అధికారులు హామీ ఇచ్చారు. గ్రామసభకు హాజరయ్యే ప్రజలందరూ తమ ఆధార్‌కార్డులను తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు.

## రుణమాఫీ రద్దు పట్ల హర్షం

**-టీపీసీసీ స్టేట్ కో.ఆర్డినేటర్ తెల్లం నరేష్**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీని నిలపెట్టుకుందని రైతుల రుణమాఫీ పట్ల తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ విభాగం ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర కో.ఆర్డినేటర్ తెల్లం నరేష్ హర్షం వ్యక్తం చేశారు ప్రభుత్వం ఇచ్చిన నిధులను రైతులు రుణమాఫీకే వినియోగించాలని ఆ డబ్బులను రైతులకు సంబంధించిన అప్పులకు మళ్లించకూడదని బ్యాంకర్లను కోరారు. రుణమాఫీ కిం వచ్చిన నిధులను బ్యాంకర్లు జమ చేసుకుని భవిష్యత్తు అవసరాల కోసం రైతులకు వెంటనే రుణాలను మంజూరు చేయాలని, లోన్‌లు ఇచ్చే విషయంలో ఎక్కడ అశ్రద్ధ చూపవద్దని సూచించారు. ఎన్నికల హామీని నెరవేర్చిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులకు అభినందనలు తెలిపారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలి

**-గ్రామసభలో ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ వినతి**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



భద్రాచలం గ్రామ పంచాయతీలో జరుగుతున్న గ్రామసభలో భద్రాచలం పట్టణంలో నెలకొన్న ప్రజా సమస్యలపై అన్ని వార్డులలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, అదేవిధంగా గ్రామపంచాయతీలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి వార్డులో హెల్తన క్యాంపులు నిర్వహించి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలని గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి మురుగు కాలువల మరమ్మత్తులు చేయడం ద్వారా వర్షాకాలం రోడ్లు మీదకు వరద రాకుండా మురుగునీటి వ్యవస్థపై మాస్టర్ ప్లాన్ రూపొందించాలని వివిధ ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఆకోజు సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో రెవెన్యూ డివిజనల్ అధికారి దామోదర్‌రావుకు వినతిపత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించిన రెవెన్యూ డివిజనల్ అధికారి సమస్యల పరిష్కారానికి అధికార యంత్రాంగం కృషి చేస్తుందని అన్నారు. వినతిపత్రం సమర్పించిన వారిలో బీఆర్ఎస్ మండల నాయకులు డానియేలు ప్రదీప్, కాపుల సూరిబాబు, గోసుల శ్రీనివాస్, నరసమ్మ, ఆదివాసీ నాయకుడు కోర్స చిట్టిబాబుదొర ఉన్నారు.

## ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ప్రజలు ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని డా.చైతన్య అన్నారు. గురువారం పీహెచ్‌సీ పర్ణశాల పరిధిలో గల చిన్నబండిరేవు గ్రామంలో పీవో ఎంసీహెచ్ డా.చైతన్య సందర్శించారు. బాలింతలను పరామర్శించి తగు సూచనలు ఇచ్చారు. ఆర్‌ఎఫ్ఎస్ సర్వే చేయాలని, ఇంటింటిని సర్వే, అలాగే యాంటా లార్వా ఆపరేటర్, ఎక్కడ నిలువ నీటి గుంటలు ఉంటే టెమోఫ్స్ ద్రావణం చల్లడం లేదా ఆయిల్‌బాల్ వేయాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. అనంతరం ఆసుపత్రి రిజిష్టర్‌ను తనిఖీ చేశారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి డా.రేణుకారెడ్డి, పీహెచ్ఎన్ వెంకటనర్సమ్మ, హెచ్.ఏ.నాగేశ్వరరావు, ఫార్మాసిస్టు కృపరాణి పాల్గొన్నారు.

## గిరిజనుల హస్తకళ, చేనేత ఉత్పత్తుల ప్రదర్శనలో పాల్గొనండి

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

భద్రాచలం, ప్రభాతవార్త :



గిరిజన భవనం భద్రాచలం నందు గిరిజనుల హస్తకళ ఉత్పత్తులు జూలై 19వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు అమ్మకాలు కలవని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రీజనల్ మేనేజర్ ట్రైఫెడ్ ఏపీ, టీజీ హైదరాబాద్ ఆధ్వర్యంలో గిరిజనుల హస్తకళల ఉత్పత్తులు, వీడీవీకే ఉత్పత్తులు, అటవీ ఉత్పత్తులు, చేనేత ఉత్పత్తుల ప్రదర్శనలు, అమ్మకాలు కలవని, ఈ కార్యక్రమంలో ఎంపికైన ఉత్పత్తులకు ట్రైఫెడ్ ద్వారా భారతదేశ వ్యాప్తంగా ట్రైఫెర్ (120) విక్రయ కేంద్రాల ద్వారా విక్రయించడం జరుగుతుందని అన్నారు. కావున ఆసక్తి గల గిరిజన సంఘ సభ్యులు భద్రాచలం వాస్తవ్యులు జూలై 19వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు గిరిజన భవన్, భద్రాచలం నందు గిరిజనుల ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకాల నందు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

## వర్షాల కారణంగా వరద నీళ్ళతో జలమయం అయిన రోడ్డు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా భద్రాచలం నుంచి చర్ల వెళ్ళే మార్గంలోని కేకే ఫంక్షన్ హాల్ నుంచి ఆంధ్ర సరిహద్దు వరకు డ్రైనేజీలు నిండి వరద నీరు నిలిచిపోవడంతో ప్రధానరోడ్డుపైకి వరద నీరు చేరాయి. దాదాపు 3 నుంచి 4 అడుగుల ఎత్తు మేర వరద నీరు రోడ్డుపైకి ప్రవేశించడంతో వాహనచోదులు, పాదచారులు నానా అవస్థలు పడ్డారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు సంఘటన స్థలానికి చేరుకుని, పంచాయతీ కార్యనిర్వహణ అధికారి శ్రీనివాసరావును పిలిపించి నీరు నిలవడానికి గల కారణాలు తెలుసుకున్నారు. డ్రైనేజీ వ్యవస్థ లేక ఇబ్బందులు జరుగుతున్నాయని తెలపడంతో వెంటనే డ్రైనేజీ బ్లాక్ చేసిన ప్రదేశానికి వెళ్లి డ్రైనేజీ బ్లాక్ చేసిన నిర్మాణాలను అక్కడి ప్రొక్లైనర్‌తో తొలగించారు. దీంతో వరద నీరంతా తొలగి రోడ్డు శుభ్రం అయింది. దీంతో వాహనచోదకులు, రాజుపేట కాలనీ వాసులు ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ .. భవనాలు కట్టుకునే ప్రతి ఒక్కరూ కూడా డ్రైనేజీ వ్యవస్థకు సహకరించాలని 5 సెంట్ల మేర ఇండ్లు కట్టుకునే వారు అరసెంటును డ్రైనేజీకు వదిలివేసి అధికారులకు సహకరించాలని అన్నారు. డ్రైనేజీలకు సహకరించకపోవడం కారణంగా గోదావరి వరదల కంటే ఎక్కువగా వర్షపు నీరు వెళ్లడానికి దారి లేక ఎక్కడ పడితే నిలిచిపోవడంతో ఎగువ ప్రాంతాలలోని కాలనీల ప్రజలు అవస్థలు పడుతున్నారని అన్నారు. నీరు నిలిచిపోవడంతో దోమల వృద్ధి చెంది విషజ్వరాలకు గురవుతున్నారని, కావున ప్రతి ఒక్కరూ డ్రైనేజీ వ్యవస్థకు ప్రాధాన్యత ఇచ్చి గృహ నిర్మాణాలు చేపట్టాలని కోరారు.

## సమాజం నుంచి డ్రగ్స్ అనే మహమ్మారిని పూర్తిగా తరిమికొట్టాలి

**-భద్రాచలం ఏఎస్పీ అంకిత్‌కుమార్ సంక్వార్**

భద్రాచలం, ప్రభాతవార్త :



సమాజం నుంచి డ్రగ్స్ అనే మహమ్మారిని పూర్తిగా తరిమికొట్టాలని, ఇందుకు ప్రజలంతా కలిసి కృషి చేద్దామని భద్రాచలం ఏఎస్పీ అంకిత్‌కుమార్‌సంక్వార్ పిలుపునిచ్చారు. గురువారం బస్టాండ్ ఆవరణం నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ఆటో యూనియన్ జేఏసీ సభ్యులతో కలిసి మత్తు పదార్థాలు నిషేధంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. గంజాయి మహమ్మారిని తరిమికొడదాం అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ.. మత్తు పదార్థాల నిర్మూలనలో యువత భాగస్వామ్యం కావాలని, డ్రగ్స్, గంజాయికి అలవాటు పడి యువత తప్పు దోవ పడి తల్లిదండ్రుల ఆశయాలను నీరుగారుస్తున్నారని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అదేవిధంగా పట్టణ సీఐ సంజీవరావు మాట్లాడుతూ .. ఆటో నడిపే వారు ప్రతి ప్రదేశాల్లో ఉంటారని, తమకు అసాంఘిక కార్యక్రమం జరుగుతుందని తమ దృష్టికి వస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడంలో ఆటో డ్రైవర్‌లు కృషి చేయాలని అన్నారు. ప్రజలను,యువకులను డ్రగ్స్ విషయంతో చైతన్యపరచాలని అన్నారు. ఈ ర్యాలీలో ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్, పట్టణ ఎస్సై జీ.విజయలక్ష్మి, ఆటో యూనియన్ జేఏసీ అధ్యక్షుడు శంకర్, పోలీసు సిబ్బంది, ఆటో డ్రైవర్‌లు పాల్గొన్నారు.

## సీఎం వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అధికారులు, రైతులు

చర్ల, ప్రభాతవార్త :



చర్ల రైతు వేదిక నందు రుణమాఫీ ( ప్రతి రైతు కుటుంబా నికి రూ.2 లక్షలు) నిధుల విడుదలలో భాగంగా ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా రూ.1లక్ష వరకు ఉన్న వ్యవసాయ రుణాల నిధులను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రుణమాఫీ లబ్దిదారులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. చర్ల మండలంలో 2137 మంది రైతులు రూ.1లక్షలోపు రుణమాఫీకు అర్హులని అధికారులు వెల్లడించారు. అభ్యుదయ రైతులు, ఎంపీపీ కోదండ రామయ్య, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీవో వలి, మండల వ్యవసాయ అధికారి శివరామకృష్ణ, ఏఈవోలు రఫీ, కీర్తి, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యాసంస్థల్లో సకల సౌకర్యాల కల్పనకు కృషి

- ప్రభుత్వ విద్యపై నమ్మకాన్ని కలిగించాలి
- జూనియర్ కాలేజీలో రోడ్డు, బోరు ఏర్పాటుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కూనంనేని

***కొత్తగూడెం అర్బన్, జూలై 18 - ప్రభాతవార్త:***

విద్యాసంస్థల్లో విద్యార్థులకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నానని, ఇప్పటికే నియోజకవర్గంలోని కళాశాలలు, పాఠశాలలకు అదనపు తరగతి గదులు, సైన్స్ ల్యాబ్‌లు, నూతన భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయించడం జరిగిందని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబ శివరావు అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో రూ.5 లక్షల నిధులతో నిర్మించనున్న రోడ్డు, ఏర్పాటు చేయనున్న తాగునీటి బోరుకు గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ... ప్రభుత్వ విద్యా సంసనతల్లోని నాణ్యమైన విద్య లభిస్తుందనే నమ్మకాన్ని విద్యార్థుల తల్లిదండ్రులలో కల్పించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో పేద విద్యార్థులే చదువుతారని భావన తొలగినప్పుడే ప్రభుత్వ విద్యాసంస్థలు బలోపేతం అవుతాయని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీలతో పాటు పాలిటెక్నిక్, ఐటీసీ, జూనియర్, డిగ్రీ కాలేజీలు, పాఠశాల భవనాలు శిధిలావస్తకు చేరుకోవడంతో నూతన భవనాలు నిర్మించేందుకు,



సౌకర్యాలు కల్పించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి మంజూరు కోసం రాష్ట్ర ముఖ్యమంత్రికి, సంబంధిత మంత్రికి, ఉన్నతాధికారులకు లేఖలు అందించామన్నారు. శంకుస్థాపన చేసుకున్న పనులు త్వరిగతిన పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని అధికారులకు సూచించారు. అనంతరం కళాశాల ఆవరణలో మొక్కలు నాటి మొక్కల ఆవశ్యకతను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, కమిషనర్ శేషాంజన్ స్వామి, డీఈ రవికుమార్, ఏఈ రాము, కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, ధర్మరాజు, పల్లపు లక్ష్మణ్, కళాశాల ప్రిన్సిపాల్ కత్తి రమేష్, వైస్ ప్రిన్సిపాల్ జాస్తి రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలు, పీఆర్‌సీని వెంటనే విడుదల చేయాలి

- టీటీఎఫన జిల్లా అధ్యక్షుడు భూక్యా మోహన్ రాథోడ్

***కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూలై 18 - ప్రభాతవార్త:***



పెండింగ్‌లో ఉనన నాలుగు డీఏలను, పీఆర్‌సీని వెంటనే విడుదల చేయాలని టీటీఎఫన జిల్లా అధ్యక్షుడు భూక్యా మోహన్ రాథోడ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేస్తామని ఎన్నికల ముందుకు కాంగ్రెస్ పార్టీ ఉద్యోగ ఉపాధ్యాయులకు హామీ ఇవ్వడం జరిగిందని, కానీ ప్రభుత్వం ఏర్పడి నెలలు గడుస్తున్నప్పటికీ ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను విడుదల చేయకపోవడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వ ఉద్యోగులకు అందాల్సిన నాలుగు డీఏలను ప్రకటించడం లేదని, ఈ ప్రభుత్వం ఎన్నికల హామీలలో భాగంగా ఉదోనయగ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు ఖచ్చితంగా నెరవేర్చాలని కోరారు. పీఆర్‌సీ కమిటీ నుంచి సత్వరమే నివేదికను తెప్పించుకొని ఉద్యోగులకు పీఆర్సీని ప్రకటించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులను, పీఆర్సీని త్వరగా ప్రకటించకపోతే దశల వారీగా ప్రభుత్వంపై ఉద్యమ కార్యాచరణ ప్రకటించడం జరుగుతుందని అన్నారు.

## రైతు రుణమాపీపై హర్షం వ్యక్తం చేసిన రైతులు

***ఆళ్ళపల్లి జులై 18 ప్రభాతవార్త:***

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం రూ 2 లక్షల రుణమాపీకి చర్యలు తీసుకోవడంపై మండలకేంద్రంలో గురువారం రైతువేదికలో ఏఓ రామారావు ఎర్పాటు చేసిన వీడియో కాన్‌ప్రెన్స్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రుణమాపీపై రైతులు ప్రజా ప్రతినిదులు అదికారులు అదిక సంఖ్యలో పాల్గోనారని ఒకే దశలో రు 2 లక్షల రుణమాపీ చేయడం పై రైతులు ఆనందోత్సవాలతో ఉన్నారని వీడియో కాన్‌ప్రెన్స్‌లో అన్నారు.అనంతరం ఏఓ రామారావు మాట్లాడుతూ మండలకేంద్రంలో రుణాలు తీసుకున్న రైతులు 638 మంది లబ్ది పొందారని వీరు రుణమాపీ జాబితాలో ఉన్నారని వారన్నారు. కాంగ్రేస్ ప్రభుత్వం రుణమాపీచేయడంపై కాంగ్రెస్ మండల అద్యక్షుడు రామనర్సయ్య అద్వర్యంలో కార్యకర్తలు నాయుకులు బస్టాండు సెంటర్లో బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో జెడ్‌పీటీసి కొమరం హనుమంతు,పడిగె సమ్మయ్య మాజి ఎంపిపీ పాపరావు, వాసం శ్రీకాంత్, బుర్ర వెంకన్న తదితరులు పాల్గోన్నారు.



## టీజీపీఎస్సీ గ్రూప్ I సర్వీసెస్ ఎగ్జామినేషన్ కోసం ఉచిత కోచింగ్

***కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూలై 18 - ప్రభాతవార్త:***

మైనార్టీ సంక్షేమశాఖ నియంత్రణలో పనిచేస్తున్న తెలంగాన మైనార్టీ స్టడీ సర్కిల్ హైదరాబాద్ 563 పోస్టుల కోసం టీజీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలకు ఉచిత కోచింగ్‌ను అందిస్తోంది. అర్హులైన మైనార్టీ అభ్యర్థులు ఈ నెల 19వ తేదీలోగా ధరఖాస్తులు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి సంజీవరావు ఒక ప్రకటనలో తెలిపారు. 22వ తేదీ నుంచి హైదరాబాద్‌లోని తెలంగాణ మైనార్టీ స్టడీ సర్కిల్‌లో తరగతులు ప్రారంభం అవుతాయని, ఏదేని యూనివర్సిటీ నుంచి డిగ్రీ పూరినత చేసి ఉండాలని, ఇతర వివరాలకు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచామని అన్నారు.

## తెలంగాణలోని బొగ్గుగనులను సింగరేణికే కేటాయించాలి

- రాజ్‌భవన్‌ను ముట్టడించిన టీబీజీకేఎస్, ఇతర కార్మిక సంఘాల నాయకులు



**కొత్తగూడెం, జూలై 18 - ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని బొగ్గుగనులను సింగరేణికే కేటాయింపు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్ ముట్టడి కార్యకమ్రాన్ని టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో ఇతర కార్మిక సంఘాలతో కలిసి నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టిన తెలంగాణ రాష్ట్ర సింగరేణి బొగ్గుగనుల వేలం ప్రక్రియను వెంటనే ఉపసంహరించుకొని సింగరేణి గనులను సింగరేణికే కేటాయింపు చేసే విధంగా ప్రత్యేక చట్టం తీసుకోవాలని కోరారు. రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, కాపు కృష్ణ, టీఆర్‌కేవీ అధ్యక్షుడు రాంబాబు యాదవ్ సారధ్యంలో గురువారం ఉదయం ఇతర కార్మిక సంఘాలను కలుపుకొని రాజ్‌భవన్‌ను ముట్టడించారు. దీంతో పోలీసులు వారిని అడ్డుకొని ఎస్‌ఆర్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టైన వారిలో కాపు కృష్ణ, రాంబాబు యాదవ్, గడప రాజయ్య, తుమ్మ శ్రీనివాస్, కిరణ్, నాగెల్లి,బంగారి పవన్, జాఫర్, హుస్సేన్, బడితల సమ్మయ్య, అవినాష్, నరేష్ నేత, కిరణ్‌తో పాటు కార్మిక సంఘాల నాయకులు ఉన్నారు.






## మాదక ద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పించిన సీఐ శివప్రసాద్

***కొత్తగూడెం క్రైం, జూలై 18 - ప్రభాతవార్త:***




మాదక ద్రవ్యాల అలవాటుతో భవిష్యత్తు నాశనమవుతుందని, మాదక ద్రవ్యాల నివారణకు సమిష్టిగా కృషి చేయాలని త్రీటౌన్ సీఐ శివప్రసాద్ అన్నారు. జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు, డీఎస్పీ రెహమాన్‌ల ఆదేశాల మేరకు రామచంద్ర హైస్కూల్ విద్యార్థులతో గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాల వినియోగంతో పిల్లల భవిష్యత్తు అంధకారంగా మారుతుందని, వాటికి దూరంగా ఉండాలని, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్తు నాశనమవుతుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంతో గొప్ప వాళ్లను చేయాలనే ఆశతో ఉంటే కొంత మంది యువత డ్రగ్స్‌కు అలవాటు పడుతున్నారన్నారు. ప్రతీ ఒక్కరూ మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలను విద్యార్థులు తమ తల్లిదండ్రులకు వివరించాలని, మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే సమీపంలో పోలీసులకు తెలియజేయాలని సూచించారు.

## కార్మికుల మృతికి సంతాపం

***రుద్రంపూర్, జూలై 18 - ప్రభాతవార్త:***



రామగుండం3 ఏరియా ఓసీ2లో బుధవారం రెండో షిప్టులో జరిగిన ప్రమాదంలో ఫిట్టర్ వెంకటేశ్వర్లు, జనరల్ మజ్దూర్ విద్యాసాగర్‌లు మృతి చెందారు. ఈ నేపద్యంలో పీవీకే5 ఇంక్లైన్‌లో గురువారం యాక్టింగ్ మేనేజర్ అనీల్ సాగర్, సేఫ్టీ ఆఫీసర్ కిషోర్, పిట్ ఇంజనీర్ శ్రీనివాసరావు, వెల్ఫేర్ ఆఫీసర్ అజయ్, గుర్తింపు సంఘం పిట్ సెక్రటరీ హుమాయున్, ఐఎన్‌టీయూసీ పిట్ సెక్రటరీ చిలక రాజయ్య, రాజేశ్వరరావు, రాంచందర్, అనీల్, రమేష్, రమణ, కుమార్‌రావు, దేవ్‌సింగ్‌లు సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు. కార్మికుల ఆత్మశాంతి కోసం మౌనం పాటించారు. సింగరేణి యాజమాన్యం తీసుకొస్తున్న సేఫ్టీ ప్రికాషన్స్‌కు సంబంధించిన చర్యలు తీసుకొస్తున్న వాటిలో అమలు చేయడంలో నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. ఇలాంటి ప్రమాదాలు జరగడం శోచనీయమన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల కోసం ధరఖాస్తుల ఆహ్వానం

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూలై 18 - ప్రభాతవార్త:** జాతీయస్థాయి ఉతనతమఉపాధ్యాయ అవార్డు కోసం జిల్లాలోని అర్హులైన ఉపాధ్యాయుల నుంచి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు డీఈఓ వెంకటేశ్వరచారీ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని జిల్లా పరిషత్ (జెడ్పీ), ప్రభుత్వ, అటమిక్ ఎనర్జీ ఎడ్యుకేషన్ సొసైటీ, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ పాఠశాలలో పనిచేరస్తున్న ప్రభుత్వ ఉపాధ్యా యులు అర్హులని తెలిపారు. ఈ నెల 18 నుంచి 21వ తేదీ లోపు ఆన్‌లైనర్‌లో ధరఖాస్తులు చేసుకోవాలని, అప్‌లోడ్ చేసిన వివరాలను ఈ నెల 22వ తేదీలోపు డీఈవో కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

# సీజనల్ వ్యాధులపై వైద్య ఆరోగ్యశాఖా సిబ్బందిని అప్రమత్తం చేయండి

– రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల



*పాల్వంచ, జూలై 18 - ప్రభాతవార్త:*

రానున్న వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా ఏర్పడే సీజనల్ వ్యాధుల నివారణకు వైద్య ఆరోగ్యశాఖా సిబ్బందని అప్రమత్తంగా చేయాలని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు డీఎంహెచ్‌వో భాస్కర్‌నాయక్‌ను కోరారు. గురువారం డీఎంహెచ్‌వోను కలిసి వినతి పత్రం అందించారు. శాలువ కప్పి సత్కరించారు. రాష్ట్రంలో ప్రస్తుతం తరుణంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయని, అన్ని ప్రాంతాలు జమలయమవుతున్నాయని అన్నారు. జిల్లాలో కూడా అధిక వర్షపాతం నమోదు అవుతున్నాయని, జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయని, ఇటీవల పాల్వంచ మండల పరిధిలోని ఉల్వనూరు, బంజర పంచాయతీ పరిధిలోని చిరుతానిపాడు నరగామంలో వింత అంటు వ్యాధి సోకి ఏజెన్సీ ప్రాంతం యావత్తు భయకంపితులవుతున్నారన్నారు. జిల్లాలో ఎక్కువ శాతం ఏజెన్సీ గ్రామాలే ఉన్నాయని, ఎకునకవ గొత్తి కోయలు నివసిస్తు ఉంటారని, అంటు రోగాలు సోకి ప్రజలు వ్యాధి గ్రస్తులయ్యే ప్రమాదం ఉందన్నారు. వెంటనే అన్ని మండలాల్లోని వైద్య సిబ్బం దిని అప్రమత్తంగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముతనతయ్య, కొండం వెంకన్న, వై.వెంకటేశ్వర్లు, పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతివర్ధన్, శిరసాని రమణ, ప్రసాద్‌లు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ నాయకుల సంబురాలు

*పాల్వంచ టౌన్, జూలై 18 - ప్రభాతవార్త:*



వరంగల్ రైతు డిక్లరేషన్ సందర్భంగా రాహుల్‌గాంధీ ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ రైతులకు హామీ ఇచ్చిన రుణమాఫీ సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నెరవేర్చిన సందర్భంగా పాల్వంచ మండలంలో సంబురాలు నిర్వహించారు. పునుకుల గ్రామంలోని రైతుల సమక్షంలో సంబురాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు స్వీట్లు పంచుకొని సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సానుభ్రూతి పరులు, రైతుల సమక్షంలో పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అద్యక్షుడు నూకల రంగారావు కేక్ కట్ చేసి రుణమాఫీ పొందిన రైతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆవుల మధు, బట్టు మురళీ నాయక్, కొమర్రాజు విజయ్, పెంకి శ్రీనివాస్, కట్టా సోమయ్య, సాంబయ్య, భార్గవ్, గుండా శ్రీను పాల్గొన్నారు.

# పెద్దవాగు ఘటనను నిరంతరం పర్యవేక్షిస్తున్న మంత్రి పొంగులేటి



*భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, జూలై 18 - ప్రభాతవార్త:*

జిల్లాలోని అశ్వారావుపేట పెద్దవాగు ఘటన పట్ల రాష్ట్ర రెవెన్యూ, విపత్తు నిర్వహణశాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్రంగా స్పందించారు. గురువారం ఆయన హైదరాబాద్ నుంచి జిల్లాకలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్‌రాజులకు స్వయంగా ఫోన్ చేసి అక్కడి పరిస్థితిపై పూర్తి వివరాలు తెలుసుకున్నారు. పెద్దవాగు సంఘటన తన దృష్టికి వచ్చిందని, వెంటనే ఆ ప్రాంతం ఆంధ్రప్రదేశ్‌కు దగ్గరలో ఉండటంతో ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్‌తో మంత్రి మాట్లాడారు. మంత్రి విజ్ఞప్తి మేరకు ఆ వాగులో చిక్కుకున్న 30 మంది కూలీలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేకంగా రెండు హెలీ క్యాప్టర్లను ఏర్పాటు చేసి వారిని రక్షించింది. సహాయక చర్యల్లో పాల్గొని ప్రజల ప్రాణాలను కాపాడినందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. మిగిలిన మరో ఐదుగురిని బయటికి తీసుకురావడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కూడా అధికారులకు సూచించారు. పరిస్థితి అదుపులోకి వచ్చేంత వరకు ఏపీ, తెలంగాణ అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్‌ను ఆదేశించారు. ఎలాంటి ప్రాణనష్టం, ఆస్తినష్టం జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. మొత్తం పరిస్థితిని



మంత్రి ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గంలోని పెద్దవాగు గేట్లు ఎత్తడంతో దిగువన భాగం లోతట్టు ప్రాంతాల్లో భారీగావరద నీరు చేరిందని, ప్రజలకు ఎలాంటి నస్టం జరగకుండా తక్షణమే రక్షణ చర్యలు చేపట్టామని మంత్రి పొంగులేటి తెలిపారు. నీటిపారుదల శాఖాఅధికారులు, యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి ఎక్కడా ఇబ్బంది తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. నారాయణపురంతో పాటు ప్రమాదం తలెత్తే లోతట్టు ప్రాంతాల్లోని వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు.

## జిల్లాలో పర్యాటకులపై వైల్డ్‌లైఫ్ సిబ్బంది దాడి

*పాల్వంచ క్రైం, జూలై 18 - ప్రభాతవార్త:*

జిల్లాలోని పాల్వంచ మండలానికి 12 కిలోమీటర్ల దూరంలో ఉన్న కిన్నెరసాని అభయారణ్య పార్కుకు కొత్తగూడానికి చెందిన ఆరుగురు యువకులు రాగా అందులోని ఇద్దరు యువకులు టోల్‌గేట్ దాటి ముందుకు వెళ్లారు. మరో ఇద్దరు యువకులు టోల్‌గేట్ వద్ద ఆరుగురు యువకులకు టోకెన్ తీసుకునేందుక వెళ్లారు. ఆ యువకులను కూడా బయటికి రమ్మనగా వారికి కూడా మేమే టోకెన్ తీసుకుంటామని తెలియజేసినా అక్కడున్న యువకులకు అకనకడ ఆ విధులు నిర్వహిస్తున్న గార్డుకు మధ్య వాగ్వాదం జరిగి పర్యాటకులపై విధుల్లో ఉన్న గార్డు కర్రతో విచక్షణా రహితంగా వారిపై దాడికి దిగారు. ఇప్పుడు ఈ దాడికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## పెద్దమ్మతల్లికి ఘనంగా సువర్ణ పుష్పార్చన

*పాల్వంచ టౌన్, జూలై 18 - ప్రభాతవార్త:*



పాల్వంచ మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన శ్రీశ్రీశ్రీ పెద్దమ్మతల్లి అమ్మవారికి గురువారం అర్చకులు సువర్ణ పుష్పార్చన చేశారు. 108 బంగారు పుష్పాలతో వైభవంగా సువర్ణ పుష్పార్చన చేశారు. ఆలయ ఈవో రజిని కుమారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# గృహజ్యోతి పథకం అమలుతీరు ఎలా ఉంది

– జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

*చంద్రుగొండ, జూలై 18 - ప్రభాతవార్త:*



ప్రజాపాలనసేవా కేంద్రం ద్వారా ప్రజలకు గృహజ్యోతి పథకం తీరును పరిశీలించేందుకు గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చంద్రుగొండ మండల కేంద్రానికి వచ్చారు. ఎంపీడీవో కార్యాలయంలో ప్రరజాపాలన సేవా కేంద్రంలో గృహజ్యోతి ఆన్‌లైన్ ప్రక్రియ గురించి ఎంపీడీవో అశోక్‌ను అడిగి తెలుసుకున్నారు. కొంత మందికి పథకం అమలు తీరులో జాప్యం జరుగుతుందని అన్నారు. మండల కేంద్రాల్లోగ్రామ సమాఖ్యలు సమావేశం ఏర్పాటు చేసుకునేందుకు ఓపెన్ షెడ్డు ఏర్పాటు చేయాలని ఉపాధి సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం దామరచర్ల గ్రామానికి వెళ్లి గృహజ్యోతి పథకం అమలు తీరును ఇంటి యజమాని బొమ్మకంటి మహేశ్వరితో కలెక్టర్ మాట్లా డారు. ఉచిత బిల్లు వస్తుందా అని అడిగారు. వస్తుందని ఆమె సమాధానం ఇచ్చారు. బిల్లుకు సంబంధించిన డబ్బులు ఏం చేస్తున్నారని కలెక్టర్ అడిగారు. కూరగాయలకు, ఇంటి అవసరాలకు వినియోగించుకుంటున్నామని చెప్పారు. దానికి కలెక్టర్ ఆనందం వ్యక్తం చేశారు. అయ్యన్నపాలెం గ్రామాన్ని సందర్శించి గ్యాస్ సబ్సిడీ గురించి పలువురిని అడిగారు. కొంత మంది తమకు గ్యాస్ సబ్సిడీ రావడం లేదని, మరికొంత మంది వస్తున్నాయని చెప్పారు. దీనిపై పూర్తిస్థాయిలో లబ్దిదారులకు పథకం వర్తించేలా చూడాలని అధికారులను ఆదేశించారు. చంద్రుగొండ ప్రధాన సెంటర్‌లోని మురుగు కాలువ నిర్మాణం గురించి పలువురు కలెక్టర్‌ని కోరారు. మురుగు కాలువ నిర్మించాలని వారు కోరగా కాలువ నిర్మాణంలో తమ ఇళ్లు పోతున్నాయని పలువురు తెలిపారు. కొంత మంది 28 అడుగులు పెట్టాలని, మరికొంత మంది 30 అడుగుల పెట్టాలని కలెక్టర్‌కు చెపానపరు. మురుగు కాలువ నిర్మాణానికి 30 అడుగుల పెట్టి మార్కింగ్ ఇవ్వాలని ఆదేశించారు. ఆయన వెంట ఎంపీడీవో బయ్యారపు అశోక్, తహసీల్దార్ సంధ్యారాణి, డాక్టర్ తనూజ, ఎంఈవో సత్యనారాయణ, జెడ్పీటీసీ వెంకటరెడ్డి, పంచాయతీరాజ్ డీఈ సత్యనారాయణ, ఏఈ శ్రీనివాసరావు, కాంగ్రెస్‌నాయకులు భోజ్యా నాయక్, శేఖర్‌లు పాల్గొన్నారు.

## తెలంగాణలో ఐదు రోజులపాటు భారీ వర్షాలు

*కొత్తగూడెం, జూలై 18 - ప్రభాతవార్త:*

వాయువ్యా బంగాళాఖాతంలో ఏర్పడిన మరో అల్పపీడనం కారణంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రాగల ఐదు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. శుక్రవారం నుంచి శనివారం వరకు ములుగు, భద్రాద్రి కొతనతగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ అయింది. ఆసీఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, హన్మకొండ, వరంగల్ జిల్లాలకు ఆరేంజ్ అలెర్ట్ జారీ చేసింది.

## రైతుల నిర్వాకంతో మునిగిపోతున్న పత్తి పంట

**చంద్రుగొండ, జూలై 18 - ప్రభాతవార్త:** మండలంలోని రావికంపాడు గ్రామ శివారులో పొడియాల వెంకటేశ్వర్లుకు చెందిన రెండెకరాల పత్తి పంట నీటిపాలైంది. వివరాలిలా ఉన్నాయి. రావికంపాడు గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు అనే రైతు రెండెకరాల్లో కౌలుకు తీసుకొని పత్తి పంట సేద్యం చేశాడు. ప్రస్తుతం ఏపుగా వర్షపునీరు నిల్వ ఉండటంతో పంటంతా మురిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. తన భూమికి కింది భాగంలో ఉన్న ఇద్దరు రైతులు వర్షపు నీరు పోకుండా అడ్డుకట్ట వేశారని, దీంతో తన పంట నాశనమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు తనకు న్యాయం చేయాలని కోరుతున్నాడు.




# గంజాయిని నిర్మూలించడంలో యువత కీలకం కావాలి

**-అవగాహన సదస్సులో సిఐ డి.మధు**

*మధిర,జూలై18ప్రభాతవార్త*



ఉజ్వలభవిష్యత్‌తో భావితరాలకు మార్గదర్శకంగా నిలవాల్సిన యువత, విద్యార్థులు గంజాయి లాంటి మత్తు పదార్థాలకు అలవాటుపడి భవిష్యత్‌ను కోల్పోతున్నారని మధిర సిఐ డి.మధు అన్నారు. గురువారం ఖమ్మం సిపి సునీల్‌దత్ ఆదేశాల మేరకు గంజాయి,మత్తుపదార్థాల నిర్మూలన దిశగా చేపడుతున్న అవగాహన కార్యక్రమంలో బాగంగా పట్టణ ఎస్ఐ ఎన్:.సంధ్య ఆధ్వర్యంలో మధిర జూనియర్‌కళాశాల,మైనార్టికళాశాల విద్యార్థులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా అందుతున్న అనేక తోడ్పాటులను సద్వినియోగం చేసుకుని ప్రతి విద్యార్థి ఉన్నతలక్ష్యాల అందుకునే విధంగా ముందుకుసాగాలన్నారు. యువతను చెడువ్యసనాల దిశగా అడుగులు వేయిస్తున్న సాంకేతికత,ప్రాశ్చాత్యనాగరికత ప్రభావాన్ని దూరం చేసుకోవాలని, అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని మన భవిష్యత్‌కు ఏవిధంగా దోహదపడుతుందో ఆదిశగా ఉపయోగించేకునేందుకు విద్యార్థులు యత్నించాలని సూచించారు. నేటి విద్యార్థులే దేశభవిష్యత్‌కు మూలంగా మారనున్నారని, అలాంటి మేధస్సును కలిగిన మానవవనరులు మత్తుపదార్థాల బారిన పడి వారి భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని అన్నారు. చెడు వ్యసనాలతో పాటు మత్తు పదార్థాలను దరిచేరనీయకుండా ప్రభుత్వం,పోలీస్‌శాఖ చేస్తున్న చర్యలకు ప్రతి ఒక్కరు తోడ్పాటునందించాలని, దీనిలో విద్యార్థులు,యువత కీలకంగా మారాల్సిన అవసరం ఉన్నదన్నారు. చట్టపరిధిలో మత్తుపదార్థాలను సేవించడం,విక్రయించడం, వారికి సహకరించడం నేరమని,కఠినమైన చట్టాలు ప్రస్తుతం అమలౌతు న్నాయన్నారు. విద్యార్థులు, యువత తల్లితండ్రులు కూడా తమ పిల్లల నడవడి,ప్రవర్తనలను ఎప్పుడూ పరిశీలించాలన్నారు. ఈసమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్,అధ్యాపకులు పాల్గొన్నారు.




## ఇసుకలారీని అదుపులోకి తీసుకున్న ఎస్ఐ

*మధిర,జూలై18ప్రభాతవార్త*



అంధ్రప్రదేశ్ రాష్ట్ర సరిహద్దు కంచికచర్ల శివారు మొగులూరు నుండి ఖమ్మం కు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న లారీని మధిర పట్టణ ఎస్ఐ ఎన్.సంధ్య గురువారం అదుపులోకి తీసుకున్నారు. పట్టణంలోని వైఎస్సార్ జంక్షన్ ప్రాంతంలో వాహనాలను తనిఖీ చేస్తున్న క్రమంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు గుర్తించిన లారీని స్టేషన్‌కు తరలించి, డ్రైవర్ మహ్మద్‌పకీర్ పై 318(4)బిఎన్ఎస్ కింద కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ తెలిపారు. మధిర పట్టణ పరిధిలో అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.

## వరకట్నం వేధింపుల కేసు నమోదు

*మధిర,జూలై18ప్రభాతవార్త*

తనను వరకట్న వేధింపులకు గురిచేస్తున్నారని పేర్కొంటూ మధిర పట్టణం ఎస్సీకాలనికి చెందిన గోగులలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్ఐ ఎన్.సంధ్య తెలిపారు. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు భర్త మొక్కలశ్రీను,అత్త మొక్కలవెంకటమ్మ, బావ మురళి, దేవేంద్రమ్మ,దేవమ్మ,లక్ష్మిలపై కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## 'రుణమాఫీ'తో రైతుల్లో హర్షాతిరేకాలు

**-నియోజకవర్గంలో15,760మందికి లబ్ధి**

*మధిర,జూలై18ప్రభాతవార్త*



రాష్ట్రప్రభుత్వం రైతాంగానికి ఎన్నికల హామీ గా ఇచ్చిన రుణమాఫీకి సంబందించి లక్షలోపు రుణాలను మాఫీచేస్తూ గురువారం రైతుల ఖాతాల్లోకి నిధులను విడుదల చేయడం పట్ల రైతుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. నియోజకవర్గ పరిధిలో మొత్తం 15,760మంది రైతులకు తొలివిడతలో లబ్దిచేకూరినట్లు అధికారులు వెల్లడించారు. వీటిలో మధిర మండలంలో 2765మంది, బోనకల్‌లో3844మంది, చింతకానిలో3254మంది,ముదిగొండ మండలంలో3084మంది, ఎర్రుపాలెంలో2813మంది రైతులకు లబ్దిచేకూరినట్లు తెలిపారు. సెగ్మెంట్ పరిధిలోని అన్ని మండలాల పరిధిలో రైతువేధికల వద్ద వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతులతో కలిసి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమాన్ని లబ్దిదారులైన రైతులు,నాయకులు వీక్షించారు. మధిర మండల పరిధిలోని మల్లారంలోని రైతువేధికలో ఈమేరకు జరిగిన సంబరాలలో మండల పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టికిశోర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి ఎనుములరేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లుభట్టివిక్రమార్కలు ఎన్నికల ముందు నిర్వహించిన పాదయాత్రల సందర్భంగా వరంగల్ డిక్లరేషన్‌లో పార్టీ అధినాయకుడు రాహూల్‌గాంధి ద్వారా ఇచ్చిన హామీ మేరకు రూ.2లక్షల రుణమాఫీకి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని, దీనిలో బాగంగానే తొలివిడతగా రూ.1లక్షలోపు రుణాలను మాఫీ చేయడం జరిగిందని కిశోర్ పేర్కొన్నారు. ఈనెల చివరివరకు లక్షన్నరలోపు రుణాలను, ఆగస్టు15లోపు 2లక్షలలోపు రుణాలను మాఫీచేయడం జరుగుతుందని నాయకులు పేర్కొన్నారు. కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన హామీలను అమలుచేయడంలో వెనుకంజవేయదని అన్నారు. అనంతరం బాణాసంచాకాల్చి సీట్లు పంచుకున్నారు.

## దేశానికే ఆదర్శం రైతు రుణమాఫీ

**కాంగ్రెస్ నాయకులు బిపి.నాయక్**

*బోనకల్, జులై 18, ప్రభాతవార్త*



స్థానిక మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతు రుణమాఫీ వీడియో కాన్ఫరెన్స్‌లో కాంగ్రెస్ యువ నాయకుడు బిపి.నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని రాహుల్ గాంధీ వరంగల్ రైతు సంఘర్షణ సభ సాక్షిగా మాట ఇచ్చారని ఆ మాట నెరవేర్చేందుకు ఏడు నెలల్లోనే లక్షలాది రైతులకు రుణమాఫీ చేయడం చారిత్రాత్మక ఘటన అన్నారు. చరిత్రలో గొప్పగా లిఖించబడ్డ రోజు అని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సహచర మంత్రివర్గం, బ్యాంకర్లు అధికారుల సమన్వయంతో రుణమాఫీ చేయడం రాష్ట్ర అభివృద్ధికి శుభ సూచకమన్నారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు, రైతులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతువేదికలో రుణమాఫీ సంబరాలు

*బోనకల్, జులై 18, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని బోనకల్ రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్సు ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయం నుంచి రుణమాఫీ ప్రారంభ కార్యక్రమాన్ని మండల రైతులు గురువారం వీక్షించారు. ముఖ్యమంత్రి లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడి వారు తీసుకున్న రుణాల వివరాలు, వారికి ఉన్న వ్యవసాయ సాగుభూమి వివరాలు, కుటుంబ స్థితి గతులు అడిగి తెలుసుకున్నారు. మొదటి విడతగా లక్ష రూపాయల వరకు ఉన్న రుణాలు మాఫీ చేశారు. మండల వ్యాప్తంగా మొదటి విడతలో 3844 మంది రైతులు లబ్ది పొందారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు (మధిర) కొంగర వెంకటేశ్వరరావు, మండల వ్యవసాయ అధికారి సర్వసుద్ధి సరిత, జడ్పిటిసి మోదుగు సుధీర్‌బాబు, సహకార సంఘం చైర్మన్ (కలకోట), కర్నాటి టి.రామకోటేశ్వరరావు, వైస్ ఎంపిపి గుగులోత్ రమేష్, గాలి దుర్గారావు, పైడిపల్లి కిశోర్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారులు ఎర్రగుంట సాధన, దారగాని కళ్యాణి, మరీదు త్రివేణి, మురికిపూడి తేజ, బద్దల కార్తీక్, నాగినేని నాగసాయి, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు 140బ్యాగులు, నోట్‌పుస్తకాల పంపిణీ

*మధిరరూరల్, జూలై 18, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని చిలుకూరు ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ఆశజ్యోతి పౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం 140బ్యాగులు, నోట్‌పుస్తకాలను పౌండేషన్ డైరెక్టర్ గంటా నందకుమార్ పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రమీల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకుడు నిడమానూరి వంశీకృష్ణ మాట్లాడుతూ నీతులు చెప్పే లక్ష నాలుకల కన్నా సాయం చేసే ఒక్క చెయ్యి మిన్నా అని పేర్కొన్నారు. విద్యార్థులకు అవసరమైన బ్యాగులు, నోట్‌పుస్తకాలు అందించిన పౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి రామ్మోహన్‌రావు, ఉపాధ్యాయులు సుధాకర్, కళావతి, భూలక్ష్మి, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షులు పల్లెకంటి సువర్ణ, గ్రామపెద్దలు రావిరాల సత్యనారాయణ, వీరాంజనేయులు, పాముల కోటయ్య, చాపలమడుగు రాజారావు, మందా నాగేశ్వరరావు పాల్గొన్నారు.



## ప్రభుత్వాసుపత్రుల్లో 'సిబినాట్' పరిక్షలు

**-క్షయవ్యాధిపై అప్రమత్తంగా ఉండాలి**

*మధిర,జూలై18ప్రభాతవార్త*



ప్రభు త్వ ఆసుపత్రులు, పిహెచ్‌సి కేంద్రాలలో క్షయవ్యాధి నిర్ధారణకు సంబందించిన నాణ్యమైన సిబినాట్ పరిక్షలను ఉచితంగా చేయడం జరుగుతున్నదని లక్షణాలు ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి పృధ్వినాయక్, టిబి విబాగ పర్యవేక్షకుడు సందీప్ కోరారు. గురువారం మధిర పట్టణంలోని క్షయవ్యాధిబాదితులను పరిశీలించి వైద్యసేవలను అందించిన అనంతరం ఆయాప్రాంతాలలో సర్వేను నిర్వహించారు. వారానికి మించి దగ్గు,ఆకలిలేకపోవడం,బరువుతగ్గడం, సాయంత్రం వేళల్లో జ్వరం రావడం వంటి లక్షణాలు ఉంటే తక్షణమే పరిక్షలను చేయించుకునేందుకు ప్రభుత్వ ఆసుపత్రిరావాలని సూచించారు. వ్యాధినిర్ధారణ అయితే ప్రభుత్వం ద్వారానే ఉచితంగా మందులను అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం వైద్యశాఖ ద్వారా క్షయవ్యాధి నిర్మూలన కార్యక్రమం కింద చేపడుతున్న సేవలను వారు వివరించారు. వైద్యురాలు జాహ్నవి,ఎఎన్ఎం విజయకుమారి,హెచ్ఎ శ్రీను,ఆశా కార్యకర్తలు సమీప,ప్రశాంతి,రజిని తదితరులున్నారు.

## కోటేశ్వరరావుకు సిపిఐ నాయకుల పరామర్శ

*బోనకల్, జులై 18, ప్రభాతవార్త*



మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ మండల నాయకులు ప్రముఖులు పాసంగుల పాటి కోటేశ్వరరావును సిపిఐ నాయకులు గురువారం పరామర్శిం చారు. కోటేశ్వరరావు ద్విచక్రవాహనంపై నుంచి జారిపడి భుజానికి గాయమైంది. దీంతో ఖమ్మంలోని ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స చేయించారు. కోటేశ్వరరావును పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్, సిపిఐ నాయకులు బోళ్ల ప్రసాదరావు, ఐఎన్‌టియుసి నాయకులు యార్లగడ్డ కృష్ణయ్య ఉన్నారు.

# జిల్లా వ్యాప్తంగా రుణమాఫీపై రైతుల సంబరాలు

**దేశ చరిత్రలోనే చారిత్రాత్మక నిర్ణయం**

**సీఎం రేవంత్,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చిత్రపటాలకు పాలాభిషేకం**

**అన్ని రైతు వేదికల నుంచి లైవ్‌లో సీఎంతో మాట్లాడిన రైతులు**

**ఖమ్మం,ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:**
కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రాహుల్‌గాంధీ వరంగల్ డిక్లరేషన్‌లో చెప్పిన విధంగా రెండు లక్షల రైతు రుణమాఫీ చేయడంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రైతులు సంబరాలు జరుపుకున్నారు. గురువారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, నగర అధ్యక్షులు పిసిసి సభ్యులు మొహమ్మద్ జావేద్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అదే విధంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లోనూ, రైతువేదికలు ఉన్న అన్ని చోట్ల రైతులు రుణమాఫీ సంబరాలు పెద్ద ఎత్తున జరుపుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 31వేల కోట్ల రూపాయల రుణాలను ఏకకాలంలో రద్దుచేసి ఆయా రైతుల ఖాతాలో డబ్బులను గురువారం సాయంత్రం నాలుగు గంటలకు ముఖ్యమంత్రి జమచేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో దాదాపు 6వేల కోట్లకు పైగా రుణాలు మాఫీ అయినట్లు సమాచారం. ఉమ్మడి జిల్లాలోని పది అసెంబ్లీ సెగ్మెంట్లలో నియోజకవర్గాల వారీగా రైతుల రుణాలకు సంబంధించిన ఖాతాల సంఖ్యను, మొత్తం రుణాలు ఇచ్చిన డబ్బు వివరాలను ప్రభుత్వం తీసుకొని ఆయా ఖాతాలకు రుణమాఫీ సొమ్మును జమచేసింది. లక్ష రూపాయల లోపు రుణాలను గురువారం రద్దు చేసి సొమ్ము జమచేయగా, లక్షన్నర రూపాయల రుణాలను ఆగస్టు 15లోపు రద్దు చేస్తున్నట్లు ఆ సొమ్మును కూడా జమవేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. అదే విధంగా రెండు లక్షల రుణాలు కలిగిన రైతులకు సంబంధించిన సొమ్మును కూడా ఆగస్టు నెలలోనే జమ చేసి మొత్తం రైతులను రుణ విముక్తులను చేస్తామని ప్రకటించారు. ఈ రుణమాఫీ వల్ల ఒక ఖమ్మం జిల్లాలోనే 57,857 మంది రైతులకు లబ్ది చేకూరాల్సి ఉంది.

**రుణమాఫీ సంబరాల సందర్భంగా...**

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, జావెద్ మాట్లాడుతూ రైతు రుణమాఫీ దేశ చరిత్రలోనే చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. రాహుల్‌గాంధీ వరంగల్ డిక్లరేషన్‌లో ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ చేసి కాంగ్రెస్ ఇచ్చిన మాట నెరవేరుస్తుందని మరో మారు నిరూపించిందని తెలిపారు. 10 సంవత్సరాలు రాష్ట్రంలో అధికారం చెలాయించిన బీఆర్ఎస్ కనీసం లక్ష రూపాయల రుణమాఫీ చేయకుండా ధనికంగా ఉన్న రాష్ట్రాన్ని 7లక్షల కోట్ల రూపాయల అప్పులపాలు చేసిందని విమర్శించారు. అప్పుల్లో ఉన్నా కూడా ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ రైతు రుణమాఫీ చేయడం గొప్ప విషయం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే దేశ వ్యాప్తంగా 71కోట్ల రైతు రుణమాఫీ గతంలో చేసిన చరిత్ర ఉందని, అలాంటిది చిన్న రాష్ట్రం అయిన తెలంగాణలో 31వేల కోట్ల రూపాయల రైతు రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వమే చేసి చరిత్ర సృష్టించింది అన్నారు. ఈ సందర్భంగా రాహుల్‌గాంధీకి, సోనియాగాంధీకి, మల్లిఖార్జున్‌ఖర్గేకు డైనమిక్ లీడర్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డికి, ప్రజా ప్రతినిధులకు జిల్లా కాంగ్రెస్ కమిటి తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, జిల్లా మైనారిటి అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్‌హుస్సేన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మూడుముంతల గంగరాజుయాదవ్, తాళ్లూరి హనుమంతరావు, బెడద సత్యనారాయణ, ఎండి.వై.పాషా, గజ్జి సూర్యనారాయణ, బాణాల లక్ష్మణ్, ప్రతిభారెడ్డి, జ్యోతి, భవాని, పర్వత శ్రీను, బీరెడ్డి రమేష్,కిలారి అనిల్, ఏలూరి రవికుమార్, బోజెడ్ల సత్యనారాయణ, ముజాహిద్దిన్, వాసీమ్, అశ్వంత్,మునగాల కాంతారావు, భూక్య సురేష్‌నాయక్, బడేమియ, అమరనేని బాబురావు తదితర నాయకులు పాల్గొన్నారు.



## మహిళలు ఆర్థిక స్వావలంబనకు ముందుకు నడవాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్**

**సమీకృత వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్‌ను పరిశీలించిన కలెక్టర్**

**ఖమ్మం, జులై 18, ప్రభాతవార్త:**
మహిళలు ఆర్థిక స్వావలంబనకు ముందుకు నడవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. గురువారం కలెక్టర్, సమీకృత వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్‌ను సందర్శించి కూరగాయల వ్యాపారులతో సంభాషించారు. మార్కెట్‌లో వసతులు, సమస్యలు గురించి అడిగి తెలుసుకున్నారు. కూరగాయల వ్యాపారంలో లాభనష్టాల గురించి అడిగి తెలుసుకున్నారు. స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్నది అడిగి తెలుసుకున్నారు. స్వయం సహాయక సంఘాల సమావేశాల్లో ఆర్థికంగా అభివృద్ధికి చర్చ జరగాలన్నారు. గ్రామాల్లో ఏ తరహా వ్యాపారానికి డిమాండ్ ఉన్నది యోచన చేయాలన్నారు. గొర్రెలు, మేకల, గేదెల పెంపకం, బ్యూటీ పార్లర్, మీ సేవా కేంద్రాలు తదితర వాటి గురించి చర్చ చేయాలన్నారు. డిమాండ్‌ను బట్టి ఆయా వ్యాపారం చేయడానికి ప్రభుత్వం నుండి సహకారం లభిస్తుందన్నారు. గ్రామాల్లో పల్లె దవాఖానాల పరిస్థితి వైద్యులు అందుబాటులో ఉన్నది, గ్రామ కార్యదర్శి గ్రామానికి వస్తున్నది అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీం, స్థానిక కార్పొరేటర్ నరేందర్, మార్కెటింగ్ అధికారి శ్వేత,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు స్టేషన్‌ను తనిఖీ చేసిన కమిషనర్

**బోనకల్, జులై 18, ప్రభాతవార్త**




మాదక ద్రవ్యాల సరఫరా, వినియోగాన్ని సమూలంగా నిర్మూలించడానికి క్షేత్రస్థాయిలో ప్రత్యేక దృష్టి సారించాలని పోలీసు కమిషనర్ సునీల్ దత్ పోలీసు అధికారులను ఆదేశించారు. గురువారం బోనకల్ పోలీసు స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి రికార్డులు పరిశీలించారు. సెక్టార్ పోలీసు అధికారులతో మాట్లాడారు నేర ప్రవర్తన కలిగిన హిస్టరీ షీట్, రౌడీ షీట్లను తనిఖీ చేశారు. అనంతరం పోలీసు స్టేషన్‌కు వచ్చిన బాధిత ఫిర్యాదుదారులతో మాట్లాడారు. వారి సమస్యలను నేరుగా పరిశీలించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్ఐ మధుబాబును ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫిర్యాదులపై తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా కృషి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఖమ్మం కమిషనరేట్ పరిధిలో మాదక ద్రవ్యాల సరఫరా, వినియోగం నియంత్రణ, చట్టవ్యతిరేక కార్యకలాపాలపై నిఘా పెంచాలని, సరిహద్దు రాష్ట్రాటల నుంచి అక్రమ రవాణా నియంత్రించేందుకు రాత్రి గస్తీ, పోలీసు పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులు మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా విద్యాసంస్థలో యాంటి డ్రగ్స్ కమిటీల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని గ్రామాల్లో ర్యాలీలు,సదస్సులు నిర్వహించి మాదక ద్రవ్యాల వినియోగం వల్ల వచ్చే అనర్థాలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే కాకుండా కట్టుదిట్టమైన నిఘాతో అడ్డుకట్ట వేసేందుకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పోలీసు స్టేషన్ పరిధిలో ఏ తరహాలు నేరాలు ఎక్కువగా నమోదు అవుతున్నాయో వాటి నియంత్రణకు దృష్టి పెట్టాలన్నారు. కేసుల నమోదు విషయంలో తాత్సరం చేయవద్దన్నారు. అదేవిధంగా ప్రతి కేసులో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, తద్వారా బాధితులకు సరైన న్యాయం జరుగుతుందన్నారు. అదేవిధంగా సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజలను చైతన్య పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- అత్యవసరమైతే డయల్ 100కు ఫోన్ చేయాలి**

**- జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు**

**కొత్తగూడెం క్రైం, జులై 18 - ప్రభాతవార్త:**




ఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాల వల్ల జిల్లాలోని నదులు, వాగులు, వంకలు, చెరువులు పొంగి ఉధృతంగా ప్రవహిస్తూ రోడ్లపైకి నీరు చేరే అవకాశం ఉందని, కాలి నడకన, వాహనాలతో ప్రజలు రోడ్డు దాటే సమయంలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు అనాననరు. సెల్ఫీల కోసం ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాలకు వెళ్లి ప్రమాదాలకు గురి కావొద్దని తెలిపారు. జిల్లా పోలీస్ యంత్రాంగం ఇతర శాఖలతో కలిసి ఇపనపటికే వర్షాల కారణంగా ప్రమాదకరంగా మారుతున్న రహదారులు, చెరువులు, వాగులు, నదుల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. వరదల్లో చిక్కుకొని ఆపదలో ఉన్న వారిని రక్షించడానికి జిల్లా పోలీస్‌శాఖ తరపున 24/7 అందుబాటులో ఉండే విధంగా డీడీఆర్ఎఫ్ బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. వెంటనే డయల్ 100కి ఫోన్ చేసి సమాచారం అందించి పోలీసు సేవలను పొందాలని కోరారు. ప్రమాదాలు వాటిల్లకుండా పోలీసులు చేపటేనఉట చర్యలకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## జోరు వాన!

**తెగిన రాచన్నగూడెం-ముత్యాలంపాడు అప్రోచ్**

**నిలిచిన రాకపోకలు, స్తంభించిన జనజీవనం**

**లోతట్టు ప్రాంతాలు జలమయం**

**ములకలపల్లి, జూలై 18 ప్రభాతవార్త:**
బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో జోరువానలు కొనసాగుతున్నాయి. ములకలపల్లి మండల వ్యాప్తంగా గత రెండు రోజులుగా వర్షాలు పడుతున్న క్రమంలో పలు గ్రామాల్లో గల చెరువులకు భారీగా వరద నీరు చేరడంతో జలకళ సంతరించుకుంది. వాగులు వంకలు పొంగిపొర్లి ప్రవహిస్తున్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ఇదే క్రమంలో అధికారులు ప్రజలకు పలు జాగ్రత్తలు సూచిస్తున్నారు. విస్తారంగా వర్షాలు కురుస్తున్న క్రమంలో పంట పొలాలకు భారీగా వర్షపు నీరు చేరుకుంది. మండలంలోని రాచన్నగూడెం- ముత్యాలం పాడు గ్రామాల మధ్య గల తాత్కాలిక అప్రోచ్ వరద ప్రభావానికి కొట్టుకు



పోయింది. దీంతో రచ్చన్నపేట గ్రామానికి చెందిన కుంజా నీలమ్మ 11నెలల బాబు శ్రీహాన్ జ్వరంతో బాధపడగా అప్రోచ్ తెగిపోవడంతో ఇబ్బందులు పడ్డారు. అనంతరం కానిస్టే బుల్ తిరుపతి జ్వరంతో ఉన్న బాబుని వాగు దాటించారు. ముత్యాలం పాడు వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. కొబ్బ రిపాడు పాఠశాలకు వరద నీరు చేరుకో వడంతో పాఠశాల చెరువును తలపించింది. విషయం తెలుసుకున్న మండల విద్యాశాఖ అధికారి, కాంప్లెక్స్ హెచ్ఎంలు పంచా యతీ సిబ్బందితో పాఠశాలలో నిలిచిన నీటిని జెసిబితో కాలువ తీయించి బయ టకు తరలింపచేశారు. లోతట్టు ప్రాంతాలు జలమయం కాగా కొన్నిచోట్ల రోడ్లపై వర్షపు నీరు నిలిచింది. పలుచోట్ల అంతర్గతంగా గల మట్టిరోడ్లు బురదమయం కావడంతో ప్రజలు నడవలేని పరిస్థితి నెలకొంది.

## మాదక ద్రవ్యాలపై అందరూ అవగాహన కలిగి ఉండాలి

**- కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్**

**కొత్తగూడెం క్రైం, జూలై 18 - ప్రభాతవార్త:**
మాదక ద్రవ్యాలపై విద్యార్థి దశ నుంచే అవగాహన కలిగి ఉండాలని, వాటిని వినియోగిస్తే భవిష్యత్తు అంధకారం అవుతుందని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ అన్నారు. స్థానిక వన్‌టౌన్ పరిధిలోని ప్రియదర్శిని కాలేజీలో విద్యార్థులకు డ్రగ్స్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. మాదక ద్రవ్యాల వినియోగించినా, విక్రయించినా నేరమని అన్నారు. కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. మత్తుకు బానిసలైతే జీవితం చిత్తు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ కరుణాకర్, ఎస్సై విజయలక్ష్మీ, హెచ్ఎసీ కిన్నెర వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్లూరల్, ఖమ్మం రూరల్

# మాకు రాజకీయాలు అవసరం లేదు



## రైతు సంక్షేమమే ముఖ్యం

## రుణమాఫీ హామీని మా ప్రభుత్వం నిలబెట్టుకుంది

## విలేకరుల సమావేశంలో ఎంపీలు రేణుకాచౌదరి, రఘురాంరెడ్డి

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:**
మాకు రాజకీయాలు చేయనవసరం లేదని ప్రజా సంక్షేమమే ప్రధాన అజెండగా కాంగ్రెస్ పార్టీ ముందుకెళ్తోందని ఆ పార్టీ రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి స్పష్టం చేశారు. రాజ్యసభ సభ్యురాలిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి ఖమ్మం వచ్చిన రేణుకాచౌదరి ఆ పార్టీ శ్రేణులు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘన స్వాగతం పలికారు. తర్వాత పార్టీ ఆఫీస్‌లో జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ అధ్యక్షతన జరిగిన గురువారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఎంపీ రఘురాంరెడ్డితో కలిసి రేణుకాచౌదరి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ రైతు రుణమాఫీ చేస్తే, రాజకీయ సన్యాసం చేస్తానని ప్రకటించిన మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావుకు కాషాయ వస్త్రాలు పంపిస్తామని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 5నెలల్లోనే రుణమాఫీ కింద మొదటి విడతగా 6800కోట్లను రైతుల ఖాతాలో జమచేయనుందన్నారు. విడతల వారీగా ఆగస్టులోగా 2లక్షల రుణమాఫీ రైతుల ఖాతాలో ప్రభుత్వ జమ చేస్తోందన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రతి సంక్షేమ పథకాన్ని అమలుచేస్తూ వస్తున్నట్లు చెప్పారు. మాది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అన్నారు. పార్టీ ఫిరాయింపులు నేర్పిందే బీఆర్ఎస్ పార్టీ అని ఎంపీలు గుర్తు చేశారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు. పట్టా ఉన్నా లేకున్నా ప్రతి రైతుకు రుణమాఫీ అందుతోందని తెలిపారు. పట్టాలేని ప్రతి రైతుకు టైటిల్ అస్టాబ్లిస్ చేసి వారికి కూడా సీఎం రుణమాఫీ అందించేందుకు కసరత్తు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని లైబ్రరీ ఇటీవల శిథిలావస్థకు చేరి కూలిన బిల్డింగ్ స్థలంలోశాశ్వత భవనం నిర్మించేందుకు ప్రణాళిక చేస్తున్నట్లు చెప్పారు. లైబ్రరీలో సుమారు 4వందల మంది నిరుద్యోగ అభ్యర్దులు పోటీ పరీక్షలకు సిద్దమయ్యే విధంగా పుస్తకాలను అందుబాటులో ఉంచుతామన్నారు. ఎంపీల కింద వచ్చే ఎంపీ నిధులను జిల్లా అభివృద్ధికి ఖర్చు చేస్తామన్నారు. అనంతరం సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణలు మాట్లాడారు. రైతు రుణమాఫీ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ శ్రేణులు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి బాణసంచా కాల్చుతూ సంబరాలు జరిపారు.

# రాయల చంద్రశేఖర్ మృతి ప్రజా ఉద్యమాలకు తీరనిలోటు

## ఆయన ఆకాల మరణంపై మాజీ ఎంపీ నామ

**కార్పొరేషన్, జులై 18, ప్రభాతవార్త:**
సిపిఐ (ఎంఎల్‌మాస్‌లైన్ ) కేంద్ర కంట్రోల్ కమీషన్, కేంద్ర కమిటి సభ్యులు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, సీనియర్ నేత రాయల చంద్రశేఖర్ ఆకాల మరణం పట్ల మాజీ బీఆర్ఎస్ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు విచారం వ్యక్తం చేశారు. ప్రజా ఉద్యమాల కోసం అలుపెరగని పోరాటం చేసిన కమ్యూనిస్ట్‌గా రాయల చంద్రశేఖర్ చెరగని ముద్ర వేశారన్నారు. ఖమ్మం ఎస్ఆర్‌బిజిఎన్ఆర్ కాలేజీలో ఆయన విద్యార్ధి సంఘం ప్యానెల్‌లో జాయింట్ సెక్రటరీగా కూలీ సంఘం నాయకుడిగా, అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర అద్యక్షుడిగా పనిచేశారన్నారు. రైతులు, రైతు కూలీల సమస్యల పరిష్కారం కొరకు ఉద్యమ సంయుక్త కిసాన్ మోర్చా అలిండియా జనరల్ కౌన్సిల్ మెంబర్‌గా, తెలంగాణ రాష్ట్ర



కన్వీనర్‌గా పనిచేశారన్నారు. రైతులు, రైతు కూలీల సమస్యల పరిష్కారం కొరకు ఉద్యమ సంయుక్త కిసాన్ మోర్చా అలిండియా జనరల్ కౌన్సిల్ మెంబర్‌గా, తెలంగాణ రాష్ట్ర కన్వీనర్‌గా పనిచేశారన్నారు. రాయల అనేక సమస్యలు ఎదుర్కొన్నప్పటికి ప్రజల పక్షాన పోరాడారు అన్నారు. సిపిఐఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కంట్రోల్ కమీషన్ చైర్మన్ కేంద్ర కమిటి సభ్యులుగా చివరి వరకు తాను నమ్మిన సిద్దాంతాలకు అంకిత భావంతో పనిచేసిన నేత రాయల చంద్రశేఖర్ అని నామ పేర్కొన్నారు. రాయల చంద్రశేఖర్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆభగవంతున్ని ప్రార్థిస్తున్నానని వారి కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాడ సంతాపం, సానుభూతిని తెలిపారు.

# లక్ష్య సాధనకు పట్టుదలతో కృషి చేయాలి

## జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, జులై 18, ప్రభాతవార్త:**
లక్ష్య సాధనకు పట్టుదలతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. గురువారం కలెక్టర్ జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమౌతున్న యువతీ, యువకులతో సమస్యలు, సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఎప్పుడు శ్రమపై దృష్టిపెట్టాలని, ఖచ్చితంగా ఫలితం వస్తుందని తెలిపారు. సిలబస్‌ను అనుసరించాలని ఆయన అన్నారు. ఒకరినొకరు సహకరించుకోవాలని తమకు తెలిసిన విషయాలు ఒకరినొకరు పంచుకోవాలని ఆయన అన్నారు. ఇంటిని, చదువును బ్యాలన్స్ చేరుకోవాలన్నారు. నిరాశ, నిస్పృహాలకు లోనికావద్దని, ఆశావాహ దృక్పదంతో ముందుకు వెళ్లాలని అన్నారు. పరిస్థితులు లక్ష్యసాధనకు అడ్డంకులు కావని, అవకాశాలను విజయాలుగా మలచుకోవాలని అన్నారు. చదువుతో పాటు అరగంట ఆటలు, వ్యాయామానికి ఖచ్చితంగా కేటాయించాలన్నారు. మానసికంగా దృడంగా ఉండాలని, సమస్యలకు ఆందోళన చెందుకుండా పరిష్కారానికి యోచన చేయాలన్నారు. టాయిలెట్లు, త్రాగునీటి సమస్యతో పాటు ఇంకనూ కావాల్సిన సౌకర్యాల గురించి దృష్టికి తేవాలన్నారు. పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.

# రాయల చంద్రశేఖర్ మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు



## ఆయన ఆకాల మరణంపై మాజీ ఎంపీ నామ విచారం

**కార్పొరేషన్, జులై 18, ప్రభాతవార్త:**
సిపిఐ(ఎంఎల్‌మాస్‌లైన్) కేంద్ర కంట్రోల్ కమీషన్ చైర్మన్ కేంద్ర కమిటి సభ్యులు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సీనియర్ నేత రాయల చంద్రశేఖర్ ఆకాల మరణం పట్ల మాజీ బీఆర్ఎస్ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు విచారం వ్యక్తం చేశారు. ప్రజా ఉద్యమాల కోసం అలుపెరగని పోరాటం చేసిన కమ్యూనిస్ట్‌గా రాయల చంద్రశేఖర్ చెరగని ముద్ర వేశారన్నారు. ఖమ్మంఎస్ఆర్‌బిజిఎన్ కాలేజీలో ఆయన విద్యార్థి సంఘం ప్యానెల్‌లో జాయింట్ సెక్రటరీగా, కూలీ సంఘం నాయకుడిగా, అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేశారన్నారు. రైతులు, రైతు కూలీల సమస్యల పరిష్కారం కొరకు ఉద్యమ సంయుక్త కిసాన్ మోర్చా అలిండియా జనరల్ కౌన్సిల్ మెంబర్‌గా, తెలంగాణ రాష్ట్ర కన్వీనర్‌గా పనిచేశారన్నారు. రాయల అనేక సమస్యలు ఎదుర్కొన్నప్పటికి ప్రజల పక్షాన పోరాడారన్నారు. సిపిఐఎంఎల్‌మాస్‌లైన్ కేంద్ర కంట్రోల్ కమీషన్ చైర్మన్ కేంద్ర కమిటి సభ్యులుగా చివరి వరకు తాను నమ్మిన సిద్దాంతాలకు, అంకిత భావంతో పనిచేసిన నేత రాయల చంద్రశేఖర్ అని నామ పేర్కొన్నారు. రాయల చంద్రశేఖర్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నానని వారి కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాడ సంతాపం సానుభూతిని తెలిపారు.



# రైతువేదిక వద్ద పాలాభిషేకం

**కార్పొరేషన్, జులై 18, ప్రభాతవార్త:**
తెలంగాణ ప్రభుత్వం రైతు రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమం ప్రత్యేక ప్రసారంను గురువారం ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 15వ డివిజన్ అల్లిపురం కొత్తగూడెం రైతు వేదిక నందు నిర్వహించారు. అనంతరం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులందరికి రెండు లక్షల రుణమాఫీని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటాలకు ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్ రావూరి కరుణ, అల్లిపురం కొత్తగూడెం, దంసలాపురం, రుద్రమ్మకోట, పుట్టకోట, కొత్తూరు, పాకబండ, రైతులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి బి.కిషోర్‌బాబు, వ్యవసాయ విస్తరణ అధికారులు, బి.సాయి శిరిన్మాయ్, సిహెచ్.అనూషరాణి తదితరులు పాల్గొన్నారు.

# 58వ డివిజన్‌లో పర్యటించిన మేయర్

**కార్పొరేషన్, జులై 18, ప్రభాతవార్త:**



నగరంలో 58వ డివిజన్‌లో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య గురువారం కలిసి పర్యటించారు. 58వ డివిజన్, రాపర్తినగర్-2, విద్యానగర్, గాయత్రినగర్, బిసి కాలనీ ప్రాంతాల్లో పర్యటించి స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంలో రోడ్డు, డ్రైనేజ్ వ్యవస్థలేని కారణంగా నీరు నిల్వ ఉండి దోమలతో ఇబ్బందులు ఉన్నాయని, విద్యానగర్‌లో వర్షాకాలం రాకపోకలకు చాలా ఇబ్బందులకు గురవుతున్నామని, డ్రైనేజ్ సిసి రోడ్డు ఏర్పాటు చేయాలని మేయర్ విజ్ఞప్తి చేశారు. త్వరలోనే సమస్యలను పరిష్కరించాలని ఇంజనీర్ అధికారులను మేయర్ ఆదేశించారు. ఈ పర్యటనలో వారితో పాటు సహాయ కమీషనర్ సంపత్‌కుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శెట్టి రంగారావు, యస్ఐ షేక్‌బాబు, ఎన్విరాన్మెంట్ ఏ.ఇ.శ్రీనివాస్, డివిజన్ నాయకులు నల్లమల వేణు, సింహారెడ్డి, ఉపేందర్‌రెడ్డి, బిసి కాలనీ, సిపిఐ నాయకులు బోడ వీరన్న, పొట్ల వెంకట్, ఏ.ప్రభాకర్, ఎలమద్ది శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

# రైతువేదిక వద్ద భారీ ర్యాలీ

**ఖమ్మం రూరల్, జులై 18, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గురువారం రైతు రుణమాఫీ సందర్భంగా ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు గ్రామం నుండి పొన్నెకల్లు రైతు వేదిక వద్దకు రైతులు 30 ట్రాక్టర్‌లతో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యరసాని శివశంకర్‌రెడ్డి, కుమ్మరి అంబేద్కర్, నూతలపాటి వెంకటేశ్వర్లు, సోమనబోయిన సత్య నారాయణ, పిల్లికండ్ల శేఖర్, బూరుగడ్డ మోహన్‌రావు, కుక్కల అశోక్, సోమనబోయిన లింగయ్య, బారి విజయ్‌కుమార్, ఏటుకూరి భాస్కర్‌రావు, సంపసాని తిరుపయ్య, సకంబుడ్డి లింగయ్య జెసిబి, కుంచాల రవి పాల్గొన్నారు.




## జిల్లా మహిళ మోర్చ అధ్యక్షురాలిగా చిర్ర సరస్వతీ

మణుగూరు, ప్రభాతవార్త, జులై 18 :



జిల్లా హిందు వహిని సంఘటన్ మహిళ మోర్చ అధ్యక్షురాలిగా చిర్ర సరస్వతీ నియమితులయ్యారు. రాష్ట్ర అధ్యక్షురాలు మద్దూరు భార్గవరెడ్డి ఆమెకు నియామక పత్రం అందజేసినట్లు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనపై పూర్తి నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్షురాలిగా నిమించినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## అమ్మ బాట - అంగన్వాడీ బాట

మణుగూరు, ప్రభాతవార్త, జులై 18 :



మణుగూరు మండలం రామానుజవరం గ్రామంలో గురువారం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మ ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ర్యాలీ నిర్వహించి పిల్లల నమోదు సంఖ్యను పెంచే విధంగా గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ అశోక్, టీచర్స్ కౌసల్య, సరస్వతీ, కమల, వెంకటరమణ, సుజాత, ఏఎన్ఎం కనకదుర్గ, శ్రావణి, సునిత, హెచ్ఎం రజేందర్, అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఉద్యోగుల సేవలు స్ఫూర్తిదాయకం

### మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎం శ్యాంసుందర్

మణుగూరు, ప్రభాతవార్త, జులై 18 :



మణుగూరు ఏరియాలో సింగరేణి ఉద్యోగుల సామాజిక సేవలు స్ఫూర్తిదాయకం అని ఏరియా ఎస్వోటూ జీఎం శ్యాంసుందర్ అన్నారు. ఆయన గురువారం మండలంలోని సంతోష్‌నగర్ బాలవెలుగు(శ్రీవిద్యాభ్యాస పాఠశాల)లో నిర్వహించిన వితరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. నిరుపేద విద్యార్థులు చదువుకుంటున్న పాఠశాలకు నిత్యావసరాలు బియ్యం వంటి తదితర వస్తువులు అందజేయడం అభినందనీయమని అన్నారు. తొలుత మణుగూరు ఏరియా పీకే ఓసీ-2 ఆపరేటర్ ఎండీ అహ్మద్ కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో వితరణగా ఇచ్చిన రెండున్నర క్వింటాళ్ల బియ్యం ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సేవా సమితి సభ్యులు ఎస్వీ నాసర్ పాషా, ఆంగోతు మంగీలాల్, పాఠశాల నిర్వాహకులు బి.జగన్మోహన్‌రెడ్డి, సుహాసినీదేవి తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ వీడియోకాన్ఫిరెన్స్

మణుగూరు, ప్రభాతవార్త, జులై 18 :

మణుగూరు మండల గుట్టమల్లారం గ్రామంలోని రైతు వేదిక నందు రైతు రుణమాఫి నిధుల విడుదల కార్యక్రమంలో భాగంగా గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్వహించిన వీడియోకాన్ఫిరెన్స్‌లో రైతులు, సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు బ్యాంకుల అధికారులు, సొసైటీ అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండలం వ్యవసాయ శాఖ, బ్యాంకు, సొసైటీ అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## రాజ్‌భవన్ ముట్టడిలో టీబీజీకేఎస్ నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, జులై 18 :



తెలంగాణ బొగ్గు గనులను సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం రాజ్‌భవన్ ముట్టడి నిర్వహించారు. మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏరియా నాయకులు ముట్టడి కార్యక్రమంలో పాల్గొని నిరసన తెలిపారు. ఈ నిరసన ఆందోళనలో పాల్గొన్న వారిని అరెస్టు చేసి ఎస్ఆర్ నగర్ పోలీసు స్టేషన్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ, సమ్మయ్య, పవన్‌కుమార్, రాజయ్య, శ్రీనివాస్, కిరణ్, జాఫర్ హుస్సేన్, నరేష్, అవినాష్, కిరణ్ పాల్గొన్నారు.

## బస్సు షెల్టర్స్ ఏర్పాటు చేయాలి

### మణుగూరు పట్టణ సీపీఐ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్

మణుగూరు, ప్రభాతవార్త, జులై 18 :



మణుగూరు పట్టణంలో అంబేద్కర్ సెంటర్‌తో పాటు పలు ప్రాంతాల్లో బస్సు షెల్టర్స్ నిర్మాణం చేపట్టాలని సీపీఐ పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ అన్నారు. ఆయన గురువారం స్థానిక సీపీఐ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మండలంలో అత్యధిక జనాభ ఉన్న ప్రాంతంతోపాటు పినపాక నియోజకవర్గ కేంద్రం మణుగూరులో ప్రయాణికుల కోసం ప్రత్యేకంగా బస్సు షెల్టర్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. బస్సు షెల్టర్స్ లేక ప్రయాణికులు వర్షానికి తడుస్తూ ఎండకు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ప్రయాణికులు, విద్యార్థులకు అనుకూలంగా ప్రధాన కూడళ్లలో బస్సు షెల్టర్స్ ఏర్పాటు చేయాలని కోరారు. పట్టణంలో రోడ్డు విస్తరణలో భాగంగా బస్సు షల్టర్స్ తొలగించారని, ఆ తర్వాత కొత్తగా నిర్మాణాలు చేపట్టలేదన్నారు. ఈ సమావేశంలో సీపీఐ నాయకులు సొంది కుటుంబరావు, తోట రమేష్, ఎస్కే నాయుడు, రాజబాబు, సీతారాములు, దశరథం, ప్రసాద్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఐకేపీ పీవోఏలను ఉద్యోగ భద్రత కల్పించాలి

### పినపాక ఎమ్మెల్యే పాయంకు వినతి

మణుగూరు, ప్రభాతవార్త, జులై 18 : ఐకేపీ పీవోఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు గద్దల శ్రీనివాసరావు, సులోచన, రమేష్, వెంకటలక్ష్మీ, సుజాత, సమ్మక్క, కవిత, లత, ముత్తయ్య, స్వరూప, భవాని తదితరులు పాల్గొన్నారు.

**ఆశా వర్కర్లు ఆధ్వర్యంలో...**

మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును ఆశా వర్కర్లు కలిసి వినతి పత్రం అందజేశారు. ఆశా వర్కర్లకు రూ.18 వేలు ఫిక్స్‌డ్ వేతనం ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతమ్మ, నిర్మల, కిరణ్‌కుమారి, శిరీష, సావిత్రి, రాములమ్మ, సౌమ్య, జ్యోతి, నాగమణి, సుజాత, రాణి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



## సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలి

### యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

### కొత్త చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

### మణుగూరు డీఎస్పీ వి.రవీందర్‌రెడ్డి

మణుగూరు, ప్రభాతవార్త, జులై 18 :



సైబర్ నేరాల పట్ల విద్యార్థులు, యువత, ప్రజలు పూర్తి అవగాహన కలిగి ఉండాలని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మణుగూరు డీఎస్పీ వి.రవీందర్‌రెడ్డి అన్నారు. ఆయన గురువారం మణుగూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సైబర్ క్రైమ్, కొత్త చట్టాలు , డ్రగ్స్‌పై నిర్వహించి అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రజలు తమ వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దన్నారు. ఫోన్‌లలో ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసీలతోపాటు లోన్ యాప్‌ల పేరుతో అప్డేట్ చేయాలంటూ వచ్చే మేసేజ్‌లకు స్పందించవద్దన్నారు. ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కొత్త చట్టాలపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. ఇప్పటికే కొత్త క్రిమినల్ చట్టాలు అమలులోకి వచ్చాయన్నారు. కొత్త చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు యువత డ్రగ్స్ భారిన పడవద్దన్నారు. మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలన్నారు. మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే పరిణామాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు మేడ ప్రసాద్, రంజిత్, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## సింగారంలో హెల్త్ క్యాంప్

మణుగూరు, ప్రభాతవార్త, జులై 18 :



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని సమితి సింగారం, విప్పల సింగారం, చెరువు ముందు సింగారం, జంగాల గుంపుల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించారు. ఈ హెల్త్ క్యాంపుల్లో వైద్యులు గ్రామాల ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రాంప్రసాద్, ఉమేష్, వెంకటలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నలకు రుణమాఫీ పండుగ

### ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రజా ప్రభుత్వం

### పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

### మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు వద్ద రైతు రుణమాఫీ సంబురాలు

మణుగూరు, ప్రభాతవార్త, జులై 18 :



మణుగూరు మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు వద్ద గురువారం రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ ప్రకటనతోపాటు ఒక లక్ష రూపాయల వరకు రుణమాఫీ ప్రారంభించడంతో పెద్ద ఎత్తున తరలి వచ్చిన కాంగ్రెస్ శ్రేణులు సంబురాలు నిర్వహించారు. మండలంలోని రైతులు, కాంగ్రెస్ శ్రేణులు రుణమాఫీ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ టపాసులు కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. ప్రత్యేకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతోపాటు వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం చేసిన రైతు రుణమాఫీతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకుందన్నారు. ప్రజాపాలన అంటే ఇదే అని రైతన్నలకు రుణమాఫీ పండుగ అని అన్నారు. రుణమాఫీతో దేశానికి తెలంగాణ ఆదర్శమన్నారు. తొలివిడతగా లక్షలోపు రుణమాఫీకి శ్రీకారం చుట్టారని హర్షం వ్యక్తం చేశారు. ప్రతి గ్రామంలో రైతులు ఆనందంతో స్వీట్లు పంచుకుని సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రుల ఫ్లెక్సీలకు పాలాభిషేకం నిర్వహించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల్లో ఆనందం..కాంగ్రెస్‌తోనే సాధ్యం

**-రైతురుణ మాఫీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, కలెక్టర్**

**-రుణమాఫీతో సంబురాలు జరుపుకున్న రైతన్నలు**

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

రైతుల్లో ఆనందం..కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని దేశంలో ఎన్నడూ లేని విధంగా రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపిస్తుందని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. గురువారం రైతు రుణమాఫీ కార్యక్రమంలో బాగంగా ఇల్లెందు మండలంలోని సుదిమళ్ల పంచాయితీ రైతువేదిక వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా సుదిమళ్ల స్టేజీ నుంచి రైతు వేదిక ప్రాంగణం వరకు రైతు రుణమాఫీ కార్యక్రమంలో బాగంగా భారీ ర్యాలీని నిర్వహించారు. అనంతరం రైతువేదిక భవనంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో బాగంగా జిల్లా కలెక్టర్ జితిష్ వి పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ స్క్రీన్ ద్వారా సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని రైతులతో కలిసి విన్నారు. అనంతరం ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 2022వ సంవత్సరంలో వరంగల్‌లో నిర్వహించిన రైతుడిక్లరేషన్ సభలో రాహుల్‌గాంధీ ఇచ్చిన రూ.2లక్షల రుణమాఫీ హామీని నెరవేర్చారని ఇది దేశచరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రుణమాఫీతో రైతులందరూ హర్షం వ్యక్తం చేయడంతో పాటు సంబురాలను అంబురాన్నంటేలే నిర్వహించుకుంటున్నారని తెలిపారు. గత ప్రభుత్వం రైతుల పట్ల వ్యవహరించిన నిర్లక్ష్యం వల్లే రైతులు తగిన గుణపాఠం చెప్పి ఇంటికి సాగనంపారని ఇచ్చిన హామీలను తూచాతప్పకుండా అమలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు ఎనలేని విశ్వాసం పెరిగిందన్నారు. రూ.2లక్షల రుణమాఫీతో లక్షలాది మంది రైతులకు రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయంపై భరోసాను కల్పించిందన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో 5గ్యారెంటీలను అమలు చేస్తున్నామని రూ.2లక్షల రుణమాఫీతో దేశం మొత్తం తెలంగాణ రాష్ట్రం వైపు చూస్తుందని అన్నారు. దేశంలో ఏ ప్రభుత్వ, ప్రయివేటు రంగ సంస్థ ఏకకాలంలో ఒకే సారి రూ.31వేల కోట్ల రుణాలను మాఫీ చేయడం చారిత్రాత్మకం అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఈ రుణమాఫీ నిర్ణయంతో రైతుల్లో వ్యవసాయం చేయాలనే సంకల్పం మరింత పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం కాంగ్రెస్ శ్రేణులు స్థానిక కరెంట్ ఆఫీస్ సెంటర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి బాణాసంచా పేల్చుతూ సంబురాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీమల నాగరత్నమ్మ, మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, వ్యవసాయ అధికారులు, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.



# ఇల్లెందు ప్రాంతంలో తెదేపా బలంగా ఉంది

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

ఇల్లెందు ప్రాంతంలో తెదేపా పార్టీ బలంతా ఉందని ఈ ప్రాంతంలో నాయకులు పార్టీని వీడారే తప్ప కార్యకర్తలు వీడలేదని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి, పోలీట్‌బ్యూరో సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు, మహబూబాబాద్ పార్లమెంట్ స్థాయి అధ్యక్షుడు కొండపల్లి రామచంద్రరావు, ఖమ్మం పార్లమెంట్ అధ్యక్షుడు వాసిరెడ్డి రామనాథం అన్నారు. గురువారం తెదేపా పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న జెండాపండుగ కార్యక్రమాన్ని పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఇల్లెందు కో-ఆర్డినేటర్ ముద్రగడ వంశీ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సభలో వక్తలు మాట్లాడుతూ ఇల్లెందు ప్రాంతంలో గతంలో తెదేపా ఎమ్మెల్యే, ఛైర్మెన్ పదవులను కైవసం చేసుకున్న విషయాన్ని గుర్తు చేశారు. భవిష్యత్తులోనూ ఇల్లెందులో తెదేపా తన ప్రాభల్యాన్ని చూపించబోతుందని ముద్రగడ వంశీ సారథ్యంలో ఇల్లెందులో తెదేపా పూర్వవైభవం సంతరించుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. త్వరంలోనే తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించనున్నామని తెలంగాణలో తెదేపా పట్టుసాధించేందుకు ఏపీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. త్వరలోనే నూతన అధ్యక్షుడిని నియమించనున్నట్లు తెలిపారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించి జెండాను ఆవిష్కరించారు. అదే విధంగా పట్టణంలోని నూతన పార్టీ కార్యాలయాన్ని సైతం నాయకులు అట్టహాసంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఇంఛార్జీ కొండబాల కరుణాకర్, అశ్వారావుపేట నియోజకవర్గ ఇంఛార్జీ కాట్రం స్వామిదొర, పినపాక నియోజకవర్గ నాయకులు వాటం నారాయణ, లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మలేంపాటి అప్పారావు, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చాందావత్ రమేశ్‌బాబు, బయ్యారం అధ్యక్షుడు కోటేశ్వర్‌రావు, కారు నర్సన్న, శ్యాతివారి, కోమినేని సత కామేపల్లి మండల నాయకులు ముల్కలపల్లి నాగేశ్వర్‌రావు, సత్యనారాయణ, పుచ్చకాయల సత్యనా రాయణ, దాసరి గోపాలకృష్ణ, కొబ్బరి శీవస్, హైమద్, కడారి నటరాజ్, జానీ, వాసం విజయ, జ్యోతి పెంట్యాల శ్రీను, పిడమర్తి రమేశ్, కమలాకర్, రాంబాబు, కత్తి సత్యం పోలూరు రామారావు, నవీన్, తదితరులు పాల్గొన్నారు






# ఎన్నికల హామీలు అమలు చేయాలి...

**ముదిరాజ్ సమస్యలపై తహశీల్దార్‌కు వినతి**

కారేపల్లి, జూలై 18, ప్రభాతవార్త :

రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల సందర్భంగా ముదిరాజులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ రాష్ట్రం ముదిరాజ్‌ల మహాసభ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు రావుల హన్మంతరావు గురువారం పేర్కొన్నారు. మండల కేంద్రమైన సింగరేణి గ్రామంలోని పెద్దమ్మతల్లి దేవాలయంలో ముదిరాజుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటులో ముదిరాజుల పాత్ర సైతం కీలకంగా ఉందన్నారు. ముదిరాజుల భవిష్యత్తు ఉన్నతంగా ఉండాలంటే ప్రతి ఒక్కరికి విద్య తప్పనిసరిగా ఉండాలన్నారు. నైపుణ్యం ఉన్నా సరైన రిజర్వేషన్ల లేమితో తీవ్రమైన అన్యాయం జరుగుతుందన్నారు. ప్రస్తుతం బీసీడీగా రిజర్వేషన్ కల్పిస్తున్న ప్రభుత్వం ఎన్నికల హామీలలో ప్రకటించిన విధంగా బీసీఏలో ముదిరాజులను చేర్చాలని, తద్వారా ఆర్థికంగా సాధ్యమవుతుందన్నారు. కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షనీయమని త్వరితగతిన కార్పొరేషన్‌కు రూ. వెయ్యి కోట్ల నిధిని కేటాయించి ఆ మొత్తాన్ని ముదిరాజుల అభివృద్ధి కోసం ఖర్చు చేసేందుకు ప్రణాళికలు చేపట్టాలన్నారు. ముదిరాజుల జీవన భృతి అయిన చెరువులు, కంఉటలు పై పూర్తి స్థాయిలో హక్కులు కల్పించే విధంగా చట్టం చేయాలన్నారు. మత్స్యకారులు అభివృద్ధికి వివిధ పథకాలు చేపట్టి 75శాతం సబ్సిడీతో అవసరమైన పరికరాలన్నీ అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ సహకార సంఘం చీప్ ప్రమోటర్ మామిడి వెంకటేశ్వర్లు, తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు ప్రతనపు రామనాథం, నార్ల మాల్సూర్, ప్రధాన కార్యదర్శి గాదె రాంబాబు, జిల్లా కార్యదర్శి నార్ల శేషయ్య, మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు తురక నారాయణ, టౌన్ అధ్యక్షులు తురక రాంబాబు, మత్స్యశాఖ అధ్యక్ష కార్యదర్శులు తురక సాంబయ్య, చింతల సంపత్‌కుమార్, ముదిరాజ్ నాయకులు గంగరబోయిన యాదగిరి , తురక రవి, తురక కోటయ్య, అక్కుల నాగరాజు, బోళ్ళ కొమరయ్య, గొడుగు శ్రీను, పేర్ని వెంకటేశ్వర్లు, పెద్దమ్మ మల్లేష్, పందుల శంకర్, తదితరులు పాల్గొన్నారు.




# రైతు వేదిక వద్ద రుణమాఫీ సంబురాలు

**రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దు... : నేతలు**

**హెల్ప్ డెస్క్‌ను సద్వినియోగం చేసుకోండి....**

**మండల వ్యవసాయాధికారి**

కారేపల్లి, జూలై 18, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతుల రుణమాఫీకి సంబంధించి బుధవారం సచివాలయంలో నిర్వహించిన సమావేశానికి అనుగుణంగా సింగరేణి మండలం రొట్టేమాకిరేవు రైతు వేదిక వద్ద రుణమాఫీ సంబురాలను అధికారులు రైతుల సమక్షంలో నిర్వహించారు. ముఖ్యమంత్రి ప్రసంగం అనంతరం రైతు వేదికకు హాజరైన నేతలు ఎంపీటీసీ ఇమ్మడి రమాదేవి, సొసైటీ ఛైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, మండల కాంగ్రెష్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాస్, పడాల మంజుల, ఇమ్మడి తిరుపతిరావులు మాట్లాడుతూ.... రైతులకు ఇబ్బందులు కలగకుండా రుణమాఫీ పై వ్యవసాయ అదికారులు, బ్యాంకు సిబ్బందిలు అవగాహన కల్పించారన్నారు. ఏవైనా సమస్యలు తలెత్తిన సమన్వయం పాటించి వాటిని పరిష్కరించే దిశలో ఉండాలని సూచించారు. రైతుకు న్యాయం చేసేది ఒక్క కాంగ్రెస్‌తోనే సాధ్యమని అన్నారు. సోనియా గాంధీ సారథ్యంలో ఏర్పడిన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతాంగం అండగా ఉండాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన ప్రభుత్వం కొలువుదీరిన అతికొద్ది రోజుల్లోనే ఇచ్చిన మాటకు కట్టుబడి మన రాష్ట్ర రైతులకు ఎన్నికల ముందు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ మే 6, 2022 వరంగల్ రైతు డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు అందజేస్తున్నట్లు తెలిపారు. ఏకకాలంలో రూ. 2లక్షల రుణమాఫీ అమలు చేయడం మన దేశంలోనే ఏ రాష్ట్ర ప్రభుత్వం, చివరకు కేంద్ర ప్రభుత్వం కూడా చేయని గొప్ప సాహసం అన్నారు. బీఆర్ఎస్ పరిపాలించిన దశాబ్ద కాలంలో శతాబ్దపు దోపిడీ జరిగింది. ఆర్థిక వ్యవస్థ చిన్నా భిన్నం అయిపోయింది. ఆర్థిక ఇబ్బందులను పంటి బిగువున ఓర్చుకొని రైతులకు ఇచ్చే సొమ్ము మనకు భారం కాదు. ఎంత బరువైన భరిద్దామని మన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర క్యాబినేట్ రైతులను రుణ విముక్తులను చేయటానికి నిశ్చయించిందన్నారు. దాదాపు 47లక్షల మంది రైతులకు మేలు చేసే రుణమాఫీకి, కట్ ఆఫ్ డేట్ డిసెంబర్ 12, 2028 నుంచి డిసెంబర్ 9, 2023 వరకు ఈ 5ఏళ్ళలో రైతులు తీసుకున్న రూ. 2లక్షల రుణాలు మాఫీ అవుతాయన్నారు. మండల వ్యవసాయ అదికారి ఉమామహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.... రైతులు ఏలాంటి ఆందోళన చెందవద్దని బ్యాంకులు వ్యవసాయ అదికారుల దగ్గర హెల్ప డెస్క్‌లు ఏర్పాటు చేశామని ఏవైనా సందేహాలు ఉంటే వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సంత చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, మాజీ రైతుబంధు మండల కన్వీనర్ గుగులోత్ శ్రీనునాయక్, నాయకులు రామ్మూర్తి నాయక్, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు మేదరి ప్రతాప్, గోపాల్ నాయక్, తాజుద్దీన్, సొసైటీ డైరెక్టర్ హీరోలాల్, భీముడు నాయక్, మల్లెల నాగేశ్వరరావు, కో ఆప్షన్ సభ్యులు అనీఫ్ తదితరులు పాల్గొన్నారు.





# రుణమాఫీ పై హర్షం వ్యక్తం చేసిన రైతులు

## రుణమాఫీ పై హర్షం వ్యక్తం చేసిన రైతులు

### 7వేల కోట్లు బ్యాంకులలో జమ

### మరో 30 కోట్ల రుణమాఫీలకు సన్నద్ధం

*దమ్మపేట రూరల్ ,జూలై 18 (ప్రభాతవార్త) :*

ఇచ్చిన మాటను నెరవేర్చుకునే కాంగ్రెస్ ప్రభుత్వం మరొక్కసారి తన సాహసాన్ని రుజువుచేసుకుంది. రైతులకు ఆగష్టు లోగా రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ 2024 పథకానికి గురువారం శ్రీకారం చుట్టడం పట్ల స్థానికంగా ఉన్న అశ్వారావుపేట యువ రైతు నాయకులు కాకా రమేష్, సీనియర్ రైతులు యరగొర్ల రాధాకృష్ణ, రావు గంగాధర రావు, కోటగిరి సత్యంబాబు, చామర్తి గోపిశాస్త్రి , పగడాల రాంబాబు లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో అష్టకష్టాల మధ్యన దాదాపుగా దశాబ్ద కాలం పాటు అధికారంలో లేని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ లో ఎలాగైనా అధికారం చేజిక్కిచ్చుకోవాలనే ఉద్దేశ్యంతో రైతులకు ఇచ్చిన రైతురుణ మాఫీ హామీని నెరవేర్చుకునే సందర్భంలో పలువురు నాయకులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు మండలంలోని గండుగుల పల్లి రైతువేదికలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ తెలంగాణలో అధికారం చేపట్టిన 7 నెలల కాలంలోనే ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారంటీ హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందన్నారు. గత పాలకులు ఈ రాష్ట్రంలో అప్పులు కుప్పలు చేసినప్పటికీ వాటినన్నింటిని అధిగమించి రైతులకు రుణమాఫీ పథకాన్ని వర్తింపజేయడం సామాన్య విషయం కాదన్నారు. ఇదే క్రమంలో అనర్హులైన వారి నుండి కూడా రైతుబంధు, రుణమాఫీల వంటి వాటిని రికవరీ చేయడం కూడా హర్షించదగిన విషయం మన్నారు.ఇప్పటికే ఒకే సారి లక్ష రూపాయలు, ఈనెలా ఖరులోగా లక్షా యాభైవేల రుణాలు, వచ్చే ఆగష్టు నాటికి పూర్తిగా రెండు లక్షల రుణమాఫీ చేయడం కాంగ్రెస్ లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ప్రతి పక్షాలను ప్రశ్నించకుండా ఇచ్చిన హామీలను నెరవేర్చకలిగే ప్రభుత్వం ఏదైనా ఉంటే అది కాంగ్రెస్ ఒక్కటే అన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క, స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.






## మృతుల కుటుంభానికి ఎమ్మెల్యే పరామర్శ

*దమ్మపేట,ఏజెన్సీ,జూలై,18,(ప్రభాతవార్త) ;*

మండల పరిధిలోని జమేధార్ బంజర్ గ్రామనికి చెందిన అన్నదమ్ములిద్దరు బుర్ర చందు (15) సిద్దు (13) గురువారం పిడుగుపాటుకు గురై మృతి చెందారు.విషయాన్ని తెలుసుకున్న అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మృతులనివాసానికి వెళ్ళి మృతదేహాలకు పూల మాలవేసి నివాళులు అర్పించారు.కుటుంబ సభ్యులను ఓదార్చారు. పరామర్శించిన వారిలో మండల నాయకులు కె.వి.సత్యన్నారాయణ తదితరులు ఉన్నారు.

## వర్షాభావ హెచ్చరికలు జారీ చేసిన తహశీల్దార్

*దమ్మపేట రూరల్ ,జూలై 18 (ప్రభాతవార్త) :*

మండలంలో వరుసగా కురుస్తున్న అకాల వర్షాల పట్ల ప్రజలు మరో మూడురోజుల పాటు అప్రమత్తంగా ఉండాలని మండల తహశీల్దార్ సి.హెచ్.నరేష్ మొదటి హెచ్చరికలు జారీ చేశారు. గురువారం విస్తారంగా కురిసిన వర్షాలకు మండలంలో ప్రమాదాలు చోటు చేసుకున్న క్రమంలో తహశీల్దార్ మండల ప్రజలనుద్దేశించి ప్రకటన విడుదల చేశారు. ముందుగా నిండిన చెరువులను, పొంగుతున్న వాగులను, పర్యవేక్షించారు. పట్టణంలో



ప్రధానంగా ఉన్న గాయత్రీనగర్ సమీపంలో రోడ్డు పైకి వరద నీరు రావడాన్ని గమనించి తక్షణ సహాయక చర్యలు ప్రారంభించారు. రోడ్డుపై పోటెత్తిన వరద ప్రవాహాన్ని తొలగించడానికి మండల అధికారులు ఎంపిడీవో రవీంద్రరెడ్డి, ఎంపివో రామారావు, పంచాయితీ కార్యదర్శులు సురేష్,ప్రవీణ్ లను అప్రమత్తం చేసి తక్షణ చర్యగా జెసిబితో వరద నీటిని మళ్ళించారు. అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ జమేదారు బంజరలో జరిగిన పిడుగు పాటు ప్రమాదానికి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాబోవు మూడు రోజుల పాటు గ్రామస్తులు చెరువులు, వాగులు ,కుంటలు వంటి జలాశయాల వద్దకు వెళ్ళరాదని ప్రకటించారు. చేపల వేటగాళ్ళు అప్రమత్తతో ఉండాలని మూడు రోజులు ఎక్కడికీ వెళ్ళకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు. ముఖ్యంగా ఇండ్ల వద్ద ఉండే విద్యార్థులు ప్రవాహాల వద్దకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అదే విధంగా విద్యుత్ పరికరాలను , సక్రమంగా ఉపయోగించాలని కోరారు. రోడ్ల వెంబడి గానీ లేదా వ్యవసాయ ప్రదేశాలలో గానీ ఎత్తైన చెట్ల క్రిందకు వెళ్ల వద్దని, శిధిలావస్థలో ఉన్న భవన నిర్మాణాల వద్ద ఉండరాదని తగు జాగ్రత్తలు తీసుకోవాలని సురక్షితంగా ఉండాలని ఆకాంక్షించారు.

## ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలి

*దమ్మపేట, జూలై 18 (ప్రభాతవార్త):*

ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం గండుగులపల్లి వద్ద జరిగిన కార్యక్రమంలో



అర్జున్ మాట్లాడారు. ఆశాలకు సమ్మె కాలపు హామీలను అమలు చేసి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రూ.18వేలు ఫిక్సిడ్ వేతనం ఇవ్వాలని, ఇన్సూరెన్స్ రూ.50లక్షలు ఇవ్వాలని, మట్టిఖర్చులకు రూ.50వేలు ఇవ్వాలని, పిఎఫ్, ఇఎస్ఐ, ప్రమాదభీమా, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, ఆశాలకు నష్టం కలిగించే పరీక్షా విధానం రద్దు చేయాలని కోరారు. కా క్యాంప్ కార్యాలయం ఎవరూ లేక పోవడంతో వినతిపత్రాన్ని ఆఫీస్ గోడకు అంటించారు. ఈ కార్యక్రమంలో సునీత, శారద, శ్రీలత, భాగ్యమ్మ, విజయ, శుభద్ర, ముత్తమ్మ, సుజాత, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

*దమ్మపేట, జూలై 18 (ప్రభాతవార్త):*

మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో గురువారం జరిగిన రైతురుణమాఫీ సంబరాల్లో అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ పాల్గొన్నారు. గండుగులపల్లి రైతువేదికలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా వీడియో కాన్ఫరెన్స్ వర్చువల్ విధానంలో రైతులతో కలిసి రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జారె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేస్తానని ఇచ్చిన మాట ప్రకారం 11.50లక్షల కుటుంబాలకు మొదటగా రూ.1లక్ష వరకూ ఉన్న రైతు రుణాలను రూ.7వేల కోట్లకు పైగా ముఖ్యమంత్రి మాఫీ చేసి రైతుల ఖాతాల్లో జమ చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## పెద్దవాగు పరిస్థితిపై మంత్రి తుమ్మల ఆరా

### అధికారులకు సూచనలు

*దమ్మపేట, జూలై 18 (ప్రభాతవార్త):*

జిల్లాలోని అశ్వారావుపేట మండలంలోని పెదవాగు ప్రాజెక్టు వరద ప్రవాహంపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆరా తీశారు. వరద ఉధృతంగా ప్రాజెక్టుకు రావడంతో జిల్లా కలెక్టర్, ఎస్పీలతో మాట్లాడి ప్రాజెక్టుకు సంబంధించి పలు సూచనలు చేశారు. వరద ప్రవాహం ఎక్కువగా ఉండటంతో లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని తుమ్మల అధికారులను ఆదేశించారు. అవసరమైతే ఎపి అధికారులతోనూ మాట్లాడి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా చూడాలని మంత్రి తుమ్మల కోరారు.

## ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపిన తుమ్మల

*దమ్మపేట, జూలై 18 (ప్రభాతవార్త):*

రైతు రుణమాఫీకి నిధులు విడుదల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనశాఖ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ ప్రక్రియను ప్రారంభించిందని తాను వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఈ కార్యక్రమం జరగడం చాలా ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్‌లో తన వ్యవసాయ శాఖను దేశానికే రోల్ మోడల్‌గా ఉండే విధంగా తాను పనిచేస్తానని తుమ్మల తెలిపారు. ఈ రైతు రుణమాఫీకి సంబంధించి కఠోర శ్రమ చేసిన అధికారులను తుమ్మల అభినందించారు.



## ప్రమాదకరంగా పేరంటాల చెరువు

### భారీగా చేరుకున్న వరద

### పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా

*దమ్మపేట, జూలై 18 (ప్రభాతవార్త):*

అనుకున్నదంతా అయింది. మండల కేంద్రం దమ్మపేటలోని శివాలయం సమీపంలో గల పేరంటాల చెరువుకు భారీగా వరద నీరు చేరుకుంది. గతంలో మీచౌంగ్ తుఫాన్‌తో పేరంటాల చెరువకు గండి పడటం తద్వారా వరద ఉధృతికి రోడ్లుకొట్టుకుపోయి ప్రమాదకరంగా మారాయి. ఈ విషయంపై ప్రభాతవార్తలో అనేక మార్లు ముందస్తు హెచ్చరికలు చేస్తూ చెరువు కట్ట మరమ్మత్తులు, రోడ్ల మరమ్మత్తులపై కథనాలు ప్రచురించిన నేపధ్యంలో అధికారులు నామమాత్రంగా మరమ్మత్తులు చేసి చేతులు దులుపుకున్నారు. ఈ విషయంపై కూడా ప్రభాతవార్తలో నామమాత్రపు పనుల తీరుపై ఎండకడుతూ ప్రభాతవార్తలో ప్రచురించినప్పటికి అధికారులు నిర్లక్ష్యం చేశారు. ప్రస్తుతం గురువారం తెల్లవారుజామునుండి కురుస్తున్న వర్షానికి భారీగా వరద నీరు పేరంటాల చెరువుకు చేరుకోవడంతో ప్రమాదకరంగా వరద నీరు ప్రవహిస్తుంది. చెరువుకు గండి మరమ్మత్తులు చేపట్టక పోవడంతో వరద నీరు ఉధృతంగా రోడ్డుపక్క నుండి ప్రవహిస్తుంది. దీంతో ఎప్పుడు ఏమి జరుగుతుందో అర్థం కాని పరిస్థితి. కాగా అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పేరంటాలచెరువు ఆయకట్టు ప్రాంతాన్ని పరిశీలించారు. మరమ్మత్తుల విషయంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఇరిగేషన్ అధికారులు కూడా పరిస్థితి పరిశీలించారు.





# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుంది

## ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్



వైరా,జులై18,ప్రభాతవార్త:

వైరా మండలం ఖానాపురం గ్రామంలోని రైతువేదికలో రైతులు రైతు రుణమాఫి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సందేశాన్ని ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ రైతులు వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన రెండు లక్షల రూపాయల రుణమాఫిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమలు చేసి చూపించారని అన్నారు. సోనియాగాంధి, రాహుల్‌గాంది, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని అన్నారు. రాష్ట్రంలో ఉన్న రైతులు, పేదలు ఆనందంగా ఉండేందుకు సంక్షేమ పథకాలు అమలు చేశారని అన్నారు. గ్యారంటీ పథకాలను ఆరు నెలల్లో అమలు చేసిన ఘనత కాంగ్రేస్ ప్రభుత్వానిదే అన్నారు. వైరా నియోజకవర్గవ్యాప్తంగా రూ.100కోట్లపై చిలుకు రైతులకు రుణమాఫి వర్తించిందని అన్నారు. ఈ సందర్భంగా రైతులు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ జిల్లా నాయకులు శీలం వెంకటనర్సి రెడ్డి, రాంపూడి రోశయ్య, మండల కాంగ్రేస్ నాయకులు మచ్చా బుజ్జి, జిల్లా మైనార్టీ సంఘం ఉపాధ్యక్షులు షేక్ రఫీ, మౌలాలి, ఆళ్ళపర్తి హరినాధ్, పమ్మి అశోక్, బోళ్ళ గంగారావు, ఫణితి శ్రీను, చప్పిడి వెంకటేశ్వర్లు, బిడికె.రత్నం, మట్టూరి కృష్ణారావు, గన్నవరం ఎంపిటిసి, కిసాన్ ఖేత్ మండల కన్వీనర్ చింతనిప్పు మాధవరావు, సౌజన్య,యన్నం వెంకటకోటారెడ్డి, గుత్తా రామారావు, వ్యవసాయ శాఖ అధికారులు కరుణ, పవన్‌కుమార్, రైతు సంఘం నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# అడుగడుగునా అపాయం..

## రైతన్న జర భద్రం

- చిత్తడి కాలం..పాములతో పైలం
- ప్రకృతి వైపరీత్యాలు,విద్యుత్‌తో పొంచిఉన్న ప్రమాదాలు
- ఏమరపాటుగా ఉంటే ప్రాణాలకే ప్రమాదం
- వ్యవసాయ పనుల్లో జాగ్రత్తలు తీసుకోవాలి

కరకగూడెం,ప్రభాతవార్త:



పంటను కాపాడు కునేందేకు రైతులు ఎంతలా శ్రమిస్తారో ప్రత్యేకించి చెప్పక్కర్లేదు.జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురియడంతో వ్యవసాయ క్షేత్రాల్లో రైతులు వ్యవసాయ పనులు ఊపందుకున్నాయి.పొలం పనుల్లో రైతులు,వ్యవసాయ కూలీలు బిజీ బిజీగా మారారు.వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన రైతులకు,వ్యవసాయ కూలీలకు అనుకోకుండా సంభవించే ప్రకృతి వైపరీత్యాలు,పంటపొలాల్లో ఉండే విద్యుత్ మరమ్మత్తు పనుల, మందుల పిచికారీ పనులతో ఒక్కోసారీ ప్రమాదాలకు గురిఅవుతుంటారు.నిత్యం వ్యవసాయ క్షేత్రాల్లోనే ఉంటూ పంటల దిగుబడి పెంచుకోవడం కోసం పొంచి ఉన్న ప్రమదాలను అదిగమించడం రైతులకు పరీక్షకాలం లాంటిది.ఎప్పుడు ఏం జరుగుతుందో ఊహించలేని పరిస్థితి. పిడుగుపాటు,విద్యుత్ విపత్తులు,విషపురుగుల సంచారం,మందుల పిచికారీ వంటి సమయాల్లో రైతన్నలు ప్రమాదాల భారీన పడటం,చిన్న చిన్న కారణాలతో ప్రాణాలు కొల్పోయిన స ంఘటనలు అనేకం ఉన్నాయి.అయితే జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ప్రమాదాలకు గురి కాకుండా చూసుకోవచ్చు



### విద్యుత్ ప్రమాదాలు..

వర్షాకాలంలో వ్యవసాయ పొలాల్లో ఉన్న కరెంట్ మోటర్లో వర్షపు నీరు చేరి సమస్యలు వస్తుంటాయి.వీటిని సరి చేసేందుకు రైతులు తగు జాగ్రత్తలు పాటించకుండా మోటర్లను ముటు ్టకోవడం వల్ల విద్యుత్ ప్రమాదానిక గురయ్యే అవకాశం ఉంది.మోటారు బోర్డుల్లో స్టార్టర్లు,వర్షానికి తడవకుండా ప్లాస్టిక్ డబ్బాలు అమర్చుకోవాలి.మోటార్లను అన్,ఆఫ్ చేసే సమయంలో చేతులకు తడి లేకుండా చూసుకోవాలి.వీలైతే గ్లౌస్‌లు వాడాలి.రైతులు ఎప్పుడూ వెంట టెస్టర్ కాళ్లకు చెప్పులు ఉంచుకుంటే మంచిది. వ్యవసాయ పనులు చేస్తున్న క్రమంలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు వస్తే వెంటనే రైతులు చెట్ల క్రిందకు వెళ్లి తలదాచుకుంటారు. ఇలాంటి సమయంలో చెట్లపై పిడుగులు పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురుస్తున్నప్పుడు ఎట్టి పరిస్థితుల్లోను చెట్ల కిందకు వెళ్లోద్దు.విద్యుత్ ప్రసరి ంచే వస్తువులు,విద్యుత్ తీగలకు దూరంగా ఉండాలి.వర్షంలో తడవకుండా ఉండేందుకు ప్లాస్టిక్ దుస్తులు,రెయిన్ కోట్‌లు వాడాలి.అనంతరం సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలి..

### విషపూరిత జీవుల పట్ల నిర్లక్ష్యం తగదు.

ప్రస్తుతం విషపూరిత జీవులు విరివిగా పంట పొలాల్లో సంచరిస్తుంటాయి.ముఖ్యంగా పాములు,ఎలుకలను,కప్పలను తినేందుకు బయటకు తిరుగుతూ,చెట్ల పొదల్లో ఉంటాయి.అలాంటి సమయంలో అప్రమత్తంగా ఉంటూ ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు నిర్లక్ష్యం వహించకూడదు.ముఖ్యంగా పాము కాటేస్తే ఒంటిపై రెండు లేదా నాలుగు కామా ఆకారపు గుర్తులు పడతాయి.అరగంటలోపూ విషం ఒళ్లంతా పాకి నాడి వ్యవస్థపై ప్రభావం చూపిస్తుంది.కండ్లు మూతలు పడటం,చేతులు కాళ్లకు తాత్కాలికంగా పక్షవాతం రావడం,మాట ఆగిపోవడం,నాలుకకు రుచి తెలియక పోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.రక్త పింజర కరిచిన భాగం ఉబ్బి తీవ్రంగా నొప్పి కలిగిస్తుంది.అరగంటలో నోట్లోనుంచి,చెవుల్లోంచి రక్తశ్రావం జరుగుతోంది.పాము కాటు వేసిన భాగాన్ని ఎక్కువగా కదిలించరాదు.ఆ భాగాన్ని బట్టతో లేదా టవల్‌తో గట్టిగా కట్టాలి ఇలా చేయడం వల్ల విషం శరీరంలోకి వ్యాపించదు.కట్టును పది నిమిషాలకు ఒకసారి వదిలి మళ్లీ కడుతూ ఉండాలి. పాముకాటు వేసిన చోట కొత్త బ్లేడుతో ప్లస్ గుర్తు మాదిరి ఒక సెంటీమీటర్ లోపలి వరకుకోయాలి.కాసేపటికి విషంతో కూడిన రక్తం దానంతట అదే బైయటకు పోతుంది.సాద్యమైనంత తొందరగా ఆసుపత్రికి తీసుకెళితే వైద్యుల వద్ద స్నేక్ వినమ్ తీసుకుంటే ప్రాణాపాయం ఉండదు.రాత్రి వేళల్లో పొలం వద్దకు వెళ్లే రైతులు టార్చిలైట ్, చేతి కర్రవెంట తీసుకెళ్లాలి.శబ్ధం చేస్తూ నడవాలి



### మందుల పిచికారీ సమయంలో

పంట పొలాల్లో మందులు పిచికారీ చేసే సమయాల్లో రైతులు జాగ్రత్తలు పాటించక పోవడం వల్ల తరచూ ప్రమాదాల బారీన పడుతుంటారు.ఎరువులు ,క్రిమి సంహారక మందులు పిచికారీ చేసేటప్పుడు అజాగ్రత్తగా ఉండడం వల్ల రైతులు అస్వస్థతకు గురై ప్రాణాలకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. పురుగుల మందు పిచికారీ చేసేటప్పుడు చేతులకు గ్లౌస్‌లు,కాళ్లకు రబ్బర్‌బూట్లు, ముక్కుకు గుడ్డలను ధరించాలి.పిచికారీ మందులను గ్లౌస్‌లు వేసుకున్న చేతితో లేదా కర్రతో కలుపుకోవాలి. పురుగు మందులు,ఎరువుల మందులు పిచికారీ చల్లడం అయిపోయిన వెంటనే చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి.ఇంటికి వెళ్లగానే స్నానం చేసిన తరువాతే భోజనం చేయాలి.పురుగు మందులు,ఎరువుల డబ్బాలు వాటిని వెంటనే సర్ఫ్‌నీటితో శుభ్రం చేసుకోవాలి..




# సాయి మందిరంలో దత్త హోమం

వైరా,జులై18,ప్రభాతవార్త:



సాయిబాబా మందిరంలో గురుపౌర్ణమి వేడుకల్లో భాగంగా 8వ రోజున సకల ఆటంకాలు నివారణ కోసం చందనాభిషేకం దత్తహోమం నిర్వహించారు. ఆషాడ శుద్ధ ద్వాదశి ఉదయం 6గంటల నుండి బాబా వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు భక్తులచే నిర్వహించారు. శ్రీషిరిడి సాయి మాలధారణ భక్తులచే మాతలచే పట్టణంలో దీప జ్యోతులతో నగర సంకీర్తన నిర్వహించారు. దత్తహోమం కార్యక్రమంలో గజ్జల కృష్ణమూర్తి, మణెమ్మ గుంటి రవి, పద్మ, మాదినేని దుర్గాప్రసాద్, సునీత, శ్రీమన్నారాయణ, నాగుబండి రామారావు, రంగా సింహాద్రి, ఝాన్సి దంపతులు నూకల అన్నపూర్ణ, రంగా వాసవి, రాయల రోజా, మాజేటి నాగ సంధ్య,మిట్టపల్లి నర్సి ంహారావు తదితరులు హోమ కార్యక్రమాల్లో పాల్గొని నిర్వహించారు. గురుపౌర్ణమి వేడకల్లో గత 8 రోజులుగా తాడాకొండాల ఆదిత్య, అనంతరామశర్మ, రంగుభట్ల ప్రసాద్‌శర్మ, ఆశిష్ పాండే మందిర కమిటీ చైర్మన్ పొడపాటి నాగేశ్వరరావు, కోశాధికారి లగడపాటి బోసు, నల్లమోతు వెంకటేశ్వరరావు, చిట్యాల పుల్లయ్య ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

# ఎంపిలను సన్మానించిన కట్ల రంగారావు

వైరా,జులై18,ప్రభాతవార్త:



ఖమ్మం ఎంపి రామసహాయం రఘురాంరెడ్డి, రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరిని టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు ఘనంగా సన్మానించారు. ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో ఖమ్మం పార్లమెంటు అభ్యర్ధిగా గెలుపొందిన రామసహాయం రఘురాంరెడ్డి అదేవిధంగా రాజ్యసభ సభ్యురాలుగా రేణుకాచౌదరి ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా ఖమ్మంలో కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కట్ల రంగారావు సన్మానించిన అనంతరం మాట్లాడుతూ ఖమ్మం జిల్లా అభివృద్ధిలో ఇద్దరు ఎంపిలు కీలకపాత్ర పోషించాలని ఆకాంక్షించారు. జిల్లాను అభివృద్ధి పధంలో నడపాలని, నిజమైన కార్యకర్తలకు పార్టీ అండదండలతో ఆదుకోవాలని అన్నారు. ఈ రోజు రైతులకు మొదట విడత రుణమాఫి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అభినందనలు తెలియజేశారు. ఎంపిలను సన్మానించిన వారిలో కాంగ్రేస్ పార్టీ నాయకులు కట్ల సంతోష్, కట్ల నాగరాజు, పఠాన్ సల్మాన్‌ఖాన్ తదితరులు ఉన్నారు.

# విద్యుదాఘాతంతో యువకుడు మృతి

కరకగూడెం,ప్రభాతవార్త:

విద్యుదాఘాతంతో యువకుడు మృతిచెందిన సంఘటన కరకగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది.మండలంలోని అనంతారం పంచాయతీ కొత్తూరు గ్రామానికి చెందిన ఇర్ప సాకేత్ (17) పద్మాపురం పంచాయతీలోని మెగిలితోగు గ్రామానికి చెందిన ఓ రైతు వ్యవసాయ మోటర్ రిపేరు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై అక్కడే క్రిందపడిపోయాడు అతన్ని హుటాహుటిన కరకగూడెం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.పరీక్షించిన వైద్యసిబ్బంది సాకేత్ అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు.కుటుంబ సబ్యుల ఫిర్యాదు మేరుకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ ఏ రాజేందర్ తెలిపారు..

# ఆనందోత్సవాలతో ఘనంగా రైతులు సంబరాలు

*నేలకొండపల్లి, జూలై 18 ప్రభాతవార్త:*
రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతు రుణమాఫీని అమలు చేయడంతో గురువారం సాయంత్రం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో నేలకొండపల్లి లోని రైతువేదిక నందు రైతులు ఆనందోత్సవాలతో ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. రైతు రుణమాఫీ-2024, నిధుల విడుదల కార్యక్రమాన్ని హైదరాబాద్ నుంచి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంత్రివర్గ సహచరులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌కు నేలకొండపల్లి మండలం లోని వివిధ గ్రామాల రైతులు, కాంగ్రెస్ నాయకులు స్దానిక వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణ లోని రైతు వేదికకు తరలి వచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల





నాగేశ్వరరావు, రోడ్డు, భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు రైతు రుణమాఫీ పథకం వలన రైతాంగానికి కల్గిన ప్రయోజనాలను వివరిస్తూ ప్రసంగించారు. అలాగే, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో పలువురు రైతులు చేసిన ప్రసంగాలను వీడియో కాన్ఫరెన్స్ ఇక్కడి రైతు వేదికకు హాజరైన రైతులు శ్రద్ధగా తిలకించారు. నేలకొండపల్లి మండలంలో మొదటి విడతగా 4,262 మంది రైతులకు రుణమాఫీలో భాగంగా రైతుల ఖాతాలలో నగదు జమ చేయబడిందని నేలకొండపల్లి మండల వ్యవసాయ అధికారిణి దేశబోయిన అరుణకుమారి తెలిపారు. ఈ రుణమాఫీ వలన తమకు ఎంతో మేలు జరుగుతుందని రైతులు సంతోషంతో హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, ఎంపిడివో యం .యర్రయ్య, ఎంపివో శివ, మండల వ్యవసాయ అధికారిణి, దేశబోయిన అరుణకుమారి, విద్యుత్ ఏఈ కే.రామారావు, నేలకొండపల్లి-1 ఎంపిటిసి మెంబర్ బొడ్డు బొందయ్య, కొరట్లగూడెం ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి, బోదులబండ ఎంపిటిసి మెంబర్ కట్టెకోల సుధాకర్, డాల్డా చైర్మన్ కొర్లకుంట నాగేశ్వరరావు, స్దానిక మాజీ ఉపసర్పంచ్ లక్కం ఏడుకొండలు, కొత్తకొత్తూరు మాజీ సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, మండల కాంగ్రెస్ నాయకులు శాఖమూరి రమేష్, వెన్నపూసల సీతారాములు, వంగవీటినాగేశ్వరరావు, వజ్జ శ్రీనివాసరావు, వేగినాటి లక్ష్మీనర్స య్య, గుండా బ్రహ్మం, జెర్రిపోతుల సత్యనారాయణ, ఆరెకట్ల గురవయ్య, ఇస్లావత్ బాలాజీ, మీసా నాగేశ్వరరావు, షేక్.ఖాజామియా, బోయిన వేణు, గోళ్ళ శ్రీనివాసరావు, వడ్డె జగన్, గుడిబోయిన వెంకటేశ్వర్లు, కడియాల నరేష్, గుండు మహేష్, మోర మల్లయ్య, ఆర్.బాబురెడ్డి, ఏఇవోలు దుర్గాభవాని, బి.శిరీష, శశిరేఖ, అరవింద్, ఉదయ్‌కిరణ్, రామకృష్ణ, వెంకటేష్, అవినాష్, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.




## నేడు కొమ్మినేపల్లి రైతు వేదికలో రుణమాఫీ సంబురాలు

*రూ.లక్ష లోపు రుణాలు మాఫీ ప్రారంభం*

కామేపల్లి, జూలై 18 ప్రభాతవార్త: కామేపల్లి మండలం కొమ్మినేపల్లి రైతు వేదికలో శుక్రవారం ఉదయం 10 గంటలకు రైతు రుణమాఫీ సంబురాలను రైతుల భాగస్వామ్యంతో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఏవో బి.తారాదేవి,స్ధానిక ఏఈవో షేక్ మున్నీ గురువారం తెలిపారు.రుణమాఫీ డబ్బులు విడుదలైన సందర్భంగా లబ్ధిదారులతో సంబురాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సంబురాల్లో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించనున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో అభ్యుదయ రైతులు, బ్యాంకు ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు,అధికారులు, ఉద్యోగులు, రైతులు, రైతు ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## ముదిరాజ్‌ల సమస్యలను పరిష్కరించాలి

### బీసీఏ జాబితాలో చేర్చి ఆదుకోవాలి

*కామేపల్లి, జూలై 18 ప్రభాతవార్త:*



అనాధికాలం నుండి వెనుకబడి ఉన్న ముదిరాజ్ కులస్తులను బీసీడీ నుంచి బీసీఏగా మార్చాలని ముదిరాజ్‌ల సంఘం జిల్లా అధ్యక్షులు రావుల హనుమంతరావు, ప్రధాన కార్యదర్శి గాదె రాంబాబు,జిల్లా కార్యదర్శి నార్ల శేషయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ముదిరాజ్‌ల న్యాయమైన సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రమైన కామేపల్లిలో భారీ ప్రదర్శన,తాహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.అనంతరం తహశీల్దార్ సిహెచ్ సుధాకర్‌కు మెమోరాండంను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు.గత పాలక ప్రభుత్వాలకు తమ సమస్యలను పరిష్కరించాలని అనేక సార్లు విన్నవించిన పట్టించుకున్న పాపానా పోలేదని అన్నారు.ఇప్పటికైనా ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తమ సమస్యలను బీసీ కమిషన్ ద్వారా పరిష్కరించాలని కోరారు్ జిల్లా మత్స్య పారిశ్రామిక చీఫ్ ప్రమోటర్ వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు మల్సూర్,ప్రతానపు రామనాథం, మండల నాయకులు గంట కోటయ్య, సాంబ, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, సాంబ,మధ్యాహ్నపు రమేష్,పండగ కోటి పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ బాధ్యతగా చేపట్టాలి

### -మధుకాన్ షుగర్ ఇండస్ట్రీస్ ఎండి నామా కృష్ణయ్య వెల్లడి

*నేలకొండపల్లి, జూలై 18 ప్రభాతవార్త:*
ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణను బాధ్యతగా చేపట్టాలని మధుకాన్ షుగర్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ ఎండి నామ కృష్ణయ్య వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్స వం కార్యక్రమంలో భాగంగా గురువారం అమ్మగూడెం గ్రామం వద్ద గల మధుకాన్ షుగర్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ ఆవరణ నందు ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా నామా కృష్ణయ్య మాట్లాడుతూ మానవాళికి ఎక్కువగా మేలు చేసే నిమ్మ, మర్రి, మారేడు, ఉసిరి, మామిడి, వెలగ, వేప, చింత చెట్లను అధికంగా నాటాలని ఆయన చెప్పారు. ఈ చెట్లు ఎక్కువగా కార్బన్‌డయాక్సైడ్ తీసుకుని అధికంగా ఆక్సిజన్‌ను అందిస్తాయని,



దీని వలన మానవాళికి ఎంతో మేలు జరుగుతుందని ఆయన చెప్పారు. ఈకార్యక్రమంలో జిల్లా పరిశ్రమల జీఎం అజయ్‌కుమార్, అసిస్టెంట్ కమీషనర్ రవీందర్‌రావు, ఫ్యాక్టరీ అసిస్టెంట్ వైస్ ప్రసిడెంట్ కోటయ్య, ఫ్యాక్టరీ అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## మాధకద్రవ్యాలను వినియోగాన్ని అరికట్టాలి

### -ఎస్సై తోట నాగరాజు వెల్లడి

*నేలకొండపల్లి, జూలై 18 ప్రభాతవార్త:*
మాధకద్రవ్యాల సరఫరాను, వినియోగాన్ని అరికట్టాలని నేలకొండపల్లి ఎస్సై తోట నాగరాజు వెల్లడించారు. గురువారం నేలకొండపల్లి పోలీసు స్టేషన్ ఆవరణ నందు మాధకద్రవ్యాల వలన కలిగే అనర్ధాలను, నష్టాలను ఆయన ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, ప్రజలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## కామేపల్లి సొసైటీ చైర్మన్‌గా పుచ్చకాయల వీరభద్రం ఏకగ్రీవంగా ఎన్నిక

### అభినందించిన కాంగ్రెస్ పార్టీ శేణులు, ప్రజా ప్రతినిధులు
### సొసైటీ సమగ్ర అభివృద్ధికి కృషేస్తా...

*కామేపల్లి, జూలై 18 ప్రభాతవార్త:*
కామేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) చైర్మన్‌గా తాళ్ళగూడెం గ్రామానికి చెందిన పుచ్చకాయల వీరభద్రం ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు.గురువారం సొసైటీ కార్యాలయంలో ఎన్నికల అధికారి సందీప్ కుమార్ చైర్మన్ ఎన్నికకు నోటిఫికేషన్ జారీ చేశారు.ఈ సొసైటీలో ఉన్న డైరెక్టర్‌లలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పుచ్చకాయల వీరభద్రం ఒక్కరే చైర్మన్ పదవికి నామినేషన్ దాఖలు చేశారు.సమయం అయిపోయే వరకు ఏ ఒక్కరు కూడా నామినేషన్ దాఖలు చేయకపోవడంతో వీరభద్రం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి సందీప్ కుమార్ ప్రకటించారు.అనంతరం చైర్మన్‌గా ఎన్నికైన వీరభద్రం మాట్లాడుతూ.... రైతులకు అందుబాటులో ఉండి వారికి సేవ చేసే అవకాశం కలిగినందుకు ఆనందంగా ఉందన్నారు.రైతులకు సకాలంలో ఎరువులు,విత్తనాలు అందుబాటులో ఉంచుతానని, పంట రుణాలు సకాలంలో ఇవ్వడానికి ప్రయత్నిస్తానని తెలిపారు.చైర్మెన్‌గా ఎన్నికైన వీరభద్రంను టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏపూరి మహేందర్ కుమార్,షేక్ ఫత్తే మహ్మద్‌లు కప్పి సత్కరించారు.ప ుష్పగుచ్ఛం అందించి శుభాకా ంక్షలు తెలిపారు.ఈ కార్యక్రంమలో సొసైటీ సీఈవో గాదె నాగయ్య, ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ,



మద్దినేని నర్సింహారావు, బానోత్ నర్సింహా నాయక్, దేవెండ్ల రామకృష్ణ, చల్లా మల్లయ్య, బావ్‌సింగ్, జక్కంపూడి వెంకటేశ్వర్లు,దొడ్ల వేణు, శీలం పుల్లయ్య, నల్లమోతు రామకృష్ణ, ప్రసాద్, నల్లమోతు రవి, నల్లమోతు రంగా, ఏపూరి మల్లికార్జున్, రాయల లక్ష్మయ్య, యలమద్ది నర్సింహారావు, అజ్మీర రాందాస్ నాయక్, కొర్ర రాములు, కనకపూడి వీరస్వామి, గుండ పిన్ని వెంకటరమణ, నల్లమోతు వెంకటనర్సయ్య, డి.వెంకటనరసమ్మ, దేవేండ్ల యాదగిరి, బట్టు నాను,సత్యం తదితరులు పాల్గొన్నారు.

# రైతులలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం

## నియోజకవర్గ వ్యాప్తంగా రైతు వేధికల్లో రైతుల సంబరాలు

### సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన రైతులు

*సత్తుపల్లి, జూలై 18, ప్రభాతవార్త:*

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాల్లో ఒక్కటైన రైతు రుణ మాఫీని రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు లక్ష రూపాయల వరకు రైతులకు రుణ మాఫీ చేసినందుకు గాను సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్‌ల పిలుపు మేరకు గురువారం రైతు వేధికల్లో పండుగ వాతావరణంలో రైతులు సంబరాలు జరుపుకున్నారు. ఎన్నికల ముందు వరంగల్ బహిరంగ సభలో ఏఐసిసి మాజీ అధ్యక్షులు, పార్లమెంట్ సభ్యులు రాహుల్‌గాంధీ ప్రకటించిన రైతు డిక్లరేషన్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకునేందుకు గురువారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హైదరాబాదులోని తన కార్యాలయంలో బటన్ నొక్కి నేరుగా రైతుల ఖాతాల్లోకి జమయ్యే విధంగా ఏర్పాటు చేశారు. అనంతరం రైతు వేధికల్లో ఏర్పాటు చేసిన వీడియోకాన్ఫెరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొద్ది సేపు సందేశమిచ్చారు. ఎన్నికల ముందు తాను రాష్ట్ర ప్రజలకు రూ. 2 లక్షలు రుణ మాఫీ చేస్తానని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడం జరిగిందని ఆనాడు ఏఐసిసి నాయకులు రాహుల్‌గాంధీ ఇచ్చిన వాగ్దానం నెరవేర్చినందుకు గాను నేడు రైతులు సంతోషంగా ఉన్నారని, తొలి సారిగా రూ. 1 లక్ష మాఫీ చేశామని, ఆగస్టు 15వ తేదీ లోగా మరో రూ.1 లక్ష చొప్పున మొత్తం రూ. 2 లక్షలు రైతు రుణమాఫీ చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి సందేశమిచ్చారు. అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు రూ. 2 లక్షలు రుణ మాఫీకి రాహుల్‌గాంధీ డిక్లరేషన్ ప్రకారం చేయడంతో యావత్ రైతాంగం కూడా ఆనందోత్స వాల మధ్య ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఓ పండుగ వాతవరణంగా జరుపుకున్నారని, ఈ నెలఖారులో ఏసిసి నేత రాహుల్‌గాంధీతో రాష్ట్రంలో భారీ ఎత్తున రైతన్నలతో బహిరంగ సభ నిర్వహించ తలపెట్టినట్లు తన వీడియో సందేశంలో వివరించారు.

**సీఎం రేవంత్ రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే :**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాన్ని నేడు రైతులకు తొలి విడతగా రూ. 1 లక్ష నేరుగా వారి ఖాతాల్లో జమయ్యే విధంగా సీఎం రేవంత్‌రెడ్డి బటన్‌నొక్కి జమ చేసిన సందర్భంగా ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్‌ల ఆధ్వర్యంలో గురువారం సత్తుపల్లి మండలంలోని కొత్తూరు



రైతు వేధికలో రైతులతో కలిసి ముఖ్యమంత్రి చిత్ర పటానికి పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు. అదే విధంగా ఈ రోజు సత్తుపల్లిలో నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున రైతులతో ట్రాక్టర్లు, వాహనాలతో ర్యాలీ నిర్వహించ తలపెట్టినప్పటికీ ఉదయం నుండి సాయంత్రం వరకు భారీ వర్షం కారణంగా ర్యాలీ కార్యక్రమాన్ని వాయిదా వేసి ప్రతి మండలంలోని రైతు వేధికల వద్ద రైతులు సంబరాలు జరుపుకోవాలని ఎమ్మెల్యే పిలుపు నివ్వడంతో వేంసూరు పెనుబల్లి, తల్లాడ, కల్లూరులోని కొర్లమండ రైతు వేధికల వద్ద రైతులు పెద్ద ఎత్తున పాల్గొని సీఎం రేవంత్ రేవంత్ రెడ్డి ఫ్లెక్సీపి పాలాభిషేకాలు చేసి రైతులు సంబరాలు జరుపుకున్నారు. తల్లాడ, కొత్తూరు రైతు వేధిల వద్ద జరిగిన కార్యక్రమాలకు ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ హాజరై రైతుల సంబరాల్లో పాల్గొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రూ. 1లక్ష రుణ మాఫీ నిధులను రైతుల ఖాతాల్లో వేసిన రాష్ట్ర ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలకు ఎమ్మెల్యే డా.మట్టా రాఘమయి దయానంద్ కృతజ్ఞతలు తెలిపారు. రుణ మాఫీ సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా 16 వేల మంఇ రైతులు లబ్ధి పొందారరని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివ వేణు, కాంగ్రెస్ నాయకులు దొడ్డా శ్రీనివాసరావు, చల్లగుళ్ల నర్సింహారావు, భీమిరెడ్డి సుబ్బారెడ్డి, కొత్తగూడెం ఏరియా ఐఎన్‌టియుసి జనరల్ సెక్రటరీ నరుకుళ్ల అప్పారావు, ఉడతనేని అప్పారావు, కొలపేని ధనుంజయ్,పింగలి శామ్యూల్, ఎండి. కమల్‌పాషా, మందపాటి పద్మవతి జ్యోతి, ఏవో శ్రీనివాసరావు, ఏఈవోలు, రైతులు, అధికారులు, అనధికారులు పాల్గొన్నారు

## ఉప ముఖ్యమంత్రి భట్టిని కలిసిన మువ్వా

*సత్తుపల్లి, జూలై 18, ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్ధికశాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కను రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్‌గా నిమితులైన మువ్వా విజయ్‌బాబు గురువారం మర్యాదపూర్వకంగా ఆయనను కలిశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసినందుకుగాను మువ్వా విజయ్‌బాబుకు రాష్ట్ర నీటిపారుదల కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వడం జరిగింది. ఈనెల 21వ తేదీన పథవీ బాధ్యతలు చేపడుతున్న సందర్భంగా కార్యక్రమానికి రావాల్సిందిగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను ఆహ్వానించడానికి మువ్వా విజయ్‌బాబును వెళ్లడం జరిగింది.

## వర్షానికి కూలిన ఇల్లు

### ప్రభుత్వం ఆదుకోవాలలి బాధితుల వినతి

*సత్తుపల్లి, జూలై 18, ప్రభాతవార్త:*



సత్తుపల్లి మండల వ్యాప్తంగా రాత్రి కురిసిన వర్షానికి మండల పరిధిలోని కిష్టారం గ్రామంలో ఓ నిరుపేద కుటుంబానికి ఎం. రాములు ఇల్లు చెందిన ఇల్లు కూలిపోయిన సంఘటన గురువారం జరిగింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం కిష్టార హరిజనవాడలో గత 20 క్రితం నిర్మించ కొని నివాసవ ఋంటుఋన్నామని, సింగరేణి బాంబ్ బ్లాస్టింగ్ మూలంగా ఇంటి గోడలు బీటలు వారిఆ స్లాబ్ పెచ్చికలూడి గత రెండేళ్ల నుండి ఇబ్బందులు పడుతున్నామని బాధితుడు రావ ఋలు ఆవేధన వ్యక్తం చేశాడు. బాంబ్ బ్లాస్టింగ్ వల్ల ఏ సమయంలో ఇల్లు కూలిపోతాయోననే భయాందోళనతో బిక్కు బిక్కుమంటూ నివసిస్తున్నామని, గోడలు పగిలిపోయి గత రెండేళ్ల నుండి ఇబ్బందులు పడుతున్నామని, మా బాధలు సింగరేణి అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని, రాత్రి కురిసిన వర్షానికి ఇల్లు కూలిపోవడంతో తాము నిరాశ్రయు లమయ్యామని మమ్ములను ప్రభుత్వం ఆదుకోవాలని రాములు కోరాడు.

## విద్యార్థుల ఆరోగ్యమేదేశ సౌభాగ్యం

*మధిరరూరల్, జూలై 18, ప్రభాతవార్త:*

విద్యార్థుల ఆరోగ్యమే దేశ సౌభాగ్యమని మాటూరుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వీరబాబు సూచించారు. గురువారం మండల పరిధిలోని కృష్ణాపురం మహాత్మాగాంధీ జ్యోతిరావుపూలే బాలుర రెసిడెన్షియల్ హైస్కూల్, జూనియర్ కళాశాల నందు ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. విద్యార్థులకు చేతుల శుభ్రత, శారీరక శుభ్రత, పరిసరాల పరిశుభ్రత, జ్వరాలు తదితర వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ల సుష్మ, రేగండ్ల శ్రావణి, వైద్య సిబ్బంది భాస్కర్‌రావు, శాంతకుమారి, ప్రవల్లిక పాల్గొన్నారు.




## ఓసీల్లోకి చేరిన వర్షపునీరు

## జేవీఆర్, కిష్టారం ఓసీల్లో 30వేల టన్నుల బొగ్గుకు అంతరాయం

### నలిచిపోయిన I లక్షా 20 వేల క్యూబెక్ మీటర్ల మట్టి

*సత్తుపల్లి, జూలై 18, ప్రభాతవార్త:*



సత్తుపల్లి మండలంలో రాత్రి నుండి గురువారం తెల్లవారు జాము నుండి కురుస్తున్న ఎడతెరపి లేని వర్షం ప్రభావం జలగం వెంగళరావు, కిష్టారం ఓపెన్ కాస్టు గనులలో బొగ్గు మరియు మట్టితీత (ఓబి)లకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సత్తుపల్లిలో 30 మి.మీటర్ల వర్షపాతం నమోదు కావడంతో జేవీఆర్, కిష్టారం ఓపన్ కాస్టు గనుల్లో 30 వేల టన్నుల బొగ్గు ,లక్షా 20 వేల క్యూబిక్ మీటర్ల మట్టి వెలికితీతకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పై ఓసీల్లోకి వర్షపునీరు అధికంగా చేరడంతో రోజువారి తీయాల్సిన బొగ్గుకు మరియు మట్టికి తీవ్ర అంతరాయం ఏర్పడింది.దీంతో వాహనాలు ఎక్కడిక్కడే నలిచిపోయాయి. వర్షపునీరును ఓసీల్లోనుండి పైపులద్వారా వెలికి తీసేందుకు సింగరేణి అధికారులు నిమగ్నమయ్యారు.

## ఇద్దరు ఎంపిలను కలిసిన ఎమ్మెల్యే మట్టా



*సత్తుపల్లి, జూలై 18, ప్రభాతవార్త:*

రాజ్యసభ సభ్యురాలు, కాంగ్రెస్ ఫైర్ బ్రాండ్ గారపాటి రేణుకా చౌదరి, ఖమ్మంపార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డిలను సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ గురువారం ఖమ్మంలో కలిశారు. నియోజకవర్గంలోని పలు సమస్యలపై ఇద్దరు ఎంపిలకు వివరించి నియోజకవర్గ అభి వృద్ధికి సహాయ, సహకారాలు అందించాలని ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి కోరడం జరిగింది. అనంతరం ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజ్మిల్‌ఖాన్‌నుఎంపిలు రఘురామరెడ్డి, రేణుకా రౌచదరిని ఆమె కలిశారు. నియెజకవర్గంలోని పలు పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి కలెక్టర్‌కు ఎమ్మెల్యే రాఘమయి వివరించారు .వీరితో పాటు అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పై ఎంపిలను కలిసి నియోజవకర్గ సమస్యలను వారి దృష్కిటి తీసుకెళ్లడం జరిగింది.

# అర్హులందరికీ రుణమాఫీ వర్తించేలా చర్యలు తీసుకోవాలి

**మొదటి విడతలో 57,857 మంది రైతులకు లబ్ది**

**రేషన్‌కార్డు తప్పనిసరి కాదు**

**సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్**



**ఖమ్మం,జులై 18, ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ పథకాన్ని జిల్లాలో అర్హులైన ప్రతి రైతుకు వర్తించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రైతు రుణమాఫీపై బ్యాంకర్లు, వ్యవసాయ శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన రెండు లక్షల రుణమాఫీ పథకాన్ని జిల్లాలో పటిష్ట అమలుకు అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు ప్రకారం ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల వరకు అసలు, వడ్డీ మాఫీ అవుతుందని అన్నారు. జిల్లాలో మొదటి విడతగా లక్షలోపు పంట రుణాలున్న 57,857 మంది రైతులకు రుణమాఫీ లబ్ది చేకూరుతుందన్నారు. రేషన్‌కార్డు, రైతు రుణమాఫీ పథకం అమలుకు తప్పనిసరి కాదని, రైతు కుటుంబాన్ని గుర్తించేందుకు ఒక ప్రామాణికంగా మాత్రమే రేషన్‌కార్డును వినియోగిస్తున్నామని, భూమి ఉన్న ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ పథకం అమలు అవుతుందని ఈ అంశం పట్ల రైతులతో ఉన్న సందేహాలను నివృత్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.12 డిసెంబర్ 2018 నుంచి 9 డిసెంబర్ 2023 వరకు రైతులు నూతనంగా తీసుకున్న రుణాలు, రెన్యూవల్ చేసుకున్న రుణాలు అసలు, వడ్డీ కలిపి 2లక్షల రూపాయల వరకు ప్రతి రైతు కుటుంబానికి మాఫీ జరుగుతుందని, రైతు కుటుంబానికి రెండు లక్షల కంటే అధికంగా రుణం ఉన్నట్లయితే కుటుంబంలోని మహిళ పేరుపై రుణాలు నిబంధనల మేరకు ముందుగా మాఫీ అవుతాయని కలెక్టర్ తెలిపారు. రైతు రుణమాఫి సొమ్ము ప్రభుత్వం జమ చేసిన వెంటనే బ్యాంకులు లోన్ ఖాతా నుంచి సంబంధిత సొమ్మును రైతుల సేవింగ్స్ ఖాతాలోకి బదలాయింపు చేయాలని కలెక్టర్ అన్నారు. వ్యవసాయ సహకార సంఘాల బ్యాంకులు, డిసిసిబికు వచ్చే రుణమాఫీ సొమ్ము సంబంధిత రైతులకు చేరేలా సహకార, వ్యవసాయ అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. రుణమాఫీ ఫిర్యాదుల పరిష్కారానికి వ్యవసాయ విస్తరణ అధికారి, మండల వ్యవసాయ అధికారి వారిగా ఫిర్యాదుల పరిష్కార కేంద్రాల ఏర్పాటు పకడ్బందీగా చేపట్టాలన్నారు.

సమస్యలు ఏఇఓ, ఎంఏఓల స్థాయిలోనే పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. రుణమాఫీకి సంబంధించి వచ్చే ప్రతి ఫిర్యాదు జాబితా రూపొందించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ అన్నారు. రుణమాఫీకి సంబంధించి జారీ చేసిన ఆదేశాలు క్షేత్రస్థాయి సిబ్బందికి తెలియజేసి ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సజావుగా ప్రక్రియ జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల,జిల్లా సహకార అధికారి ఖుర్షీద్, జిల్లా ఉద్యానవన అధికారి వెంకట రమణ, ఇంచార్జ్ ఎల్డిఎం శివకుమార్, బ్యాంకర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మళ్ళీ నీట మునిగిన ప్రధాన రహదారి

**ప్రతి ఏటా తప్పని తిప్పలు**

**పరిష్కరించని నాయకులు,అధికారులు**



**దమ్మపేట,ఏజెన్సీ,జులై,18,ప్రభాతవార్త ;**
గురువారం ఉదయం పడిన భారీ వర్షానికి ప్రధాన రహదారి పూర్తిగా నీట మునిగింది.డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో ప్రధాన రహదారిపైకి భారీగా వరద నీరు ప్రవహిస్తూంది.వర్షాపు నీరు రహదారిపై మూడు అడుగులు ఎత్తున ప్రవహిస్తుండడంతో వాహనదారులు,ప్రయాణికులు,స్కూలుకు వెళ్ళె విధ్యర్థిని,విధ్యర్థులకు ఇబ్బందిగా మారింది.ప్రతి ఏటా ఇదే పరిస్థితి కొనసాగుతున్న తాత్కాలికయ చర్యలు చేపడుతున్నారు తప్ప ఆధికారులు, నాయకులు శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టటం లేదని ప్రజలు మండి పడుతున్నారు.భారీ వర్షానికి షాదిఖానా, పశువైద్యశాల,మోడల్ కాలనీ,గాయత్రి నగర్ షాపులు పూర్తిగా నీట మునిగాయి.ఇక్కడ డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచి చిన్న వంతెన నిర్మిస్తే ఈ సమస్యకు పరిష్కరం దోరుకుతందన్నారు.వాహన దారులు,కాలనీ వాసులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని శాశ్వత పరిష్కారం కోసం ఆధికారులు,స్థానిక నాయకులు చర్యలు చేపట్టాలని ఆ ప్రాంతవాసులు కొరుతున్నారు. రహదారిపై రాకపోకలకు అంతరాయం ఏర్పాడటంతో ఆధికారులు చర్యలు చేపట్టారు.

### భారీ వర్షం...ఇళ్ళలోకి చేరిన వరద

మండలంలో గురువారం ఉదయం భారీ వర్షం కురిసింది.ఏకధాటిగాకురిసిన వర్షానికి వరద నీరు పోటెత్తింది.మోడల్ కాలని,గాయత్రి నగర్‌లో వరద నీరు ప్రవహిచటంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.వరద నీరు రహదారిపై పోటెత్తటంతో వరదనీరు పోయేమార్గంలేక ఇళ్ళలోకి చేరింది.అలాగే పంట పోలాలు నీట మునిగాయి.

### మందలపల్లిలో....

మండల పరిధిలోని మందలపల్లి లో గురువారం కురిసిన భారీ వర్షంతో మందలపల్లి ఆర్‌టిసి బస్‌స్టాండ్ కు అనుకుని ఉన్న ఇళ్లన్నినీట మునిగాయి.ఆర్‌టిసి బస్‌స్టాండ్ ప్రహరిగోడ నిర్మించటంతో వరద నీరు బయటకుపోయే మార్గంలేక ఇళ్లన్ని నీట మునిగాయి.అలాగే మందలపల్లి జాతీయ రహదారి,షాపులు అంజనీయ స్వామి దేవాలయం వద్ద నీట మునిగాయి.వర్షం పడిన ప్రతి సారి రోడ్డు,ఇళ్ళు నీటిలో మునగకుండా ఆధికారులు చర్యలు చేపట్టాలని ఆ గ్రామస్తులు కొరారు.

# సంస్థ అభివృద్ధికి కృషి చేయాలి



**కొత్తగూడెం సింగరేణి, జులై18 – ప్రభాతవార్త:**
కారుణ్య ఉద్యోగులు సంస్థ అభివృద్దిలో భాగస్వామ్యులు కావాలని ఏజీఎం పర్సనల్, వెల్ఫేర్ కే.శ్రీనివాసరావు అన్నారు. గురువారం సింగరేణి ప్రధాన కార్యాలయంలో మెడికల్ ఇన్వ్యాలిడేట్ అయిన కార్మికుల వారసులకు ఉద్యోగ నియామక ఉత్తర్వులను అందించారు. ఈ సందర్భంగా ఏజీఎం మాట్లాడుతు ఉద్యోగులు అంకితభావం, క్రమశిక్షణతో వారి బాద్యతలను నిర్వహించాలన్నారు. రక్షణ సూత్రాలను తప్పక పాటించాలని, విధులకు గైర్హాజరు కాకుండా సంస్థ అభ్యున్నతికి పాటుపడాలని అన్నారు. అర్హులకు సంస్థలో అంతర్గత అవకాశాలుంటాయన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘ నాయకులు రమణమూర్తి, ఐఎన్‌టీయుసీ నాయకులు పీతాంబరం, డీవైపీఎం సుశీల్‌కుమార్, కిరణ్‌కుమార్, సీనియర్ పీఓటీ శ్రీనివాసరావు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల ఘాతుకం

**-ఐఈడీ పేల్చిన మావోయిస్టులు**

**-ఇద్దరు జవాన్‌లు మృతి**

**-మరో నలుగురికి గాయాలు**

**-బీజాపూర్ జిల్లా తెర్రం పోలీసు స్టేషన్ పరిధిలో ఘటన**

**-గాయపడిన జవాన్లు హుటాహుటిన హస్పిటల్‌కు తరలింపు**

**చర్ల, ప్రభాతవార్త :**



మృతిచెందిన ఇద్దరు జవాన్‌లు(ఫైల్)

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో మావోయిస్టులు ఘాతుకానికి పాల్పడ్డారు. భద్రతా బలగాలనే లక్ష్యంగా చేసుకుని మావోయిస్టులు అమర్చిన ఐఈడీ బాంబు పేలి ఇద్దరు జవాన్లు మృతిచెందగా .. మరో నలుగురు జవాన్లు గాయపడ్డారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. బీజాపూర్ జిల్లా తెర్రం పోలీసు స్టేషన్ పరిధిలో మందమర్క అటవీ ప్రాంతంలో సీఆర్‌పీఎఫ్ కోబ్రా సీఏఎఫ్ డీఆర్జీ బలగాలు కూంబింగ్ నిర్వహించి తిరుగు ప్రయాణం అయిన భద్రతా బలగాల రాకను ముందుగానే గమనించిన మావోలు వారు వచ్చేదారిలో శక్తివంతమైన ఐఈడీ బాంబును అమర్చి పేల్చారు. ఈ ఘటనలో ఎస్టీఎఫ్ హెడ్‌కానిస్టేబుల్ భరత్‌లాల్‌సాహూ, కానిస్టేబుల్ సితేర్‌సింగ్ అక్కడిక్కడే మృతిచెందగా .. పురుషోత్తం, నాగ్‌కోమల్‌యాదవ్, సియారామ్, సోరి సంజయ్‌కుమార్ అనే జవాన్లు గాయపడ్డారు. గాయపడిన వారిని భద్రతా బలగాలు హుటాహుటిన బీజాపూర్ జిల్లా వైద్యశాలకు తరలించి చికిత్సలు అందించారు. వీరి ఆరోగ్య పరిస్థితిపై కొంత ఆందోళన చెందిన పోలీసు ఉన్నతాదికారులు మరింత మెరుగైన వైద్యం కోసం హెలికాప్టర్‌లో రాయ్‌పూర్‌కు తరలించారు.

## దంతెవాడ జిల్లాలో ఎదురుకాల్పులు

**-మహిళా నక్సలైట్ మృతి**

**-ఘటనా ప్రాంతంలో ఆయుధాలు స్వాధీనం**

దంతెవాడ జిల్లాలోని కిరండోల్ అరన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దోడి తుమ్నార్ పిడియా తమోడి గ్రామం చుట్టూ ఉన్న అటవీ ప్రాంతంలో దర్భ డివిజన్ డీవీసీఎం సుక్మా జిల్లా జేగురుగొండ బీజాపూర్ జిల్లా గంగులూరు బాసగూడ ఏరియా కమిటీ సెక్రటరీ జగదీష్ వెస్ట్ బస్తర్ డివిజన్ డీవీసీఎం దినేష్ కంపెనీ నెం.2 కమాండర్ నేతృత్వంలో సమావేశం అయినట్లు నిఘా వర్గాల సమాచారం మేరకు రెండు రోజుల నుండి డీఆర్‌జీ బస్తర్ ఫైటర్స్ ఎస్‌టీఎఫ్ సీఆర్‌పీఎఫ్ కోబ్రా సీఆర్‌పీఎఫ్ 111 వీ కార్ప్స్ 230 కార్ప్స్ 231 వీ కార్ప్స్ 221 వీ కార్ప్స్ 195 వీ కార్ప్స్ యొక్క యంగ్ ప్లాటూన్ దంతెవాడ బీజాపూర్ సుక్మా జిల్లా బలగాలు సంయుక్తంగా సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో భద్రతా బలగాల రాకను గమనించిన మావోయిస్టులు పురంగెల్ ఇరల్‌గూడెం ప్రాంతంలో డిఆర్జీ దంతెవాడ బస్తర్ ఫైటర్స్‌పై మావోయిస్టులు మెరుపుదాడి చేసారు. దీంతో భద్రతా బలగాలు ఎదురు కాల్పులు జరిపారు. భద్రతా బలగాలను దాడి నుంచి తప్పించుకొని మావోయిస్టులు అక్కడి నుంచి జారుకున్నారు. కాల్పులు అనంతరం ఘటనాస్థలంలో పరిశీలించగా ఒక మహిళా మావోయిస్టు మృతదేహంతో పాటు ఆయుధాలు, నక్సల్ సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఎన్ కౌంటర్ తర్వాత గుర్తించిన మావోయిస్టు మృత దేహాన్ని గుర్తించే ప్రక్రియ కొనసాగుతోంది. ఈ ఎన్ కౌంటర్‌లో మరికొంతమంది నక్సలైట్లు గాయ పడే అవకాశం ఉంది. భద్రతా బలగాలకు ఎటువంటి నష్టం జరగలేదు.

# రైతు ఆత్మహత్య కేసులో నిందితులకు బెయిల్ నిరాకరణ

**ఖమ్మం లీగల్, జులై 18, ప్రభాతవార్త:**
రాష్ట్ర వ్యాప్తంగా సృష్టించిన చింతకాని మండలానికి చెందిన రైతు ప్రభాకర్ ఆత్మహత్య కేసులో నిందితులు పెంట్యాల నాగుల్‌మీరా గుడిపూడి రజినికాంతులకు బెయిల్ నిరాకరిస్తూ ఖమ్మం రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి ఇంచార్జ్ డి.రాంప్రసాదరావు గురువారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన కొంతమంది తన వ్యవసాయ భూమిని డోజర్లు, ప్రొక్లైన్లతో దున్నివేశారని అది వ్యవసాయానికి అనుకూలంగా లేకుండా పోయిందని మృతుడు బోజడ్ల ప్రభాకర్ తండ్రి బోజడ్ల వీరభద్రయ్య ఈనెల 2న ఖానాపురం హావేలి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాది ఇవ్వగా పోలీసులు కేసు నమోదు చేసి నిందితులను అరెస్ట్ చేసి జుడిషియల్ రిమాండ్‌కు తరలించారు. నిందితులు బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోగా కేసును విచారించిన న్యాయమూర్తి బెయిల్ నిరాకరించారు. ప్రాసిక్యూషన్ తరపున వాదనలు వినిపించిన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బెల్లం ప్రతాప్‌రావు వాదనలు వినిపించారు.

# జర్నలిస్టుల రైల్వేరాయితీ పునరుద్దరణపై రేణుకాచౌదరికి ఐజేయు వినతి

కార్పొరేషన్, జులై 18, ప్రభాతవార్త: జర్నలిస్టులకు గతంలో ఉన్న రైల్వేరాయితీ సౌకర్యాన్ని పున:రుద్ధరించాలని టియుడబ్ల్యూజే ఐజేయు ఆధ్వర్యంలో గురువారం రాజ్యసభ సభ్యురాలు కేంద్ర మాజీ మంత్రి రేణుకాచౌదరికి వినతిపత్రాన్ని అందజేశారు. కోవిడ్‌కి ముందు దేశ వ్యాప్తంగా జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు రైల్వేచార్జీలో 50శాతం రాయితీ ఉండేదని, కోవిడ్ అనంతరం ఆ సౌకర్యాన్ని కేంద్రప్రభుత్వం నిలిపివేసిందని టియూడబ్ల్యూజే ఐజేయు జిల్లా నాయకులు రేణుకాచౌదరికి విన్నవించారు. త్వరలో జరిగే పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో ఈ విషయంపై రాజ్యసభలో మాట్లాడి కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి రైల్వేచార్జీలో జర్నలిస్టు కుటుంబ సభ్యులకి 50శాతం రాయితీని పునరుద్దరింపజేసేందుకు కేంద్రంపై ఒత్తిడి



తీసుకురావాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటి సభ్యులు మాటేటి వేణుగోపాల్‌రావు, జిల్లా నాయకులు నలజాల వెంకటరావు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్, టియూడబ్ల్యూజే నగర అధ్యక్షులు మైసా పాపారావు, కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాసరావు, ఏలూరి వేణుగోపాల్, జె.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## రైతు రుణమాఫీ నిధుల విడుదల పట్ల హర్షం

**-సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలం నర్సాపురం గ్రామంలో రైతు వేదిక కార్యాలయంలో రైతు నేస్తం పథకం ప్రకారం రైతు రుణమాఫీ 2024 నిధుల విడుదల కార్యక్రమానికి ముఖ్య అతిధిగా స్థానిక శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు హాజరయ్యారు. రైతు నేస్తం పథకంలో రుణమాఫీ మొదటి విడత సందర్భంగా రూ.లక్ష మాఫీ అవుతుందని రైతుల కుటుంబాలకు ఆనందం వ్యక్తం చేస్తున్నారని, రైతుల పక్షాన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికు ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సంఘం నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సర్వత్రా వాన జల్లు...!

**-జిల్లాను ముంచెత్తిన వాన**
**-పెరుగుతున్న గోదావరి వరద**
**-పొంగిన తాలిపేరు**
**-ఏజెన్సీకి వరద ముంపు**

భద్రాచలం ప్రభాతవార్త: జోరు వానలతో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. భద్రాద్రికొత్తగూడెం జిల్లాను వానలు ముంచెత్తుతున్నాయి. భద్రాద్రి వద్ద గోదావరి క్రమేపి పెరుగుతోంది. ఏజెన్సీలో వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ఈనెల 21 వరకు భారీ వర్షాలు కురుస్తాయని వాతా వరణ కేంద్రం హెచ్చరించిన నేపథ్యంలో భద్రాచలం ఏజెన్సీకి వరద ముప్పు తప్పేలా లేదు. దీంతో సర్వత్రా ఆందోళన వ్యక్తం అవుతోంది.

**-జిల్లాలో జోరు వానలు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను వానలు ముంచెత్తుతున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలతో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. గురువారం ఉదయం నుంచి రాత్రి వరకు కుండపోతల వర్షాలు కురిసాయి. జిల్లావ్యాప్తంగా గురువారం 566.0 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావడం గమనార్హం. చంద్రుగొండ మండలంలో 60 మిల్లీమీటర్లు, బూర్గంపాడు మండలంలో 58, అశ్వరావుపేట మండలంలో 48.4, దమ్మపేట మండలంలో 42.6, పాల్వంచ మండలంలో 42.2, భద్రాచలం మండలంలో 40.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. కుండపోతలా కురుస్తున్న వానలతో పలుచోట్ల వాగులు వంకలు, పొంగిపొర్లుతున్నాయి. భద్రాచలం వద్ద గోదావరి క్రమేపి పెరుగుతోంది. బుధవారం రాత్రి 20.1 ఉన్న గోదావరి అనంతరం గురువారం తెల్లవారుజామున 18.2 అడుగులకు తగ్గి, మళ్లీ రాత్రి 8 గంటల నుంచి గోదావరి పెరుగుతుంది. రాత్రి 9 గంటలకు 18.4 అడుగులకు చేరుకుంది. ఇది మరింత పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. పేరూరు వద్ద 10.88 మిల్లీమీటర్లు, దుమ్ముగూడెం వద్ద 6.63 మిల్లీమీటర్లు గోదావరి నీటిమట్టం నమోదయింది. భద్రాచలం ఏజెన్సీకి ఏ గుణ ఉన్న పేరూరు, దుమ్ముగూడెం వద్ద గోదావరి రైజింగ్‌లో ఉంది. ఇదిలా ఉండగా చర్ల మండలం తాలిపేరు ప్రాజెక్టులో కూడా భారీగా వరదనీరు చేరుకుంటుంది. గురువారం ప్రాజెక్టులో ఆరు గేట్లు ఎత్తి 7.843 క్యూసెక్కుల వరద నీటిని దిగువ భాగానికి విడిచిపెట్టారు. ఈనెల 21 వరకు తుఫాను ప్రభావం ఉండే అవకాశం ఉండటంతో భద్రాచలం ఏజెన్సీకి వరద ముంపు పొంచి ఉంది. అధికార యంత్రాంగం తగు ఏర్పాట్లు చేయాల్సిన అవసరం నెలకొంది.

# ఐఈడీ పేలి ఇద్దరు జవాన్లకు గాయాలు

**-గంగులూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన**

చర్ల ప్రభాతవార్త: బీజాపూర్ జిల్లా గంగులూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ముతవెండి అటవి ప్రాంతంలో మావోయిస్టులు అమర్చిన ఐఈడీ బాంబ్ పేలి ఇద్దరు డిఆర్జి జవాన్‌లు గాయపడ్డారు. కూబింగ్ వెళ్లిన జవాన్‌లను లక్ష్యంగా చేసుకొని అమర్చిన బాంబ్ పేలి గాయపడినట్లు సమాచారం. గాయపడిన జవాన్లకు ప్రథమ చికిత్సలు అందించి మెరుగైన వైద్యం కోసం బీజాపూర్ జిల్లా వైద్యశాలకు తరలించారు.కాగా ఒకరి పరిస్థితి కొంత ఆందోళనకరంగా



ఉండగా మరో జవాన్ ప్రాణపాయ స్థితి నుంచి బయటపడ్డారు. మరో నక్సలైట్ ఘటనకు సంబంధించిన వార్తలు వస్తున్నాయి. ఐఈడీ పేలుడులో ఇద్దరు జవాన్‌లు గాయపడ్డారు.ఈ ఘటనలో బీజాపూర్‌లోని ముతవెండి ప్రాంతంలో చోటుచేసుకుంది. ఐఈడీ పేలుడులో ఇద్దరు డీఆర్‌జీ సైనికులు గాయపడ్డారు. సమాచారం ప్రకారం, ఒక జవాన్ పరిస్థితి విషమంగా ఉంది. మరొక జవాన్ ప్రాణాపాయంన ఉంచి బయటపడ్డాడు.



## పుష్పాలతో దీక్షపరులు, భక్తులచే ఊరేగింపు

ఖమ్మం కల్చరల్,జులై 18, ప్రభాతవార్త: ఖమ్మం గాంధీచౌక్ శ్రీవర ప్రదాత షిర్డీసాయి మందిరంలో ఆషాడ శుద్ధ పౌర్ణమి సందర్భంగా నిర్వహిస్తున్న గురుపౌర్ణమి వేడుకలో భాగంగా గురువారం ఉదయం వివిధ రకాల పుష్పాలతో దీక్షపరులు, భక్తులచే ఆలయ ప్రాంగణం నుండి ఊరేగింపుగా బయలుదేరి గాంధీచౌక్, పిఎస్ఆర్‌రోడ్డు, పొట్టి శ్రీరాములు రోడ్ మీదుగా మళ్లీ ఆలయానికి చేరుకుని సాయినాథ్ స్వామి వారికి పుష్పాలతో అర్చన అభిషేకం చేశారు. అనంతరం పల్లకి సేవ తదుపరి మహిళలచే ప్రత్యేక హారతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మందిర చైర్మన్ వేములపల్లి వెంకటేశ్వరరావు, కార్యదర్శి అర్వపల్లి నిరంజన్, కోశాధికారి కురువెళ్ల జగన్మోహన్‌రావు, గరికపాటి వెంకట్రావు, చెరుకూరి కృష్ణమూర్తి, డాక్టర్ ఇంద్ర, వెగ్గలం శ్రీను, పొట్టి ప్రసాద్, కాశరపర్తి సూరి, భజన నాగేశ్వరరావు, అనేక మంది సాయినాధుని భక్తులు పాల్గొన్నారు.

## ఆశ్రమ విద్యార్థులకు వితరణ కార్యక్రమం

ఖమ్మం కల్చరల్, జులై 18, ప్రభాతవార్త:



శ్రీ స్వంబాద్రి సేవా సమితి వారి ఆధ్వర్యంలో కరుణగిరిలోని జ్యోతినివాస్ అంద, మూగ, చెవిటి బాల బాలికల ఆశ్రమంలోని 46 మంది బాల బాలికలకు దాతల సహకారంచే బియ్యం, సున్నండలు, చాక్‌లెట్స్,గుడ్‌డే బిస్కెట్ పాకెట్స్, బత్తాయి, ఆపిల్, దానిమ్మ, అరటిపండ్లను ఆశ్రమం నిర్వాహకులకు సేవా సమితి వారి పక్షాన వితరణ చేయడం జరిగింది. రానున్న రోజుల్లో పుష్యమి నక్షత్రం రోజున మానసికంగా ఎదుగదల లేనివారికి స్పష్టంగా మాట్లాడలేని పిల్లలకు ముకుంద ట్రస్ట్ వారితో కలిసి వారికి తగిన ఔషధములను ఉచితంగా అందివ్వనున్నట్లు ఈ సందర్భంగా సేవా సమితి కన్వీనర్ తూములూరి లక్ష్మీనరసింహారావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముకుంద ట్రస్ట్ చైర్మన్ చెరుకూరి రాజ్యలక్ష్మితో పాటు దాతలు సేవా సమితి సభ్యులు దేవరశెట్టి రామారావు, మోతుకూరి భద్రయ్య, పల్లా లింగయ్య, కొల్లూరి లక్ష్మణ్‌గుప్తా, దేవరశెట్టి ఆశోక్, గజ్జి సూర్యనారాయణ, పెనుగొండ సాయికుమార్, దొంగరి నరసింహారావు, వంకాయల వెంకటరమణ, సూరినేటి మల్లేశం, పులిపాటి సంపత్, సుంకరిపుల్లారావు, కాజా, రవికుమార్, ఇద్దేగాని నాగేశ్వరరావులతో పాటు ఆశ్రమం నిర్వాహకులు సిస్టర్ సోఫియా తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డికి పాలాభిషేకం

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి బూర్గంపహాడ్ మండల కాంగ్రెస్ శ్రేణులు గురువారం పాలాభిషేకం నిర్వహించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డిని గుర్తు చేస్తూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ చేయడంతో మండలంలోని కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేశారు. తమ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని మరోసారి రుజువైందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

## రాయల చంద్రశేఖర్ మృతి విప్లవోద్యమానికి తీరనిలోటు

గుండాల, ప్రభాతవార్త:

సిపిఐ(ఎంఎల్)మాస్‌లైన్ ప్రజాపంథ జాతీయ నేత రాయల చంద్రశేఖర్ మృతి విప్లవోద్యమానికి తీరని లోటని పార్టీ ఇల్లెందు డివిజన్ కార్యదర్శి ఈసం శంకర్, జిల్లా నాయకులు మాచర్ల సత్యం, వాంకుడోత్ అజయ్, మండల కార్యదర్శి శాంతయ్య అన్నారు. రాయల చంద్రశేఖర్ జీవితమంతా



విప్లవ రాజకీయాలలో ఉంటూ ప్రజా ఉద్యమాలన ఉనిర్మస్తూ విప్లవోద్యమానికే అంకితమయ్యారని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తి కలిగిన తన కుటుంబ ప్రేరణతో సహోదరుడు రాయల సుభాష్ చంద్రబోస్ అడుగజాడల్లో ప్రయాణించేందుకు సిద్ధమై పిన్న వయస్సులోనే విప్లవ సాయుధ బలగాలలో చేరి ఉమ్మడి ఖమ్మం , వరంగల్ అటవీ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించారని అన్నారు. ఇల్లెందు ఉద్యమ నేత ఎల్లన్న ఎన్‌కౌంటర్‌తో విప్లవ స్తబ్దత కష్టకాలంలో ఇల్లెందు ప్రాంతంలో పూర్తి పార్టీ బాధ్యతలను చేపట్టి అడవి ఉద్యమ దళాల రక్షఖుడిగా ఉన్నాడని అ క్రమంలో అనేక ఆటుపోట్లను పోలీసు నిర్బంధాలను చవిచూశాడని తెలిపారు. దేశంలో రైతాంగం ఫాసిస్టు భాజపా ప్రభుత్వం తెచ్చిన నల్లచట్టాలకు వ్యతిరేకంగా దేశంలోని అన్ని రాష్ట్రాల రైతులనాయకులతో మాట్లాడుతూ రైతాంగ ఉద్యమంలో సైతం భాగస్వామ్యమైన విషయాన్ని గుర్తు చేశారు. రాయల చంద్రశేకర్ ఇచ్చిన స్ఫూర్తితో ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త ఆయన ఆశయాలకు అనుగునంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రాయల మృతి పట్ల ఆయన కుటుంబ సభ్యలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పూనెం లక్ష్మయ్య, మంగయ్య, సనప కుమార్, ఈసం కృష్ణ, బొర్ర వెంకన్న, రాంబాబు, వెంకటేశ్వర్లు, రామనాథం, పాల్గొన్నారు.

## ఆజాద్ నగర్‌లను జల్లెడపట్టిన పోలీసులు

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

ఇల్లెందు పట్టణంలోని ఆజాద్‌నగర్ ప్రాంతాన్ని మొత్తం పోలీసులు తనిఖీల్తో బాగంగా జల్లెడపట్టారు. జిల్లా ఎస్పి ఆదేశాలతో గురువారం ఉదయం 5గంటల నుంచి 7గంటల వరకు మొత్తం 60 మంది పోలీసులు ఆ ప్రాంతాన్ని నాకాబంది, కాషియో చేశారు. నాకాబంద్ కార్యక్రమంలో 50వాహానాలను, అనుమానితులను తనిఖీ చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ చంద్రబాను మాట్లాడుతూ కొత్తవ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎవరైనా అనుమానంగా తారాసపడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని పేర్కొన్నారు. అంతే కాకుండా గంజాయి, మారక ద్రవ్యాలను సరఫరా చేసినా, సేవించినా, విక్రయించానా వెంటనే సమాచారం అదించాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. అంతే కాకుండా బస్తీ వాసులకు కొత్తచట్టాలపై అవగాహన కల్పించారు. ఈ ప్రాంత యువత డ్రగ్స్, మద్యానికి బానిసలై జీవితాలన దుర్భరపాలు చేసుకోవద్దని సూచించారు. ఈ సందర్భంగా పలువాహనాలకు జరిమానాలు విధించడంతోపాటు సరైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందు సిఐ బత్తుల సత్యనారాయణ, కొమరారం ఎస్సై, ఏఎస్సైలు, కానిస్టేబుల్, స్పెషల్ పోలీసు బెటాలియన్ తదితరులు పాల్గొన్నారు.



## ఇల్లెందులో ఎడతెరపి లేని వర్షం

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:

ఇల్లెందు పట్టణంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో బుధవారం అర్ధరాత్రి నుంచే ఎడతెరపి లేకుండా వర్షం కురుస్తుంది. నిర్విరామంగా కురుస్తున్న వర్షంతో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వర్షం కారణంగా పట్టణంలోని ప్రధాన రహదారులన్నీ నిర్మానుష్యంగా మారాయి. ఉదయం పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు సైతం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. గురువారం రాత్రి వరకు వర్షం కొనసాగుతూనే ఉండటంతో సింగరేణి ఉపరితలగనుల్లో బొగ్గు ఉత్పత్తిని తీవ్ర ఆటంకం ఏర్పడింది. ఉపరితలగనుల్లో భారీగా వర్షం నీరు చేరుకోవడం ఏమాత్రం వరణుడు కరుణించకపోవడంతో నీటిని తొలగించేందుకు అధికారులు తీవ్రంగా శ్రమించాల్సిన పరిస్తితి నెలకొంది. శుక్రవారం సైతం జిల్లాకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ఇల్లెందు నియోజకవర్గ వ్యాప్తంగా వాగులు వంకలు పొంగిపొర్లుతున్న తరుణంగా రహదారులను దాటే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇల్లెందు డీఎస్పీ చంద్రబాను ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఏజెన్సీ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇప్పటికే సీజనల్ వ్యాధులు విపరీతంగా ప్రభలుతున్న నేపథ్యంలో తగు జాగ్రత్తలన పాటించాలని ముఖ్యంగా పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. వర్షం పడుతున్న సమయంలో విషపురుగుల సంచారం సైతం ఉండే అవకాశం లేకపోలేదని ఇంటి చుట్టుపక్కల ప్రాంతాలను శుభ్రంగా చేసుకోవాలన్నారు. వర్షాకాలంలో ఇంట్లోని విద్యుత్తు పరికరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని స్విచ్‌లు, విద్యుత్తు పనిముట్లు పట్టుకునే ముంద చేతులను పొడిగా చేసుకోవాలని సూచించారు. పిల్లలను విద్యుత్తు పరికరాలకు దూరంగా ఉండేలా జాగ్రత్తలు పాటించాలన్నారు.

## నేడు కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:

నేడు ఇల్లెందు పట్టణంలోని జేకే వైసీవోఏ క్లబ్‌లో కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తహసిల్దార్ కోట రవికుమార్ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా లబ్ధిదారులకు ఉదయం 10.గంటలకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని సకాలంలో లబ్ధిదారులు కార్యక్రమానికి హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొంటారని పేర్కొన్నారు.

## రుణమాఫీ మార్గదర్శకాలను సవరించాలి

గుండాల, ప్రభాతవార్త:

తెలంగాణ ప్రభుత్వం రైతుల రుణమాఫీ విషయంలో విడుదల చేసిన మార్గదర్శకాలను సవరించాలని బహుజన సమాజ్ పార్టీ పినపాక అసెంబ్లీ ఇన్‌ఛార్జ్ బొమ్మెర రాంబాబు డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ 2022వ సంవత్స రంలో వరంగల్ రైతుడిక్లరేషన్ సభలో రైతులకు ఇచ్చిన రూ.2లక్షల మాఫీని ఎటువంటి షరతులు లేకుండా మాఫీ చేయాలని అన్నారు.



రాష్ట్రంలో వ్యవసాయ రుణాలు పొందిన ప్రతి రైతుకి రుణమాఫీ చేయాలని ఏదో వంకతో రైతులన మోసం చేయాలనే ఆలోచనను ఇకనైనా విరమించుకోవాలని పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం రైతులందరికీ రుణమాఫీ చేస్తారని నమ్మి రైతులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని నేడు షరతులతో లక్షలాది మంది రైతులను ఇరకాటం పెట్టే పరిస్థితికి ప్రభుత్వం రావడం శోచనీయమన్నారు.

## పెండింగ్ వేతనాల బిల్లులు చెల్లించాలి...

### ప్రభుత్వం విడుదల చేసిన నిధులు మాకు ఇవ్వాలి...

### జీపీ కార్మికులు ఇన్‌చార్జ్ ఎంపీడీవోకి వినతి

కారేపల్లి, జూలై 18, ప్రభాతవార్త :

గత కొన్ని నెలలుగా వివిధ గ్రామ పంచాయితీలలో పనిచేస్తున్న గ్రామ పంచాయితీ రాజ్ శాఖ ఆదేశాలు జారీ చేయగా వీటిని జీపీ కార్మికుల జీతాలకు మాత్రమే ఉపయోగించాలని గురువారం జీపీ కార్మికులు ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. కారేపల్లి మండల పరిధిలోని 41గ్రామ పంచాయితీ పరిధిలో పనిచేస్తున్న జీపీ కార్మికులు తమకు రిలీజ్ అయిన పండ్స్‌ను మల్టీ పర్పస్ వర్కర్‌గా పనిచేస్తున్న జీపీ కార్మికులకు మాత్రమే వినియోగించాలని ఇన్‌చార్జ్ ఎండీవో రమేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత 6నెలల నుంచి జీతాలు పెండింగ్‌లో ఉన్నాయని, తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందని అన్నారు. ఇప్పటికీ నిదులు విడుదల కావడంతో తమ పూర్తి జీతాలను తమకు అందజేయాలని కోరారు. ప్రభుత్వం విడుదల చేసిన నిధులు పెండింగ్‌లో ఉన్న మా బకాయిలుకు కేటాయింపు జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎస్‌కె హుస్సేన్, ఉపాధ్యక్షులు బోల్ల కోమరయ్య, మండల కార్యదర్శి నాగేశ్వరరావు, సుక్క భాస్కర్, లచ్చయ్య, యాదగిరి, శ్రీను, తిరుపయ్య, అచ్చయ్య, సుల్తానా, ఉమా, పద్మ, గౌతమ్, చిన్న, అశోక్, శ్రీను, సైదులు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పడిగ వెంకటేశ్వర్లు మృతికి టీఎస్ యుటీఎఫ్ సంతాపం

కారేపల్లి, జూలై 18, ప్రభాతవార్త :

టీఎస్ యుటీఎఫ్ భద్రాద్రి జిల్లా పూర్వ కార్యదర్శి కారేపల్లి మండలం మాణిక్యారం గ్రామానికి చెందిన పడిగ వెంకటేశ్వర్లు అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. వారి మృతికి టీఎస్ యుటీఎఫ్ భద్రాద్రి








కొత్తగూడెం జిల్లా కమిటీ పక్షాన తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా మాణిక్యారం గ్రామంలో వారి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయునిగా గిరిజన సంక్షేమ శాఖలో అనేక సంవత్సరాల పాటు విద్యా రంగానికి విశేషమైన సేవలు అందించి మృతి చెందడ పట్ల జిల్లా కమిటీ తీవ్ర సంతాపాన్ని తెలియజేస్తూ వారి మృతదేహంపై టీఎస్ యుటీఎఫ్ ఉద్యమ పతాకాన్ని ఉంచి నివాళులర్పించారు. నివాళుళ్ళర్పించిన వారిలో రాష్ట్ర కార్యదర్శి బి రాజు, జిల్లా అధ్యక్షులు బి కిషోర్ సింగ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షురాలు వి వరలక్ష్మీ, బి మురళీమోహన్, పూర్వ జిల్లా అధ్యక్షులు ఏవీ, జిల్లా కార్యదర్శి ఎస్ విజయకుమార్, జి స్వర్ణజ్యోతి, ఇర్పా అనసూయ, ఇల్లందు మండల అధ్యక్ష కార్యదర్శులు ఎ రాంబాబు, పి జయరాజు, కే అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## పాత కమలాపురం 147సర్వే నెంబరు పరిశీలించి స్వే చేయాలి...

### ఎమ్మార్వోకు రైతులు వినతి

కారేపల్లి, జూలై 18, ప్రభాతవార్త :

కారేపల్లి మండలం కమలాపురం రెవిన్యూ పరిధిలోని అసైన్డ్ భూమి 147 సర్వే నెంబరులో గల తమ భూమిని వేరే వారు ఆక్రమించుకున్నారని, తమ భూములకు సంబ:దించి పరిశీలన నిర్వహించి సర్వే చేయాలని కోరుతూ పాత కమలాపురానికి చెందిన పలువురు రైతులు ఎమ్మార్వో సంపత్‌కుమార్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాధిత రైతులు మాట్లాడుతూ.... అసైన్డ్ భూమికి సబంధించి గతంలో 147 సర్వే నెంబర్ యందు మాకు భూములు కేటాయించాలని కొందరు కబ్జాదారులు ప్రస్తుతం ఆక్రమించుకున్న ఆ భూమిలో సేద్యం చేస్తున్నట్లు తెలిపారు. మాకు ఎప్పుడో పట్టాలిచ్చారని అయితే కొందరు ఆ భూమిని ఆక్రమించుకొని తమను భూమి వద్దకు రానీయడం లేదని వాపోయారు. తమ బాధల గురించి వైరా శాసన సభ్యులు మాలోతు రాందాస్ నాయక్‌కు తెలపగా ఆ భూములను సర్వే చేయించాలని మండల అదికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు తగిన న్యాయం జరిగేలా చూస్తానని ఎమ్మార్వో హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు మాజీ సర్పంచ్ గుగులోత్ పద్మ, బంగ్లా నాయక్, సపావట్ రమేషన, గుగులోత్ నాజి, భూక్యా జీవన్, గుగులోత్ తిరుపతి, వంశీ, లక్ష్మణ్, భగవాన్ తదితరులు పాల్గొన్నారు.



# భారీ వర్షం

**-నిండుతున్న వాగులు, వంకలు**

**-ఎడతెరిపి లేకుండా భారీ వర్షాం**

**-జలమయమైన వీధులు**

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**

బూర్గంపహాడ్ మండలంలో చిన్న చిన్న చినుకులతో మొదలైన గాలివాన బుధవారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తు వాగులు, వంకలు నిండిపోతున్నాయి. చెరువులు వర్షపు నీటితో నిండుతున్నాయి. రాత్రి నుంచి కురిసిన భారీ వర్షానికి చాలా చోట్ల రోడ్లు జల మాయమయ్యాయి. పలు చోట్ల ఇళ్లల్లోకి వర్షపు నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రహదారిపై వాహనాలు కూడా ఎక్కడ ఎక్కడ నిలిపివేశారు. పల్లపు ప్రాంతాలు వర్షపు నీటితో నిండిపోయాయి. నాళాలు చిన్నపాటి వాగుల తలపిస్తున్నాయి. ఇరవెండి రామచంద్రపురం మధ్యలో ఉన్న మార్గంలోని వాగు రహదారిపై నుంచి ప్రవహిస్తూ ఉండటంతో రాకపోకలు నిలిచిపోయాయి. వాగులన్ని పొంగి ప్రవహిస్తున్నాయి. వర్షం నిరంతరంగా కురుస్తుండటంతో వ్యవసాయ పనులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పలు గ్రామాల్లో అంతర్గత రహదారులు వర్షపు నీటితో నీళ్ల నిలిచాయి. సైడ్ డ్రైన్‌లు సరిగా లేకపోవడంతో వరద నీరు ఇళ్లలోకి చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలు గ్రామాల్లో అధికారులు ప్రజాప్రతినిధులు ముందస్తు చర్యలు తీసుకోకపోవడంతో లోతట్టు ప్రాంతాల్లో ఉన్న అంతర్గత రహదారులు వరద నీటితో నిండిపోవడం వంటి దుస్థితి ఏర్పడిందని ప్రజలు ఆరోపిస్తున్నారు.

**విస్తారంగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు**

**అప్రమత్తంగా ఉండాలి : ఇళ్ల రాజేష్(బూర్గంపహాడ్ ఎస్ఐ)**



విస్తారంగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బూర్గంపహాడ్ ఎస్ఐ రాజేష్ కోరారు. అలాగే ఎవరికి ఎటువంటి ప్రమాదం జరిగిన ప్రమాదాన్ని గుర్తించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజలు అవసరం ఉంటేనే బయటకు రావాలని, అనవసరంగా వచ్చి ప్రమాదాల బారిన పడవద్దని, చాపల వేటకు వెళ్లరాదని తెలిపారు. రైతులు కూడా పొలం పనులకు వెళ్లినప్పుడు వాగులు వంకలు దాటి వెళ్లవద్దని రైతులు తమ పశువులను ఇంటివద్దనే ఉంచుకోవాలని కోరారు.

# ప్రకృతి విపత్తులు, వరదలుపై అవగాహన

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**

ప్రకృతి విపత్తుల సమయంలో ఎలా వ్యవహరించాలి, గోదావరి వరదలు సమయంలో మనల్ని మనం ఎలా రక్షించుకోవాలి అనేదానిపై మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా జాతీయ విపత్తుల నివారణ బృందం గోదావరి వరదలపై కమ్యూనిటీ అవగాహన సంసిద్ధత వంటి పలు అంశాలపై అవగాహన కల్పించారు. విపత్కర పరిస్థితి ఎదురైనప్పుడు ఎలా వ్యవహరించాలి అనేదానిపై సందేశాత్మకంగా వివరించారు. వరదల్లో చిక్కుకున్న వారిని అక్కడున్న పరికరాలతో వారిని ఎలా బయటికి తీసుకురావాలి అనేదానిపై అవగాహన కల్పించారు. ఈత రానివారు నీళ్లలో మునిగిపోతుంటే వారిని ఎలా రక్షించాలి అనేదానిపై వివరంగా తెలియజేశారు. ప్రతి ఏటా



మండలంలోని పలు గ్రామాలు గోదావరి వరద ముంపుకు గురవుతున్నాయని వరదలు సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై వివరించారు. కాగా ఈ అవగాహన కార్యక్రమం ముంపుకు గురయ్యే ప్రాంతాల ప్రజలకు తెలిసే విదంగా ఏర్పాటు చేస్తే బాగుండేదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ముజాహిద్, ఎంపీడీవో జమలారెడ్డి, ఎస్ఐ రాజేష్, కళాశాల ప్రిన్సిపాల్ చిన్నా, కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, అధ్యాపకులు నాగేశ్వరావు, నరేష్, గ్రామపంచాయతీ ఈఓ సమ్మయ్య, ఎంపీఓ సునీల్ శర్మ, సారపాక ఈవో మహేష్, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



# విద్యార్థుల ఆరోగ్యమే దేశ సౌభాగ్యం

**మధిరరూరల్, జూలై 18, ప్రభాతవార్త:**

విద్యార్థుల ఆరోగ్యమే దేశ సౌభాగ్యమని మాటూరుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వీరబాబు సూచించారు. గురువారం మండల పరిధిలోని కృష్ణాపురం మహాత్మాగాంధీ జ్యోతిరావుపూలే బాలుర రెసిడెన్షియల్ హైస్కూల్, జూనియర్ కళాశాల నందు ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. విద్యార్థులకు చేతుల శుభ్రత, శారీరక శుభ్రత, పరిసరాల పరిశుభ్రత, జ్వరాలు తదితర వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు సుష్మ, రేగండ్ల శ్రావణి, వైద్య సిబ్బంది భాస్కర్‌రావు, శాంతకుమారి, ప్రవల్లిక పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీతో రైతుల్లో ఆనందం

**-6821 మంది రైతుల ఖాతాల్లోకి లక్ష రూపాయలు**

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ లక్ష రూపాయలు నేరుగా రైతుల ఖాతాలోకి గురువారం సాయంత్రం జమ చేసింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతు వేదికలలో రైతుల సమక్షంలో తొలి విడత లక్ష రూపాయల రుణమాఫీ నేరుగా రైతు ఖాతాల్లోకి జమ చేయడంతో మండల వ్యాప్తంగా రైతులు సంబరాల్లో మునిగితేలారు. మండల కేంద్రంలోని రైతు వేదిక నందు హాజరైన కాంగ్రెస్ శ్రేణులు రైతుల దృశ్య



మాధ్యమం ద్వారా రైతుల ఖాతాల్లోకి నేరుగా చేరడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులతో ముఖాముఖి నిర్వహించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రైతుల ఖాతాల్లోకి నేరుగా రుణమాఫీ జమ అవడం ఆనాటి ముఖ్యమంత్రిని గుర్తు చేసుకున్నారు. పంటల పెట్టుబడి సమయంలో రైతు రుణమాఫీ రైతుల ఖాతాల్లోకి నేరుగా చేరడంపై అన్నదాతల్లో సంతోషం కనిపించిందిన రైతు వేదిక వద్ద కోలాహాలం నెలకొంది.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**-డిసిసి మైనార్టీ సెల్ చైర్మన్ మహమ్మద్ ఖాన్**

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**

చెప్పిన సమయం కంటే ముందే రేతు రుణమాఫీ చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు తెలిపిన విధంగా ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని, చిత్తశుద్ధి ఉంటే ఏదైనా సాధ్యమేనని

కాంగ్రెస్ ప్రభుత్వం నిరూపించిందని డిసిసి మైనార్టీ సెల్ చైర్మన్ మహమ్మద్ ఖాన్ అన్నారు.

# జీవో నెంబర్ 10ని రద్దు చేయాలి

**మధిరరూరల్, జూలై 18, ప్రభాతవార్త:**



జీవోనెంబర్ 10ని రద్దుచేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రూ.రెండులక్షలు, హెల్పర్లకు రూ.లక్షకు పెంచి పింఛన్, వీఆర్ఎస్ సౌకర్యం కల్పిస్తూ కొత్త జీవోను జారీ చేయాలని కోరుతూ గురువారం ఐసీడీఎస్ సీడీపీవో శారదాశాంతికి ఒక వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెల్పర్లకు పాత పద్ధతిలో(ఎస్ఎస్సీ విద్యార్హత ప్రకారం) ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని, అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత సౌకర్యాలు కల్పించాలని, 24రోజుల సమ్మెకాలం వేతనాలు వెంటనే చెల్లించాలని, వేతనాలు ప్రతినెలా ఐదోతేదీలోపు అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్లకు చెల్లించాలని, కారుణ్య నియమాకాలు అమలుచేయాలని, జీవో నెంబర్ 14, 8లను సవరించాలని వినతిపత్రంలో కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు శీలం నర్సింహారావు, పడకంటి మురళీ, రాంనర్సయ్య, పి.పద్మ, వరలక్ష్మి, సీహెచ్.పద్మావతి, సీహెచ్.అంజమ్మ, సునీత, అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

# ఇసుక లారీ పట్టివేత

**మధిరరూరల్, జూలై 18, ప్రభాతవార్త:**



ఆంధ్రా నుంచి ఖమ్మంకు అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీని గురువారం మధిరలోని వైఎస్సార్ సెంటర్ టౌన్ పోలీసులు పట్టుకున్నారు. అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ సంధ్య హెచ్చరించారు. షేక్.మహ్మద్ పకీర్ అనే లారీ డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# అల్లారుముద్దుగా పెంచుకున్న కుమార్తె మరణంతో తల్లాడలో విషాదం

**తల్లాడ, జులై 17, ప్రభాతవార్త**



కొద్ది రోజుల్లో 40వ వసంతంలోకి అడుగుపెట్టబోతున్న వికలాంగ మహిళ మరణంతో తల్లాడలో విషాదం అలుముకుంది. పుట్టుకతోనే వికలాంగురాలైన తల్లిదండ్రులు ఏనాడూ ఆమెపై ద్వేషం చూపలేదు. తల్లి అనారోగ్యంతో ఉన్నా బిడ్డను తల్లిదండ్రులు దగ్గుల అప్పిరెడ్డి 38 సంవత్సరాల నుండి కుమార్తె కృష్ణవేణిని అన్ని తానై అల్లారుముద్దుగా పెంచుకుంటుండగా గురువారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతిచెందడంతో తల్లాడలో విషాదం అలుముకుంది. కుటుంబంలో పెద్దదైన కృష్ణవేణి వచ్చే నెల 18న 39వ జన్మదినం జరుపుకోవడం కోసం ఇప్పట్నుండే తన జన్మదినం జరపాలని కుటుంబ సభ్యులను కోరుతున్న నేపథ్యంలో కుమార్తె మరణాన్ని అప్పిరెడ్డితో పాటు సోదరులు జీర్ణించుకోలేకపోతున్నారు. విషయం తెలిసిన వెంటనే కుటుంబ సభ్యులు, బంధువులు మృతదేహాన్ని సందర్శించి, నివాళులర్పించగా కృష్ణవేణి అంత్యక్రియలు అశ్రు నయనాలతో నిర్వహించారు.